ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 09-01- 2025 సంపుటి: 15 , సంచిక: 281, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

### అందరూ పనితీరును

# మెరుగుపరచుకోవాలి..

**మంత్రుల పనితీరుపై ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్యేల తీరుపై కార్యకర్తలు హ్యాపీగా లేరు**
**ప్రచారం ప్రజల్లోకి వెళ్లేలా పీసీసీ చూడాలి.. పీఏసీ భేటీలో కేసీ వేణుగోపాల్ నిర్దేశం**
**నెలలో కమిటీల నిర్మాణం.. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి పీఏసీ నిర్ణయం**



**హైదరాబాద్, జనవరి 8 (ప్రజాకలం ప్రతినిధి):** "అధికారం వచ్చి ఏడాది గడిచింది. మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఇకనైనా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలకు న్యాయం చేయండి.. వారిని కాపాడుకోండి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసి వారికి అవకాశం కల్పించండి" అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని, వారి పనితీరుకు సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని అన్నారు. మంత్రుల పనితీరు పట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల పనితీరు పట్ల పార్టీ కార్యకర్తలూ సంతోషంగా లేరని తెలిపారు. దీనిని సరిదిద్దుకోవాలని సూచించారు. గాంధీభవన్‌లో వారానికోసారి నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమాన్ని జిల్లాల్లోనూ నెలకోసారి నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, కార్యకర్తలకు దగ్గర కావాలన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, పీఏసీ సభ్యులు వివరించగా.. వాటి అమలుతీరుపై వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంలేదని, పార్టీ సోషల్ మీడియా వింగ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దీనిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణను అమలు చేయాల్సిందిగా పీసీసీకి సూచించారు. ఇక 2025 సంవత్సరాన్ని పార్టీ సంస్థాగత నిర్మాణ సంవత్సరంగా తీసుకోవాలని వేణుగోపాల్ అన్నారు. బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన సూచన మేరకు నెల రోజుల్లో ఈ కమిటీలను వేయాలని, త్వరితగతిన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని పీఏసీ నిర్ణయించింది.

తరువాయి 2వ పేజీలో...



### వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీలో

# అపశ్రుతి

**బైరాగిపట్టెడ కేంద్రంలో తీవ్ర తొక్కిసలాట**
**ఆరుగురి మృతి పెద్దసంఖ్యలో భక్తులకు గాయాలు**
**క్యూల్లోకి అనుమతించడంతో దూసుకొచ్చిన భక్తులు**
**ఒత్తిడి తట్టుకోలేక ఊడి, తెరుచుకున్న గేటు**
**ఒక్కసారిగా తొక్కిసలాట...**

తిరుపతి, జనవరి 8 : 'తిరుమల' చరిత్రలోనే కనీవినీ ఎరుగని విషాదం చోటుచేసుకుంది! రద్దీ సమయాల్లో తొక్కిసలాటలు జరగడం సాధారణమే అయినప్పటికీ... తొలిసారిగా, ఆ దశ దాటి భక్తుల మరణాలూ చోటు చేసుకున్నాయి. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనుండగా... తిరుపతిలో ఏర్పాటు చేసిన టోకెన్ జారీ కౌంటర్ మృత్యు వేదికయింది. సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు.. తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో ఏకంగా 90 టోకెన్ జారీ కౌంటర్లను ఏర్పాటు చేశారు. బుధవారం రాత్రి ఇలా గేట్లు తెరవగానే అలా భక్తులు ఒక్కసారిగా దూసుకురావడంతో.. పలుచోట్ల తొక్కిసలాట జరిగింది. అందులో.. బైరాగి పట్టెడ కేంద్రం వద్ద పరిస్థితి మరింత విషమించింది. రద్దీలో ఇరుక్కుపోయిన భక్తులు ఊపిరాడక అల్లాడిపోయారు.

తరువాయి 2వ పేజీలో...

### నీటి పారుదల శాఖ ఉద్యోగుల

# సమస్యలను పరిష్కరిస్తా

**కలకాలం గుర్తుండే ప్రాజెక్టులు కట్టాలి - ఇంజనీర్లతో మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్/పంజాగుట్ట, జనవరి 8 : బీఆర్‌ఎస్ పాలనలో నీటిపారుదల శాఖ గాడి తప్పిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఏడాదిగా దాన్ని సరి చేసే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నెలాఖరులోగా అన్ని స్థాయిల్లో పదోన్నతులు కల్పించి, బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పోస్టింగ్ ఇచ్చిన చోటే విధులు నిర్వర్తించాలని, పోస్టింగ్‌ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరగరాదని ఇంజనీర్లకు సూచించారు. కలకాలం గుర్తుండే ప్రాజెక్టులను కట్టేందుకు కృషి చేయాలని ఉద్బోధించారు. జలసౌధలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంజనీర్ల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి... ఉపశమనం కల్పించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలని, 24 గంటలూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం అనాలోచితంగా స్వల్పకాలిక వ్యవధిలో తీర్చేలా అధిక వడ్డీతో ప్రాజెక్టులకు రుణాలు తెచ్చిందని గుర్తు చేశారు. స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చుకుని, రుణ చెల్లింపు భారం తగ్గించుకుంటున్నామని తెలిపారు. కాగా, నాలుగేళ్లుగా



టీఏ బిల్లులు విడుదల కావడం లేదని, తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు.

**ఆ ఇంజనీర్లకు జీతాలు ఇప్పించండి..** పోస్టింగ్ వచ్చినప్పటి నుంచి తమకు జీతాలు రావడం లేదని, తమ సమస్యను పరిష్కరించాలని 130 మంది ఏఈఈలు బుధవారం మంత్రి ఉత్తమ్‌ను కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి.. సీఎస్ శాంతికుమారికి ఫోన్ చేసి, ఆ 130 మంది ఇంజనీర్ల వేతనాలకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరారు. కాగా, రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా పోస్టింగ్‌లు పొందారన్న ఆరోపణల నేపథ్యంలో వీరికి జీతాలను నిలిపివేశారు.

# మంత్రి చెప్పినట్లు చేశా..

**ఫార్ములా-ఈ కారు రేసు ఒప్పందాలు, చెల్లింపులన్నీ కేటీఆర్ కనుసన్నల్లోనే జరిగాయి**
**నిబంధనల ఉల్లంఘన గురించి మంత్రికి చెప్పాం**
**ఏసీబీ విచారణలో అర్వింద్ కుమార్ వెల్లడి!**
**ఆరు గంటలపాటు సుదీర్ఘంగా సాగిన విచారణ**



**హైదరాబాద్, జనవరి 8 (ప్రజాకలం ప్రతినిధి):** ఫార్ములా-ఈ కారు రేసు వ్యవహారమంతా నాటి పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ కనుసన్నల్లోనే జరిగిందని అప్పట్లో ఆ శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా వ్యవహరించిన అర్వింద్ కుమార్.. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. విదేశీ కంపెనీకి పురపాలక శాఖ నేరుగా నిధులు చెల్లిస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయని కేటీఆర్‌కు చెప్పానని, అయితే అంతా తాను చూసుకుంటానని ఆయన అన్నారని అర్వింద్ కుమార్ వెల్లడించినట్లు సమాచారం. ఒక ప్రభుత్వ అధికారిగా మంత్రి చెప్పినట్లు నడుచుకున్నానని, ఇందులో తన స్వార్థమేమీ లేదని అన్నట్లు, అయితే.. ప్రజాధనం దుర్వినియోగమవుతుంటే కాపాడలేకపోవడం వాస్తవమేనని ఆయన అంగీకరించినట్లు తెలుస్తోంది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో ఏ2గా ఉన్న అర్వింద్ కుమార్ బుధవారం ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఉదయం 9.40 గంటలకు ఆయన ఏసీబీ కార్యాలయానికి చేరుకోగా.. 10.30 గంటల తర్వాత ఆయనను ఏసీబీ సీఐయూ టీం సభ్యులు పలు అంశాలపై సుదీర్ఘంగా ప్రశ్నించారు. సాయంత్రం 4.30 వరకు దాదాపు ఆరు గంటలపాటు విచారించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఏసీబీ అధికారుల ప్రశ్నలకు అర్వింద్‌కుమార్ సమాధానమిస్తూ.. హైదరాబాద్‌లో ఫార్ములా-ఈ కారు రేసు 9, 10, 11, 12 సెషన్లు నిర్వహించడానికి సంబంధించి ఫార్ములా-ఈ ఆపరేషన్స్ (ఎఫ్‌ఈవో)తో 2022లో చర్చలు మొదలయ్యాయని తెలిపారు. రేసు నిర్వహించడానికి ఒక స్పాన్సరర్ అవసరం కావడంతో నాటి మంత్రి కేటీఆర్.. తన మిత్రుడైన గ్రీన్‌కో కంపెనీ ఎండీ చలమలశెట్టి అనిల్‌కుమార్‌ను రంగంలో దించారు. త్రైపాక్షిక ఒప్పందానికి ముందు ఏం జరిగింది? ఎవరెవరు ఎన్నిసార్లు పురపాలక శాఖ అధికారులతో, మంత్రితో సమావేశమయ్యారు? అని ఏసీబీ ప్రశ్నించగా.. ఒప్పందానికి ముందు, తర్వాత జరిగిన విషయాలను అర్వింద్‌కుమార్ పూసగుచ్చినట్లు వివరించారు.

**సమస్యలు వస్తాయని చెప్పినా..**

త్రైపాక్షిక ఒప్పందం అమల్లో ఉన్నపుడు తాము ఒప్పందం నుంచి వైదొలుగుతున్నామని ఏస్ నెక్స్ట్‌జెన్ రాత పూర్వకంగా పురపాలకశాఖకు తెలియజేసిందా? అని ఏసీబీ అధికారులు ప్రశ్నించగా.. అంతా మంత్రి కేటీఆరే మాట్లాడారని అర్వింద్‌కుమార్ చెప్పారు.

తరువాయి 2వ పేజీలో...

### విచారణ గదిలోకి న్యాయవాదిని

# అనుమతించం!

**- థర్డ్ డిగ్రీ వాడతారని కేటీఆర్ భయపడుతున్నారేమో..**
**- కనుచూపు మేరలో న్యాయవాదిని కూర్చోనివ్వండి: హైకోర్టు**



**హైదరాబాద్, జనవరి 8 (ప్రజాకలం ప్రతినిధి):** ఫార్ములా-ఈ కారు రేసు కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఏసీబీ అధికారులు తనపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తారని భయపడుతున్నారేమోనని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఏదేమైనా కేటీఆర్‌కు కనుచూపు మేరలో న్యాయవాది ఉండేలా అనుమతించాలని ఏసీబీకి ఆదేశాలు జారీ చేసింది. అయితే విచారణ జరిగే గదిలోకి ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని.. విచారణ గదిలో మాటలు వినడానికి కూడా అనుమతి లేదని తెలిపింది. ఈ నెల 9న విచారణకు రావాలని ఏసీబీ అధికారులు నోటీసులు ఇచ్చారని, విచారణకు న్యాయవాదిని అనుమతించడం లేదని.. న్యాయవాదిని తీసుకెళ్లేందుకు అనుమతిచ్చేలా ఆదేశాలివ్వాలని కోరుతూ కేటీఆర్ బుధవారం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. అత్యవసరంగా విచారణ చేపట్టేందుకు జస్టిస్ కె.లక్ష్మణ్ ధర్మాసనం అనుమతించింది. భోజనం తర్వాత పిటిషనర్ తరఫున న్యాయవాదులు ఎ.ప్రభాకర్‌రావు, టీవీ రమణారావు వాదనలు వినిపిస్తూ.. విచారణకు లాయర్‌ను తీసుకెళ్లడం పిటిషనర్ హక్కు అని చెప్పారు. ఈ మేరకు పలు సుప్రీంకోర్టు తీర్పులతోపాటు ఇదే హైకోర్టు ?'వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి' కేసులో ఇచ్చిన తీర్పు ఉందని పేర్కొన్నారు. అలాగే ఆడియో, వీడియో రికార్డు చేసేలా ఆదేశాలు జారీచేయాలని కోరారు. ఏసీబీ తరఫున ఏఏజీ తేరా రజినీకాంత్‌రెడ్డి వాదిస్తూ.. విచారణ గదిలోకి న్యాయవాదిని అనుమతించాలని ఎక్కడా లేదని తెలిపారు. ఏసీబీ కార్యాలయంలో పిటిషనర్ కేటీఆర్‌కు కనిపించేలా న్యాయవాదిని అనుమతిస్తామన్నారు. అనంతరం ఏసీబీ కార్యాలయంలో గదుల మ్యాప్‌ను కోర్టుకు సమర్పించారు. న్యాయవాది లైబ్రరీలో కూర్చొని విచారణ గదిలో ఉన్న కేటీఆర్‌ను అద్దంలోంచి చూడవచ్చని చెప్పారు. దీనిపై అభ్యంతరం వ్యక్తంచేసిన పిటిషనర్ న్యాయవాదులు లాయర్‌ను అనుమతించడంతోపాటు ఆడియో, వీడియో రికార్డుకూ ఆదేశించాలని కోరారు. జోక్యం చేసుకున్న ధర్మాసనం.. 'వైసీపీ ఎంపీ అవినాశ్‌రెడ్డి' కేసులో ఉన్న ఆరోపణలు వేరని పేర్కొంది. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు అధికారి అయిన సీబీఐ ఎస్పీ స్టేట్‌మెంట్ తప్పుగా రికార్డు చేస్తున్నారన్న ఆరోపణ ఉండడంతోనే న్యాయవాదిని అనుమతించడంతోపాటు ఆడియో, వీడియో రికార్డు చేయాలని తీర్పు ఇచ్చామని తెలిపింది.

ప్రస్తుత కేసులో ఏదో ఒక్కదానికే అనుమతిస్తామంది. కేటీఆర్‌తో వెళ్లడానికి ముగ్గురు లాయర్ల పేర్లు సూచించాలని పేర్కొంది. సోమ భరత్‌కుమార్, జె.రామచంద్రరావు, ఎ.ప్రభాకర్‌రావు పేర్లను చెప్పగా.. రామచంద్రరావు పేరును ఖరారు చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో అదనపు అడ్వొకేట్ జనరల్‌గా పనిచేసిన సీనియర్ న్యాయవాది జె.రామచంద్రరావును కేటీఆర్‌తోపాటు అనుమతించాలని హైకోర్టు పేర్కొంది. మనిషి కనపడేలా, మాటలు వినిపించనంత దూరంలో లాయర్ కూర్చోవాలని స్పష్టంచేసింది.



# లొట్టపీసు కేసు..

## లొట్టపీసు ముఖ్యమంత్రి

**ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాడాలి: కేటీఆర్**

**హైదరాబాద్, జనవరి 8 (ప్రజాకలం ప్రతినిధి):** 'ఎన్నో ఎదుర్కొని ఇక్కడి దాకా వచ్చాం. రేవంత్ రెడ్డీ.. కుట్ర కేసులు, కక్షపూరిత చర్యలతో నన్నేం పీకలేవ్' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ పెట్టినప్పుడున్న పరిస్థితి, తెలంగాణ ఉద్యమకారులు పడిన ఇబ్బందులు, అమరవీరుల త్యాగాలతో పోల్చితే తనకొచ్చిందేమీ ఇబ్బంది కాదన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ 2025 డైరీని మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తనపై పెట్టిన కేసు గురించి పార్టీ శ్రేణులు ఆలోచించాల్సిన అవసరం లేదని, పార్టీ లీగల్ సెల్ ద్వారా న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. రైతులు, ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్‌పై బీఆర్‌ఎస్ శ్రేణులు పోరాడాలని, ఈ ఏడాదిని పోరాట నామ సంవత్సరం చేద్దామన్నారు. ఫార్ములా-ఈ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ప్రతీకార ధోరణేనని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. ఫార్ములా-ఈ 'ఒక లొట్టపీసు కేసు..

తరువాయి 2వ పేజీలో...

# అందరూ పనితీరును మెరుగుపరచుకోవాలి..

మొదటి పేజీ తరువాయి...

ప్రతి నెలా పీఏసీ సమావేశం నిర్వహించాలన్న నిర్ణయమూ జరిగింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, లేదంటే ఆ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పీఏసీ సమావేశంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఏడాది పాటు సంవిధాన్ బచావ్ కార్యక్రమాలు తీసుకోవాలని ఇటీవల సీడబ్ల్యూసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్.. పీఏసీలో వివరించారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయితే ఈ నెల 26 నుంచి 28 మధ్యలో హైదరాబాద్‌లో సంవిధాన్ బచావ్ ర్యాలీని నిర్వహిస్తామని, దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ సమయం ఇవ్వాలని పీఏసీ సభ్యులు కోరారు. దీనిపై వారిని సంప్రదిస్తానని వేణుగోపాల్ చెప్పారు.

**పాలమూరు-రంగారెడ్డిలో ప్రతిబంధకాలు తొలగించాలి**

హైదరాబాద్ : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నార్లాపూర్-ఏదుల ప్రధాన కాలువ పనులను వెంటనే చేపట్టాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్యాకేజీ-3 కింద నార్లాపూర్ నుంచి ఏదుల దాకా 8.235 కి.మీ మేర కాలువ తవ్వకాలు చేపట్టాల్సి ఉంది. దీని సవరణ అంచనాలను రూ.416 కోట్ల నుంచి రూ.784 కోట్లకు పెంచుతూ, ఆమోదించాలని ఇటీవలే మంత్రివర్గ సమావేశం ఎజెండాలో చేర్చారు. సరిగ్గా లేకపోవడంతో ప్రతిపాదనలను మంత్రివర్గం పక్కనపెట్టింది. ఈ పనులను 2015-16 ఎస్ఎసఆర్ (స్టాండర్డ్ ఆఫ్ రేట్) ప్రకారం చేయలేనని, అంచనాలను సవరించాల్సిందేనని నిర్మాణ సంస్థ ఇదివరకే తేల్చిచెప్పింది. సవరణ అంచనాలను పద్ధతి ప్రకారం పంపించడంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏడాదిగా పనులు ముందుకు సాగడం లేదు. ఈ పనులు చేపడితేనే నార్లాపూర్ నుంచి ఏదులకు, అక్కడి నుంచి వట్టెం రిజర్వాయర్‌కు కృష్ణా జలాలను తరలించే అవకాశాలుంటాయి. దీనిపై బుధవారం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులతో సీఎం చర్చించారు. ప్యాకేజీ-3 పనులను చేయించే బాధ్యత అధికారులదేనని సీఎం స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన ప్రతిబంధకాలు తొలగించే బాధ్యత అధికారులదేనని నిర్దేశించారు. ఇక హైదరాబాద్‌కు తాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు నల్లగొండ జిల్లాకు సాగునీటిని అందించే పుట్టంగండి రిజర్వాయర్‌లో లీకేజీలున్నాయని, అరికట్టకపోతే రిజర్వాయర్ దెబ్బతిని.. నీళ్లన్నీ పంప్‌హౌసను ముంచే ప్రమాదం ఉందని, దీనివల్ల హైదరాబాద్ జంటనగరాలకు తాగునీటి సరఫరా ఆగిపోయే అవకాశం ఉందని, అంతేకాకుండా నల్లగొండ జిల్లాలో సాగునీటికి ఇబ్బందులు వస్తాయని సీఎంకు అధికారులు నివేదించారు. రిజర్వాయర్ మరమ్మతులతో పాటు పుట్టంగండి నీటిని తరలించేందుకు 10 కి.మీ మేర గ్రావిటీ కెనాల్ లైనింగ్ చేపట్టాల్సి ఉందని సీఎంకు అధికారులు చెప్పారు. స్పందించిన సీఎం, వెంటనే ఈ అంశంపై వాటర్‌బోర్డు ఎండీతో ఫోన్‌లో మాట్లాడారు. నీటిపారుదలశాఖ అధికారులతో కలిసి, సంయుక్త సర్వే చేయాలని ఆదేశించారు. సర్వే అనంతరం పుట్టంగండి రిజర్వాయర్ లీకేజీతో పాటు 10 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్ లైనింగ్ చేపట్టాలని నిర్దేశించారు. మరమ్మతులు చేసే క్రమంలో జంటనగరాల తాగునీటి అవసరాలకు ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ వేయాల్సి ఉంటుందని అధికారులు గుర్తు చేయగా సంయుక్త సర్వే చేసి, తగిన చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. హైదరాబాద్ జంటనగరాలకు తాగునీటితో పాటు నల్లగొండ జిల్లాలో సాగునీటికి ఇబ్బందులు రాకుండా మరమ్మతులకు ఉపక్రమించాలని అధికారులకు సూచించారు.

# వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీలో అపశ్రుతి

మొదటి పేజీ తరువాయి...

మహిళలు మరింత విలవిలలాడారు. ఈ విషాదంలో ఆరుగురు మరణించగా.. వారిలో ఐదుగురు మహిళలే. తొక్కిసలాటలో పెద్దసంఖ్యలో భక్తులు గాయపడ్డారు. వారికి తిరుపతిలోని స్విమ్స్, రుయా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ సందర్భంగా తొక్కిసలాటల్లో గాయపడటం వంటి ఘటనలు జరిగినప్పటికీ.. మరణాలు చోటుచేసుకోవడం ఇదే మొదటిసారి. టీటీడీ చరిత్రలోనే ఇది మాయని మచ్చలా మిగిలిపోనుంది!

తిరుమల తిరుపతి దేవస్థానాల చరిత్రలోనే కనీవినీ ఎరుగని విషాదం చోటుచేసుకుంది. వైకుంఠ ఏకాదశి సర్వదర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. టోకెన్ల జారీకి తిరుపతిలోని తొమ్మిది ప్రాంతాల్లో 90 కౌంటర్లు ఏర్పాటు చేయగా... బైరాగిపట్టెడ వద్ద తీవ్ర తొక్కిసలాట జరిగింది. గురువారం అర్ధరాత్రి నుంచి తిరుమలలో వైకుంఠ ద్వారాలు తెరుచుకోనున్నాయి. దీనికోసం తిరుపతిలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచి టోకెన్లను జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. బుధవారం మధ్యాహ్నం నుంచే కేంద్రాల వద్దకు భారీగా భక్తులు తరలి రావడం మొదలైంది. రాత్రి 8 గంటలకు ఒత్తిడి మరింత పెరిగింది. క్యూలైన్లలోకి రాత్రి 9గంటల నుంచి భక్తులను పంపించడం మొదలు పెట్టారు. దీంతో భక్తులు క్యూలైన్లలో ప్రవేశించడానికి ప్రయత్నించే క్రమంలో బైరాగిపట్టెడ, విష్ణు నివాసం, ఇందిరా మైదానం కేంద్రాల వద్ద తొక్కిసలాటలు జరిగాయి. ప్రత్యక్షసాక్షులు, ఇతర వర్గాల కథనం ప్రకారం...

**బైరాగిపట్టెడలో మరణ మృదంగం**

బైరాగిపట్టెడలోని రామానాయుడు మునిసిపల్ హైస్కూలు ఆవరణలో టోకెన్ల జారీకి పది కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఇక్కడికి మధ్యాహ్నం నుంచే తిరుపతి, చుట్టుపక్కల ప్రాంతాలు, తమిళనాడు నుంచి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకున్నారు. హైస్కూలు వెనుకవైపు మునిసిపల్ పార్కు లో కూర్చుని... ఎదురుచూస్తున్నారు. రాత్రి 8.50 సమయంలో క్యూలైన్లలోకి అనుమతించడంతో అందరూ పరుగులు తీశారు. పార్కు నుంచి స్కూలులోకి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన గేటుపై జనం పడటంతో అది ఒక్కసారిగా తెరుచుకుంది. పెద్దసంఖ్యలో భక్తులు లోనికి వెళ్లేందుకు యత్నించడంతో తొక్కిసలాట జరిగింది. భక్తుల్లో మహిళలు, వృద్ధులు ఉండడంతో చాలామంది కిందపడిపోయారు. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు ప్రయత్నించినా సాధ్యం కాలేదు. పోలీసులు అదనపు బలగాలను రప్పించి అదుపు చేసేసరికే దారుణం జరిగిపోయింది. తొక్కిసలాటలో పలువురు అపస్మారక స్థితికి చేరుకున్నారు. పోలీసులు, స్థానికులు సీపీఆర్ వంటి చర్యలు చేపట్టారు. మరో కథనం ప్రకారం... బైరాగిపట్టెడ కేంద్రంలో ఓ మహిళ అస్వస్థతకు గురి కావడంతో ఆమెను బయటికి తీసుకొచ్చేందుకు పోలీసు అధికారి గేటు తెరిచారని, దీంతో భక్తులు ఒక్కసారిగా ముందుకు రావడంతో తొక్కిసలాట జరిగింది. క్షతగాత్రులను రుయా, స్విమ్స్ ఆస్పత్రులకు తరలించారు.

# మంత్రి చెప్పినట్లు చేశా..

మొదటి పేజీ తరువాయి...

స్పాన్సరర్ కంపెనీ తమకు నష్టం వచ్చినట్లు చెబుతున్నందున.. పురపాలక శాఖే స్పాన్సరర్‌గా ముందుకు రావాలని చెప్పడంతో తాను ఫైల్ తయారుచేసి మంత్రికి పంపించానన్నారు. ఆ సమయంలో లీగల్ సమస్యల గురించి వివరించానని, అయితే 'డోంట్ వర్రీ.. మళ్లీ మనమే వస్తున్నాం.. ప్రొసీడ్' అంటూ అంతా తానే చూసుకుంటానని కేటీఆర్ చెప్పారని తెలిపారు. ఎఫ్ఈవో నుంచి రూ.54.88 కోట్లకు వచ్చిన రెండు ఇన్‌వాయిసలకు హెచ్ఎండీఏ ద్వారా చెల్లింపులు చేయాలని మంత్రి ఆదేశించారని చెప్పారు. క్యాబినెట్ ఆమోదం లేకపోవడం, ఆర్థికశాఖ అనుమతి తీసుకోకపోవడం, సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘన, విదేశీ కరెన్సీ చెల్లింపులు, ఆర్‌బీఐ అనుమతికి సంబంధించి ఏసీబీ అధికారులు సంధించిన పలు ప్రశ్నలకు అర్వింద్‌కుమార్ సూటిగా జవాబిచ్చినట్లు తెలిసింది. కొన్ని కీలక డాక్యుమెంట్లతోపాటు కేటీఆర్‌తో జరిపిన వాట్సాప్ చాట్ మెసేజ్‌లను కూడా అధికారులకు అందజేశారని సమాచారం.

**పురపాలక శాఖను బలవంతంగా లాగారు..**

ఫార్ములా-ఈ కారు రేసు నిర్వహణలోకి పురపాలక శాఖ బలవంతంగా లాగబడిందని, ఆ శాఖ మంత్రి ఆదేశాలను ధిక్కరించే పరిస్థితిలో తాము లేమని అర్వింద్ కుమార్ ఏసీబీ ఎదుట తన నిస్సహాయతను అంగీకరించినట్లు తెలుస్తోంది. విచారణకు సహకరిస్తానని, ఎప్పుడు పిలిస్తే అప్పుడు హాజరవుతానని చెప్పినట్లు సమాచారం. కాగా, విచారణ సమయంలో ఏసీబీ అధికారులు పలుమార్లు అర్వింద్‌కుమార్‌కు తగినంత సమయం ఇచ్చి ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోం ది. ఆయన చెప్పిన అంశాల ఆధారంగా కేటీఆర్‌ను ప్రశ్నించవచ్చని సమాచారం. విచారణ క్రమంలో అర్వింద్‌కుమార్‌కు మధ్యాహ్నం భోజనం చేయడానికి ఏసీబీ అధికారులు అనుమతించినా.. కేవలం ఆయన స్నాక్స్ మాత్రమే తీసుకున్నారని తెలుస్తోంది. అవసరమైతే మళ్లీ పిలుస్తామని చెప్పి సాయంత్రం 4.30 గంటలకు విచారణ ముగించారు. ఆయన వాహనాన్ని కార్యాలయం రెండో గేటు నుంచి పంపించివేశారు.



# లొట్టపీసు కేసు..

## లొట్టపీసు ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి...


ఆయనొక లొట్టపీసు ముఖ్యమంత్రి' అని విమర్శించారు. 'చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ తయారుచేసిన సైనికుడిని.. కేసీఆర్ రక్తం పంచుకొని పుట్టిన కొడుకుని.. ఈ అక్రమ కేసులకు భయపడతానా?' అని అన్నారు. తమ భూమి గుంజుకోవద్దన్నందుకు లగచర్ల రైతులను 40 రోజులు అక్రమంగా జైల్లో పెట్టిన దానితో పోలిస్తే తనపై కేసు పెద్దదేం కాదన్నారు. రైతులు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. తెలంగాణలో మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఈ ఏడాదంతా రైతన్నలకు, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి, ప్రభుత్వం చేస్తున్న అప్పులు, తప్పులు, మోసాలు, సాగునీటి ప్రాజెక్టులపై చేస్తున్న దుష్ప్రచారం గురించి మాట్లాడదామన్నారు. అంతేకానీ తనపై పెట్టిన అక్రమ కేసు గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా, కేటీఆర్ ఫార్ములా-ఈ కేసులో విచారణ నిమిత్తం గురువారం ఉదయం 10 గంటలకు ఏసీబీ కార్యాలయానికి వెళ్లనున్నారు.

**అక్రమ కేసులు తప్ప ఏం చేశావ్ రేవంత్?: హరీశ్**

ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తున్న వారిపై సీఎం రేవంత్ రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 'అక్రమ కేసులు తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేదేమైనా ఉందా? కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పరిస్థితి ఏమైంద'ని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కార్ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని, ప్రజల్లో మరింత బలహీనపడతానన్న భయంతో కేటీఆర్‌పై కుట్రపూరితంగా లొట్టపీసు కేసు బనాయించారని విమర్శించారు. పార్టీ మొత్తం కేటీఆర్ వెంట ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయమంటే.. డబ్బుల్లేవంటున్న సీఎం తన కుటుంబ సభ్యుల భూములకు వేల కోట్లు ఖర్చుపెట్టి కల్వకుర్తి దాకా ఆరు లేన్ల రోడ్లు వేసుకుంటున్నారని ఆరోపించారు. ఆసరా పింఛన్లకు, రైతుబంధుకు మాత్రం పైసల్లేవంటున్నారని చెప్పారు.

# హైదరాబాద్-డిండి.. గ్రీన్‌ఫీల్డ్ హైవే!

- 85 కి.మీ, 4 లేన్లు..1,525 కోట్ల వ్యయం
- ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయంగా రెండు అలైన్‌మెంట్లు సిద్ధం చేసిన ఎన్‌హెచ్ఏఐ
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక అందజేత



హైదరాబాద్, జనవరి 8 : హైదరాబాద్ నుంచి డిండి, మన్ననూరు, శ్రీశైలం మీదుగా ఆంధ్రప్రదేశ్ వెళ్లే ప్రయాణికులకు శుభవార్త. ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్)పై నుంచి తక్కుగూడ దగ్గర దిగిన తరువాత నుంచి డిండి వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే ఏపీకి వెళ్లడానికి ప్రయాణ సమయంతో పాటు, కొంత దూరం కూడా తగ్గుతుంది. ప్రస్తుతం తక్కుగూడ నుంచి డిండి వరకు ఉన్న (జాతీయ రహదారి 765) 2 లేన్ల రహదారికి ప్రత్యామ్నాయంగా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) మరో రెండు కొత్త అలైన్‌మెంట్లను సిద్ధం చేసింది. దాని ప్రకారం ఈ రహదారిని 85 కిలోమీటర్ల మేర 4లేన్లతో నిర్మించనున్నారు. అందుకు రూ.1,525కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. రహదారి నమూనాలు, భూ సేకరణ తదితర వివరాలతో 18పేజీల నివేదికను ఎన్‌హెచ్ఏఐ త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనుంది. రెండు అలైన్‌మెంట్లలో ఒకదానికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేయగానే మిగిలిన పనులు మొదలు కానున్నాయి. తాజాగా రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం ఈ రోడ్డు హైదరాబాద్, తుక్కుగూడ దగ్గర ప్రారంభమై కందుకూరు, కడ్తాల్, మైసిగండి, విటాయిపల్లి, ఆమనగల్, వెల్దంద మీదుగా డిండి వరకు ఉంటుంది. హైదరాబాద్ నుంచి డిండి వరకు రోజుకు సగటున 10వేలకు పైగా వాహనాలు ప్రయాణిస్తున్నట్లు సర్వే నివేదికలో పేర్కొన్నారు. ప్రస్తుతమున్న రోడ్డునే 4 లేన్లగా విస్తరించడం లేదా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం... దేనివల్ల లాభనష్టాలు ఏంటనే వివరాలను పొందుపర్చారు. డిండి తరువాత మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించతలపెట్టిన విషయాన్ని నివేదికలో పొందరుపర్చారు.


**13 జంక్షన్లు..**

హైదరాబాద్ నుంచి డిండి వరకు ప్రస్తుత రహదారినే 4 లేన్లుగా విస్తరించాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయని నివేదికలో పేర్కొన్నారు. దాని ప్రకారం.. ఇరువైపులా ఉన్న మిషన్ భగీరథ పైపులైన్ల మార్పునకు కనీసం రూ.220 కోట్లు, విద్యుత్ లైన్ల మార్పునకు రూ.62కోట్లు అవసరమని తెలిపారు. "కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలనుకుంటే పైపులైన్ల అడ్డంకి ఉండదు. విద్యుత్ లైన్ల మార్పునకు రూ.30కోట్ల వరకు ఖర్చవుతుంది. తెలంగాణ ఫైబర్ గ్రిడ్ లైన్‌ను కూడా ఒక చోట మార్చాల్సి వస్తుంది. ప్రస్తుత రోడ్డును విస్తరించాలంటే రూ.1,552కోట్లు, అదే కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికైతే రూ.1,525కోట్లు ఖర్చవుతుంది. గ్రీన్‌ఫీల్డ్ హైవేకు 365హెక్టార్లు అవసరమవుతుండగా.. ఇందులో 3.6 హెక్టార్ల అటవీ భూమి ఉంది. మార్గమధ్యలో 7అండర్‌పాసలు, 13 జంక్షన్లు, ఒక మేజర్ బ్రిడ్జి, 8 మైనర్ బ్రిడ్జిలు, 90 చోట్ల కల్వర్టులు నిర్మించాల్సి ఉంటుంది" అని పేర్కొన్నారు. ప్రస్తుత రోడ్డును విస్తరించడం కంటే కొత్తగా గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించడమే మంచిదని పేర్కొన్నారు.

# ఔటర్ టెండర్లలో అవినీతి!

**ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాకు కాంట్రాక్టు పెద్ద స్కామ్ - బాండ్ల ద్వారా బీఆర్ఎస్ క్విడ్ ప్రోకో**

**కైటెక్స్ కాంట్రాక్టులోనూ అక్రమాలు - ఏసీబీకి బీసీ పొలిటికల్ జేఏసీ ఫిర్యాదు**




హైదరాబాద్, జనవరి 8: ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లు, కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్ల ఏర్పాటులో అవినీతి, అక్రమాలు జరిగాయని బీసీ పొలిటికల్ జేఏసీ ఆరోపించింది. ఔటర్ టోల్ టెండర్ పొందిన ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థ నుంచి, కైటెక్స్ గార్మెంట్స్ నుంచి బీఆర్ఎస్ పార్టీకి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పెద్ద మొత్తంలో నిధులు అందాయని పేర్కొంది. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్.. క్విడ్ ప్రోకోకు పాల్పడటం ద్వారా అధికారాన్ని దుర్వినియోగం చేశారని తెలిపారు. ఈ మేరకు వారితోపాటు బీఆర్ఎసకు చెందిన ఇతర ముఖ్యనేతలపై కేసు నమోదు చేసి విచారణ జరపాలంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు బీసీ పొలిటికల్ జేఏసీ బుధవారం ఫిర్యాదు చేసింది. అనంతరం జేఏసీ చైర్మన్ యుగంధర్‌గౌడ్ ఏసీబీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఐఆర్‌బీ ఇన్‌ఫ్రా సంస్థకు 30 ఏళ్లపాటు ఔటర్ టోల్ వసూళ్లను అప్పగించడం పెద్ద కుంభకోణం అని, ఇందులో రూ.7,380 కోట్ల అవినీతి జరిగిందని అన్నారు.

నిర్వహణ ఖర్చు ఎక్కువ అయ్యే ప్రాంతాన్ని హెచ్ఎండీఏ పరిధిలో ఉంచి, ఆదాయం వచ్చే మార్గాన్ని ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాకు కట్టబెట్టారని తెలిపారు. 2023 ఏప్రిల్ 27న ఐఆర్‌బీకి ఔటర్ టోల్ కాంట్రాక్ట్ దక్కితే.. 2023 జూలై 4న ఐఆర్‌బీ సంస్థ రూ.25 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసి బీఆర్ఎసకు ఇచ్చిందని, వారం రోజుల్లోనే ఆ డబ్బును బీఆర్ఎస్ విత్‌డ్రా చేసుకుందని వివరించారు. తద్వారా క్విడ్ ప్రోకో చోటుచేసుకుందని పేర్కొన్నారు. వరంగల్, రంగారెడ్డి జిల్లాలో కైటెక్స్ గార్మెంట్స్ యూనిట్ల ఏర్పాటు విషయంలోనూ ఇలాగే క్విడ్ ప్రోకో జరిగిందన్నారు. 2023 జూన్ 16న వరంగల్ కైటెక్స్ కంపెనీ రూ.15 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొంటే.. మర్నాడే బీఆర్ఎస్ పార్టీ వాటిని ఎన్‌క్యాష చేసుకుందని వెల్లడించారు. రంగారెడ్డి జిల్లాలోనూ కైటెక్స్ కంపెనీ 2023 సెప్టెంబరు 12న రూ.10 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసి బీఆర్ఎసకు ఇవ్వగా, అక్టోబరు 16న ఆ పార్టీ వీటిని ఎన్‌క్యాష చేసుకుందని చెప్పారు.

**హరీశ్‌రావుకు తెలియకుండా..!**

బీఆర్ఎస్ పాలనలో జరిగిన క్విడ్ ప్రోకో దందాలపై విచారణ జరపాల్సిందిగా ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కు ఫిర్యాదు చేశామని, తాజాగా ఏసీబీకి ఫిర్యాదు చేశామని యుగంధర్‌గౌడ్ తెలిపారు. అప్పటి ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావుకు తెలియకుండా ఈ దందా జరిగినట్లు తెలుస్తోందన్నారు. అవినీతి నిరోధక చట్టం ప్రకారం కేసీఆర్, కేటీఆర్ ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టాలని ఏసీబీని కోరినట్లు చెప్పారు. అలాగే హెచ్ఎండీఏ నిధులు, ఎలక్టోరల్ బాండ్ల లావాదేవీలు, ఐఆర్‌బీ, కైటెక్స్ గార్మెంట్‌లకు ఇచ్చిన కాంట్రాక్టులపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహించాలని కోరినట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం రాజకీయ పార్టీలు ఎలక్టోరల్ బాండ్లు తీసుకోవచ్చునని, అయితే కొన్ని కంపెనీలు, లేదా వ్యక్తులకు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి టెండర్లు, స్థలాలు కట్టబెట్టి.. తిరిగి వారినుంచి ఎలక్టోరల్ బాండ్లు స్వీకరించడం స్పష్టమైన క్విడ్ ప్రోకో కిందకు వస్తుందని అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌పై అవినీతి నిరోధకచట్టం సెక్షన్13(1)(ఏ), సెక్షన్13(2), ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్, ఐపీసీ 120బి, 406, 409 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరపాలని కోరారు. ఆయన వెంట సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ సాయిబాబా, జేఏసీ నాయకులు సంపత్‌కుమార్ రెడ్డి, గౌతమ్, శంకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# గ్రూప్-3 పరీక్ష ప్రాథమిక కీ విడుదల

**రేపు గ్రూప్-2 కీ.. మే 1నుంచి కొత్త ఉద్యోగ ప్రకటనలు**

**ఏటా ఖాళీల భర్తీ.. మార్చి 31 దాకా వివరాల సేకరణ**

**ప్రకటన ఇచ్చిన ఏడాది లోపే భర్తీ ప్రక్రియ పూర్తి**

**గ్రూప్ పరీక్షల సిలబస్ తగ్గింపుపై ఆలోచిస్తాం**

**మీడియాతో టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం ఇష్టాగోష్ఠి**

హైదరాబాద్, జనవరి 8 : గ్రూప్-3 పరీక్ష ఫలితాల ప్రాథమిక కీ విడుదలైంది. 1,388 ఉద్యోగాల భర్తీకి సంబంధించి 2022 డిసెంబరులో నోటిఫికేషన్ రాగా.. 2024 నవంబరులో ఈ పరీక్ష నిర్వహించారు. రెండు నెలల్లోపే ప్రాథమిక కీని విడుదల చేశారు. శుక్రవారం గ్రూప్-2 పరీక్ష ఫలితాల ప్రాథమిక కీ విడుదల చేస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపీఎస్సీ) చైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. రాష్ట్రంలో మే1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్టు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఇక నుంచి ప్రతి ఏటా అన్ని శాఖల్లోని ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. మార్చి 31 వరకూ అన్ని శాఖల ఖాళీల వివరాలను సేకరిస్తామని, ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్టు వెల్లడించారు. ఏప్రిల్ నెలలో రోస్టర్ పాయింట్లను పరిశీలించి, మే నెలలో నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. ఇక నుంచి ప్రతి ఏటా ఇదే విధానం అమలు చేస్తామని స్పష్టం చేశారు. పెండింగ్ నోటిఫికేషన్ల ప్రక్రియను త్వరలోనే పూర్తి చేస్తామని, ఆ తర్వాతే కొత్త నోటిఫికేషన్లు ఇస్తామని తెలిపారు. ఏ నోటిఫికేషన్ ఇచ్చినా మూడు నెలల నుంచి ఏడాదిలోపే ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. గ్రూప్స్ పరీక్షలు ఆరు నెలల నుంచి ఏడాది లోపు.. చిన్నచిన్న పరీక్షలు అయితే నెల నుంచి మూడు నెలల్లోనే ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. ఇక నుంచి ఫలితాల కోసం అభ్యర్థులు ఏండ్లకు ఏండ్లు ఎదురు చూసే అవకాశముండదన్నారు. అభ్యర్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగేలా టీజీపీఎస్సీ పనిచేస్తోందని ఆయన తెలిపారు.

**లీకేజీకి ఆస్కారం లేకుండా ఒకరోజు ముందే ప్రశ్నపత్రాల కూర్పు**

ప్రశ్నపత్రాల లీకేజీకి ఆస్కారం ఇవ్వకుండా పరీక్షకు ఒకరోజు ముందే ప్రశ్నాపత్రాలను కూర్పు చేసేలా క్వశ్చన్ బ్యాంక్ సిద్ధం చేయాలన్న ఆలోచనతో ఉన్నామని టీజీపీఎస్సీ చైర్మన్ తెలిపారు. పేపర్ సెటింగ్ ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి పెడతామని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందని, ఇటీవలే ప్రభుత్వం పలు పోస్టులను మంజూరు చేసిందని తెలిపారు. కొత్తవాళ్లు వచ్చేదాకా 87 మందిని డిప్యుటేషన్‌పై తీసుకుంటున్నామని చెప్పారు. ఉద్యోగ పరీక్షల నియామకాల ప్రక్రియను పరిశీలించేందుకు ఇటీవలే ఢిల్లీలోని యూపీఎస్సీ, ఎస్ఎసీ కార్యాలయాలను సందర్శించామని తెలిపారు. ఈ నెల 11, 12న బెంగళూరులో అన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఆలిండియా కాన్ఫరెన్స్ ఉందని, తద్వారా వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధానాలు తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రిలిమినరీ కీ, ఫైనల్ కీ లాంటి వాటిపై పునరాలోచన చేస్తున్నట్టు తెలిపారు. యూపీఎస్సీ ఎనాడూ కీ లను విడుదల చేయదన్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను ఉద్యోగం వచ్చాక ఆయా శాఖలు చూసుకుంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. సిలబస్ తగ్గింపు, గ్రూప్-2, 3 లో పరీక్షల సంఖ్య తగ్గింపుపై ఆలోచన చేస్తామన్నారు. ఇటీవల గ్రూప్స్ పరీక్షల్లో ఏపీకి చెందిన అంశాలు ఎక్కువగా రావడానికి ఆ పేపర్‌లో ఉన్న సిలబస్సే కారణమని ఆయన వివరించారు.

**గ్రూప్-3 కీ పై అభ్యంతరాలకు 12వరకు గడువు**

గ్రూప్-3 ప్రాథమిక కీపై అభ్యంతరాలు తెలిపేందుకు ఈ నెల 12వ తేదీ సాయంత్రం ఐదుగంటల వరకు సమయమిచ్చారు. గ్రూప్-3 పరీక్షను మూడు సెట్ల ప్రశ్నాపత్రాలతో నిర్వహించారు. ఈ మూడు సెట్ల ప్రాథమిక కీలు టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి. అభ్యర్థులు తమ అభ్యంతరాలను కమిషన్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లోనే తెలపాలి. ఆంగ్ల భాషలోనే అభ్యంతరాలను వివరించాల్సి ఉంటుంది. అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి ఆధారాలతో కూడిన పత్రాలను జత చేయాలి.

ఈ మెయిల్ ద్వారా, వ్యక్తిగతంగా పంపిన అభ్యంతరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ పరిశీలించబోమని టీజీపీఎస్సీ కార్యదర్శి నవీన్ నికొలస్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.



## గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, జనవరి 9, 2025




## బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిదురి ని సస్పెండ్ చేయాలి

మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 08(ప్రజా కలం) కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిదురి ని వెంటనే



బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని యూత్ కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు బిజెపి రాష్ట్ర కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన యువజన కాంగ్రెస్ శ్రేణులపై బిజెపి గుండాల దాడికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు మెట్పల్లి పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ ఆధ్వర్యంలో నియోజవర్గంలోని నాలుగు మండలాలలో నిరసన తెలిపి బిజెపి పార్టీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఈయన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి నాయకుడినీ పార్టీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్ తేజ,జిల్లా ఉపాధ్యక్షుడు అమ్ముల రాహుల్, మిట్టపల్లి భూమేశ్, రాహుల్, పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, బీర్కుల విజయ్, సుంకే ప్రసాద్, సంజీవ్, కైలాశ్, ప్రేమ్, రాజ్, కృష్ణ, శివ,సల్మాన్,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### హమాలి కార్మిక సంఘ నేత

## ఆశయ సాధనకు కృషి చేద్దాం

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**



మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 08 (ప్రజా కలం) హమాలీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎర్రజెండా కమ్యూనిస్టు పార్టీకి దృష్టికి తీసుకువచ్చి పేద కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లక్ష్మయ్య చేసిన సేవలు మరువలేవని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు తెలిపారు. అలమయ్య గుట్ట ప్రాంతంలో పేద వాళ్ళందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన ఆధ్వర్యంలో ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. రేషన్ కార్డులు, ఇండ్లు ప్రభుత్వం ఇస్తా అని హామీ ఇచ్చిన మేరకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని, అనేక సార్లు గత దశాబ్ద కాలం నుంచి ఏ పార్టీలో పోరాటాలు చేస్తూ ఉద్యమాలు చేస్తూ ఇల్లు కావాలని ఆందోళన చేయగా, వారందరికీ ఇళ్ల స్థలాలు సాధించిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అదే బాటలో కార్మికులందరికీ పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కూలి రేట్లు పెంచాలని యజమాలతో ఎర్రజెండా నాయకత్వం పోరాటాలు సలిపిన వ్యక్తి లక్ష్మయ్య అని ఆయన సేవలు కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చుకోలేదని ఆయన ఆశ సాధన కోసం మనమంతా కృషి చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు కళ్లెం సాయిలు, చిత్తారి రాము, శ్రీనివాస్, గంధం దశరథం, రాములు, శ్రీనివాస్, చిత్తరి శ్రీనివాస్, గంధం దశరథం, గంధం గంగాధర్, కౌన్సిలర్ నూనె నారాయణ, నూనె రోశయ్య, ఈర్నాల ఇస్తారు. నూనె పోసేట్టి, నూనె రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థులకు చేయూతను అందిస్తా

**- సుల్తానాబాద్ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి**

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



సుల్తానాబాద్,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు 45 రోజులపాటు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు తన సొంత ఖర్చులతో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులతో కలిసి బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తన వంతు సహకారం కృషి ఉంటుందని అన్నారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా గ్రామీణ ప్రాంతం నుంచి ఉదయం పూట కళాశాలకు వచ్చే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కష్టంగా మారిందని అధికారులు తన దృష్టికి తీసుకువచ్చారని,ఇందుకు తాను ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టానని వివరించారు. ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను ఈ స్థాయికి ఎదగడం ఎంతో సంతోషంగా ఉందని,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం తన బాధ్యతగా భావిస్తున్నట్టు విజయరమణ రావు పేర్కొన్నారు. ప్రభుత్వమే ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సుల్తానాబాద్ కళాశాల అభివృద్ధిలో భాగంగా హై స్కూల్ విభాగంకు నూతన భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. ఎంసెట్,నీట్ పరీక్షలకు సన్నద్ధం అయ్యే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందిస్తానని చెప్పారు. కళాశాల విద్యార్థులు చదువులతో పాటు క్రీడలు ఇతర అన్ని రంగాల్లో రాణించడం గర్వంగా ఉందన్నారు. పట్టుదలతో లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,ఏఎంసి చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్,ప్రిన్సిపాల్,లెక్చరర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

### చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు

## అవసరమైన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**- ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోంది**

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్**




జగిత్యాల జనవరి 08 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

జగిత్యాల జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం లో ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ పాల్గొన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ జిల్లా సూపరిండెంటింగ్ ఇంజనీర్ ఎస్సారెస్పీ డిఇలు ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆడ్డూరి లక్ష్మణ్ జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల,నీటి నిల్వలు, పంటకాల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు సాగు నీటి కొరతతో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని,జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని,ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరాలు తీర్చాలని,అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని,వారబంధి ద్వారా జోన్ 1,జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని,మన ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని,కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం,ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంతక అందడం లేదని,వారబంధీ రోజులను కూడా పెంచాలని కూడా సూచించడం జరిగిందనీ,జంగనాల ప్రాజెక్ట్ గురించి కూడా అధికారులతో చర్చించడం జరిగిందనీ,గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దికొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని,అదే రంగధామునీ పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని,ధర్మపురి నియోజకవర్గంలో ఉన్న గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడనుండి నీరు అందించాలి,ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని,ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని,గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని కూడా ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి,మరియు ముఖ్యమంత్రి దృష్టికి తెలిపారు. ఇట్టి సమావేశంలో రైతుల వారి సూచనలు తీసుకున్నారు. రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదు, ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం అని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు అవసరమేనా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, ఎస్సీ, డి ఇ లు ఇంజనీరింగ్, అధికారులు, ఎలక్ట్రిసిటీ, శాఖ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను విస్మరించే వారు శిక్షార్హులే




మెట్ పల్లి: ప్రతినిధి జనవరి 09(ప్రజా కలం) వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని,వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయంను కళా నగర్ లో ఆర్డీవో,డి.ఎస్పీ లు ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ,రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో శ్రీనివాస్ డి.ఎస్పీ ఏ రాములు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డులను ఆర్డీవో,డి.ఎస్పీ,లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమా ల్లో ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, డి.ఎస్.పి.రాములు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్, లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని వారిని నిరాదరిస్తున్న,వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చున్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని,దేశ సంపద అని అన్నారు. పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. సీనియర్ సిటీనేజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు. తమ అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు,కూతుర్లు,కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెట్ పల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని, వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయమన్నారు. ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్ధన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ,ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శ సౌడాల కమలాకర్, వెల్ముల ప్రభాకర్ రావు, ఎం.స్వామి, పబ్బా శివానందం, రాజ్ మోహన్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, మనుమయ సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి ఇబ్రహీం పట్నం,మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికార మదంతో వీధి రౌడీల్లా పార్టీ నాయకులు

**- బిజెపి పార్టీ కార్యాలయం పై దాడిని ఖండిస్తున్నాం**

**- బిజెపి మాజీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు పురుషోత్తం అనిల్.**



కాల్వశ్రీరాంపూర్,జనవరి 08:(ప్రజాకలం ప్రతినిధి) అధికార మదంతో వీధి రౌడీల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెచ్చిపోతున్నారని బిజెపి మాజీ దళిత మోర్చా మండల అధ్యక్షుడు పురుషోత్తం అనిల్ ధ్వజమెత్తారు. నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయం పై మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల మెరుపు దాడిని ఖండిస్తూ బుధవారం పురుషోత్తం అనిల్ మీడియాతో మాట్లాడుతూ నిరసనల పేరుతో భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై రాళ్లతో దాడి చేసి కార్యకర్తలను గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే తల బిరుసుతో ఇలాంటి చిల్లర వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని చేతకాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థలను అడ్డుపెట్టుకొని గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామన్నారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర గల భారతీయ జనతా పార్టీ ముందు ఈ పిల్లి బిత్తిరి వేషాలు పనిచేయవన్నారు. పోలీసు వ్యవస్థ అధికార పార్టీకి కొమ్ము కాయకుండా బిజెపి పార్టీ కార్యాలయం పై దాడి చేసిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని,లేనిచో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన డిమాండ్ చేశారు.

## టిఎస్ యూటీఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

**- ఉపాధ్యాయ కుటుంబ సంక్షేమ నిధి పథకంలో చేరండి..**

**- నిసాని మహేందర్, టిఎస్ యూటీఫ్ కొడిమ్యాల మండల అధ్యక్షులు**

జగిత్యాల జనవరి 08 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి): జగిత్యాల జిల్లాకొడిమ్యాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండరు డైరీ ఆవిష్కరణ స్కూల్ కాంప్లెక్స్ ప్రాదానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కొడిమ్యాల మండల అధ్యక్షులు నిసాని మహేందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధి పథకంలో చేరి ఉపాధ్యాయుల కుటుంబాలకు భరోసా కల్పించాలని మండలంలోని ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో హెచ్ ఎమ్ పద్మారాణి, కొడిమ్యాల మండల కమిటీ కార్యదర్శులు పల్లవి, ప్రియాంక,నాయకులు విజయ్ కుమార్, మల్లేశం,భవిత సెంటర్ ఉపాధ్యాయులు సురేష్ లు పాల్గొన్నారు..



## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహణ



పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) రోడ్డు ప్రమాదాల నివారణపై బుధవారం రోడ్డు రావాణా శాఖ అధికారులు వాహనదారులకు అవగాహణ కల్పించారు. పెద్దపల్లిలో డిజిటల్ స్క్రీన్ వాహనం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలపై వివరించారు. ప్రమాదాలకు కారణాలను దృష్యాల ద్వారా ఆవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నిబంధనలు వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని పెద్దపల్లి ఇంచార్జి డిటిఓ ఎస్ కె మసూద్ అలీ,ఎంవీఐ స్వప్న,ఏఎంవిఐ మధు పిలుపునిచ్చారు. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహణ కల్పిస్తూ వాహనాలకు అన్ని ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వివరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వాహనదారులు,రావాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- బ్రాహ్మణ సంఘ భవనానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన**



పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) బ్రాహ్మణుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు అన్నారు. పట్టణంలోని 13వ వార్డులో ఎస్డిఎఫ్ నిధులు రూ. 10 లక్షల తో బ్రాహ్మణ సంఘం భవనానికి పండితులు స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే బుధవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ శుభ కార్యాక్రమాలను ముందుండి నడిపించే బ్రాహ్మణులు పూరోహితం తోపాటు ప్రభుత్వ సౌలభ్యాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు బ్రాహ్మణులు ఎమ్మెల్యే విజయరమణ రావు కు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,కౌన్సిలర్ పాగాల సోని శ్రీకాంత్,పట్టణ కౌన్సిలర్లు నూగిళ్ళ మల్లయ్య,భూతగడ్డ సంపత్,బొడ్డుపల్లి శ్రీనివాస్,ధన్నాయక దామోదర్ రావు,సల్వాజి తిరుమల్ రావు,దేవరకొండ రాజు, బ్రహ్మణులు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసమే సేవా కార్యక్రమాలు

**ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన రచయిత పల్లె శాంతిరాజ్**

పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగపడే మంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలనే ఉద్దేశంతో మినీ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామని దేశ స్వేచ్ఛ సంపాదకీయుడు,రచయిత పల్లె శాంతిరాజ్ అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 9,10 వార్డు సభ్యుల కోసం బుధవారం పల్లె శాంతరాజ్ అయన సతీమణి రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అప్పన్నపేట సెంట్ ఆన్స్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు పియోరినా స్వచ్ఛందంగా పాల్గొని, రోగులను పరిశీలించి,రక్త పరీక్షలు చేసి,మందులను పంపిణీ చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేసినందుకు గ్రామస్తులు పల్లె శాంతిరాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ హెలెన్,సుమ,అక్షయ,పల్లె రాయమల్లు, నాగభూషణం,గిద్యోను,అజయ్, పులిపాక అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



ప్రజాకలం
గురువారం, జనవరి 9, 2025

# ద్రవ్యోల్బణం, బలహీన రూపాయే అంశాలు

కరోనా తర్వాత ప్రపంచమంతా ఎదుర్కుంటున్న అత్యంత ప్రధాన సమస్య ద్రవ్యోల్బణం. భారతదేశం ఆర్థికంగా ముందడుగు వేస్తుందని చెబుతున్నప్పటికీ.. దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి అవసరం చాలా ఉంది. ఎందుకంటో, 2024 అక్టోబర్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 14-నెలల గరిష్ఠ స్థాయి 6.21%కి చేరుకుంది. ఆహార ద్రవ్యోల్బణం 15-నెలల గరిష్ఠ స్థాయి 10.87%కి చేరుకుంది. 2023లో, గృహస్తుల ద్వారా వచ్చే పొదుపులు 50 ఏళ్ల కనిష్టానికి పడిపోయాయి. నగరాల్లో నివశిస్తున్న సగానికి పైగా జనం అప్పులతోనే జీవితాన్ని గడుపుతున్నారుపేదరికం తగ్గిందని చెబుతున్నప్పటికీ.. అప్పుల భారం సామాన్యుణ్ని ఊపిరి తీసుకోనివ్వడం లేదు. ఇలాంటి నేపథ్యంలో.. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించాల్సి ఉంది. అది ఎంత త్వరగా జరిగితే.. దేశంతో పాటు రాష్ట్రాలు కూడా బాగుపడే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే.. ఉఆఖ వృద్ధి చెందేలా చేయాలి. 2024 డిసెంబర్‌లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉఆఖ వృద్ధి అంచనాలను 7.2% నుండి 6.6%కి తగ్గించింది. రెపో రేటును వరుసగా పదకొండు పర్యాయాలు తగ్గించలేదు. ప్రపంచంలోనే మూడో అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే ఈ టార్గెట్ సరిపోదన్నది ప్రధానికి తెలియని విషయం కాదు.దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించండం ప్రధాన సవాలుగా ఉంది. అయితే 2022-23, 2023-24 మధ్య 13 వేల కోట్ల రూపాయల విలువైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తగ్గాయని లెక్కలు చెబుతున్నాయి. మరోవైపు, ఎలన్ మస్క్ లాంటి కుబేరుడు భారత్‌లో పెట్టుబడి పెడతామని చెప్పి, తర్వాత తత్సారం చేయడం ప్రారంభించారు. భారత్ పర్యటనను రద్దు చేసుకోని, చైనా వైపు చూపు తిప్పారు. ఇంకోవైపు, అదానీ, అంబానీల ఆస్తి గ్రాఫ్ కూడా ఇటీవల తగ్గు మొహం పట్టింది.భారత ప్రధాని మోదీ తీరిక లేకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నప్పటికీ.. అనుకున్నంతగా విదేశీ పెట్టుబడులను భారత్ ఆకర్షించలేకపోతోంది. అమెరికాలో అధికార పీఠం ఎక్కబోతున్న డొనాల్డ్ ట్రంప్ చూస్తే.. టారిఫ్‌లతో అటాక్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మోడీ బాధ్యత మరింత పెరిగింది. అంతర్జాతీయంగా భారత ఆర్థిక వ్యవస్థకు మేలు జరగాలంటే.. రూపాయిని కూడా బలోపేతం చేయాల్సి ఉంది. 2024 డిసెంబర్‌లో.. రూపాయి మూడవ వరుస సెషన్‌లో బలహీనంగా మారింది. యూఎస్ డాలర్‌తో పోలిస్తే 85.27 వద్ద ఆల్ టైమ్ కనిష్ట స్థాయి వద్ద స్థిరపడింది. ఈ నేపథ్యంలో.. మోదీ ముందున్న పెద్ద సవాలు రూపాయిని బలోపేతం చేయడమే!ఇక, దేశంలో పేదరికం తగ్గుతుందని నివేదికలు వస్తున్నప్పటికీ.. నిరుద్యోగం ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. అందుకే, మోదీ ప్రభుత్వం అర్జెంట్‌గా ఉపాధి కల్పనపై దృష్టి పెట్టాల్సి ఉంది. గత రెండేళ్లుగా 10% వద్దే చతికిలపడిన యువత నిరుద్యోగం రేటును ఈ ఏడాది అయినా మెరుగుపర్చాల్సి ఉంది. ఎకనామిక్ సర్వే ప్రకారం, దేశంలోని మొత్తం యువతలో సగం మంది కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కూడా ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతున్నారు. పోస్ట్‌మ్యాన్ ఉద్యోగాలకు కూడా పోస్ట్ గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ హోల్డర్లు దరకాస్తు చేసుకుంటున్న పరిస్థితి ఉంది. ఒక విధంగా, దేశంలో చాలా మంది చదువుకు సంబంధించిన ఉద్యోగాలు చేయలేకపోతున్నారు.
స్వయం ఉపాధిని ఆశ్రయిద్దామనుకున్నా.. కార్పొరేట్ సంస్థలు వచ్చి చిన్నపాటి వ్యాపారాలను కూడా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ సమస్యను అధిగమించాలంటే.. ప్రభుత్వం సామాన్యులకు మేలు చేసే విధంగా విధివిధానాలను రూపొందించాల్సి ఉంది. గత నాలుగేళ్లలో పారిశ్రామిక రంగానికి రూ.5.65 లక్షల కోట్లు రుణమాఫీ చేశారు. దేశంలోని అతిపెద్ద ఉపాధి సంస్థ వ్యవసాయం, షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్‌ల నుండి అన్ని రంగాల్లో రుణాల రద్దు విషయంలో అతి తక్కువ శ్రద్ధ కనబరుస్తున్నారు. కాబట్టి, ఈ సంవత్సరమైనా కేంద్రం ఉద్యోగ కల్పన నుండి స్వయం ఉపాధిలో సామాన్యుడికి సహకరించాల్సి ఉంది.ఈ ఏడాది, ఏటా 17 లక్షల మంది భారతీయులకు ఆహార కొరత మోదీ ప్రభుత్వం ముందున్న అత్యంత ముఖ్యమైన సవాలు అందరికీ ఆహారాన్ని అందించండం. ఏటా 17 లక్షల మంది భారతీయులు తగినంత ఆహారం తీసుకోకపోవడం వల్ల వచ్చే వ్యాధులతో మరణిస్తున్నట్లు నివేదికలు ఉన్నాయి. 2013 నుండి భారతదేశం ఉఆఖలో 50% పెరిగినప్పటికీ.. ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లలలో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు.భారతదేశంలో పోషకాహార లోపానికి ప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థిక స్థితి కారణంగా, వారి ఆహారంలో తరచుగా నాణ్యత లోపం, పరిమాణంలోనూ తక్కువ ఉంటోంది. ఇలా పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. అధిక పోషకాహారం తీవ్రమైన పరిణామాలకు దారి తీస్తుంది. భారతదేశంలో జాతీయ స్థూలకాయం రేట్లు 2010లో స్త్రీలకు 14%, పురుషులకు 18%గా ఉంది. కొన్ని పట్టణ ప్రాంతాలలో 40% కంటే ఎక్కువగా ఉంది. ఊబకాయం వల్ల హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, క్యాన్సర్లు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణమవుతుంది.మరోవైపు, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులతో.. సమాజానికి దీర్ఘకాలిక నష్టం ఉంది. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా, క్షయ వంటి అంటు వ్యాధులకు లోనవుతారు. ఇది అధిక మరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా, పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలోకి నెడుతుంది.అందరికీ సమాన వేతనాలు ఉండేలా చూసుకోవడం వల్ల అందరూ మంచి ఆహారాన్ని పొందడానికి అవకాశం ఉంటుంది. గత దశాబ్దంలో వాస్తవ వేతనాల వార్షిక వృద్ధి రేటు అఖిల భారత స్థాయిలో సున్నాకి దగ్గరగా ఉంది. గత ఐదు సంవత్సరాలుగా గ్రామీణ వాస్తవ వేతనాలు 0.4% తగ్గాయి. అలాగే, వ్యవసాయ వేతనాలు 0.2% వద్ద నిలిచిపోయాయి. ఐదుగురిలో నలుగురు వ్యక్తులు 2021 నాటికి రూ.515 కంటే తక్కువ సంపాదిస్తున్నారు. అయితే, సామాజిక-ఆర్థిక సంక్షేమంలో మెరుగుదల ఉంటే.. పిల్లల పోషకాహారం కూడా మెరుగుపడుతుందని ఆరోగ్య నిపుణులు కూడా భావిస్తున్నారు. కాబట్టి, దేశంలో ప్రజల ఆరోగ్యంతో పాటు దేశ ఆర్థిక స్థితి మెరుగుపడాలన్నా మోడీ ప్రభుత్వం ఈ సవాళ్లను పరిష్కారించే దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక, దేశంలో అట్టడుగున ఉన్నవారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ కూడా ఉంది. ఇందులో భాగంగా.. ముఖ్యంగా, మాన్యువల్ స్కావెంజింగ్ నిషేధాన్ని సరిగ్గా అమలు చేయాల్సి ఉంది. మాన్యువల్ స్కావెంజింగ్ 2013లో నిషేధించబడినప్పటికీ.. 2018-2020 మధ్య, మురుగు కాలువలు, సెప్టిక్ ట్యాంక్‌లను శుభ్రం చేయడం వల్ల 443 మంది మరణించారు. ఇక, మోడీ పాలనలో నిజానిజాలను బయటకు తీసుకొచ్చే జర్నలిస్టుల మీద దాడులు మరింత పెరిగాయన్నది స్పష్టంగా లెక్కలు చెబుతున్న వాస్తవాలు.2019 నుండి.. 100 బిల్లులు, రెండు గంటలలోపే ఆమోదించబడ్డాయి. 17వ లోక్‌సభలో, పార్లమెంటులో ప్రవేశపెట్టిన 10 బిల్లుల్లో 9 బిల్లులపై ఎవర్నీ సంప్రదించలేదు.. ఒక వేళ ఏదైనా చర్చ సాగినా అది అసంపూర్తిగానే మిగిలింది. ఇలా, ఏకపక్షంగా బిల్లులు ఆమోదించిన ఘనత మోడీకి దక్కిందని విపక్షాలతో పాటు ప్రజా సంఘాలు కూడా దుమ్మెత్తి పోశాయి. అయినా, పరిస్థితుల్లో మార్పు రాలేదు. ఈ ఏడాది జరిగే లోక్ సభ సమావేశాల్లో అయినా సక్రమంగా జరుగుతుందోమో చూడాలి.ఇక, సురక్షితమైన ప్రజా మౌలిక సదుపాయాలపై కూడా విమర్శలు లేకపోలేదు. 2017-2022 మధ్య 244 రైలు ప్రమాదాలు జరిగాయి. మోర్బిలో వేలాడే వంతెన కూలిపోవడంతో 135 మంది మరణించారు. ఉత్తరకాశీ టన్నెల్‌లోకి ప్రవేశించిన తర్వాత 41 మంది కార్మికులు 17 రోజుల పాటు చిక్కుకుపోయారు.

## రోడ్డు భద్రత అవగాహణ సదస్సు



గొల్లపెల్లి జనవరి 08 ప్రజాకలం ప్రతినిధి మండల కేంద్రంలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం రోడ్డు భద్రత మాసం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఎస్. ఐ సతీష్ మాట్లాడుతూ మైనర్లు డ్రైవింగ్ చేయరాదని,మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే తల్లితండ్రుల పై కేసు నమోదు చేస్తామని ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని హెల్మెట్ తప్పనిసరి ధరించాలని డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం ,కళాశాల ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

### స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి - త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం

### స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటు ప్రగతిపై

### జిల్లా కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాల జనవరి 08 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటుచేసి 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ల ఒప్పందం కుదిరిన నేపథ్యంలో జిల్లాల వారీగా ప్రగతిని బుధవారం ఉదయం ప్రజాభవన్ లో మంత్రులు సీతక్క, కొండ సురేఖలతో కలిసి డిప్యూటీ సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధిస్తేనే వారి ఎదుగుదలకు అవకాశాలు ఏర్పడతాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకుగాను అంది వస్తున్న కొత్త విద్యుత్ పాలసీ, ఇంధన, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య గత సంవత్సరం నవంబర్ 19న కుదిరిన ఒప్పందాన్ని జిల్లా కలెక్టర్లు ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఐదు సంవత్సరాల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందుబాటులోకి తెస్తున్నాం. పెద్ద మొత్తంలో డబ్బు మహిళా సంఘాల చేతులకి వస్తున్న క్రమంలో వారు వివిధ వ్యాపారాలు చేసుకునేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసి వసతులు కల్పించాలని ఆదేశించారు.
మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ ల ఏర్పాటుకు వారికి అందుబాటులో ఉన్న భూమిని గుర్తించండి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా సంఘాలు ప్లాంట్ల ఏర్పాట్లు లో ఆర్థిక సహాయం కోసం బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలని సూచించారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ లో ఏర్పాటుకు విద్యుత్ శాఖ %తీవఎఉశీ% ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలో టెండర్లు ఓపెన్ చేసి వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో సంఘాలను గుర్తించి నిర్ధారించడం, భూ సేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం వంటి పనులను గ్రామీణ అభివృద్ధి



శాఖ, జిల్లా కలెక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఒక మెగావాటు ఉత్పత్తికి నాలుగు ఎకరాలు అవసరం ఉంటుంది.. ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగువేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని కలెక్టర్లకు తెలిపారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని.. కేంద్ర అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనులు భూమి అభివృద్ధి చేసుకునే అవకాశం ఏర్పడిందని తెలిపారు.

అటవీ ప్రాంతాల్లో భూములపై హక్కులు ఏర్పడినప్పటికీ స్తంభాలు వేసి విద్యుత్ లైన్ ల ద్వారా విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసే క్రమంలో అటవీ శాఖ అధికారులతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయా భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం సూచించారు. సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ దిశగా కలెక్టర్లు పనిచేస్తే గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం స్పష్టంగా ఉందని తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో స్మాల్, మైక్రో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుంది. చిన్నపాటి ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటుకు అధికారులు భూములు సేకరించాలని ఆదేశించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని తెలిపారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరగడంలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇకనుంచి ఆ భూముల్లో ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని ఆర్థికంగా ప్రయోజనం కలిగించే పంటల సాగును ప్రోత్సహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుంది ... భూమి లభ్యత ఎక్కువగా ఉంటుంది ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని మంత్రి సీతక్క తెలిపారు.

హైదరాబాద్ వంటి మహానగరాల్లో భారీ భవంతుల పైన సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పరిధిలో గుట్టల తో విస్తరించిన భూములు అత్యధికంగా ఉన్నాయి వీటి పైన సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే ఆలోచన చేయాలని ఇంధన శాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. వీటి ఏర్పాటు ద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రధానమంత్రి %జూఎ ఎబంబఎ% పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఏర్పడింది.. ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. %ఠస్త్ర తీవఎఉశీ% పోర్టల్ ద్వారా రైతులు సోలార్ పవర్ ఉత్పత్తికి దరఖాస్తులు చేసుకోవాల్సి ఉందని... దీని ద్వారా తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడం మే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఏర్పడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండిజిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్, డి ఆర్ డి ఓ, రఘు వరుణ్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజు కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ప్రైవేట్ కుదిరిటిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు
- పెద్దపల్లి ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో డీఈఐసి సెంటర్ ఏర్పాటు
- త్వరలో మరోసారి దివ్యాంగులు గుర్తింపు క్యాంపు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తాం
- పెద్దపల్లిలో దివ్యాంగులకు ఉపకరణాలను స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేసామని,ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని,ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.చిన్నపిల్లల ఎదుగుదల సమస్యలను గుర్తించేందుకు మన పెద్దపల్లి జిల్లా మాత శిశు ఆసుపత్రిలో డి.ఈ.ఐ.సి సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.జిల్లాలో వినికిడి సమస్య ఉన్న పిల్లలను గుర్తించామని వారికి త్వరలోనే ఉచితంగా వినికిడి యంత్రాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. దివ్యాంగుల జీవనోపాధి కోసం వ్యాపార యూనిట్ల స్థాపనకు రుణాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంపూర్ణ సహకారం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ దివ్యాంగులకు అవసరమైన పరికరాలు అందించేందుకు నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా ప్రత్యేక నిర్ధారణ క్యాంపు నిర్వహించామని, మన పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 190 మంది దివ్యాంగులను ఎంపిక చేసామని,వారికి నేడు అవసరమైన పరికరాలను అందించడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో మరొక మారు నిర్ధారణ క్యాంపు నిర్వహించి మిగిలిన దివ్యాంగులకు కూడా ఉపకరణాలు అందించేందుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.మన ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని,గతంలో కంటే ఔట్ పేషెంట్ సంఖ్య,ప్రసవాల సంఖ్య,వివిధ శస్యతల సంఖ్య పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయంగా పెరిగిందని,దీనికి కృషి చేసిన కలెక్టర్ కు,సంబంధిత అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఉద్యమం

**-ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి అంబాల నరేష్**



పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల ఇంచార్జిగా అంబాల నరేష్ నియానకమయ్యారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా దండోరా ఉద్యమం కొనసాగిస్తామని తెలిపారు. ఎస్సీ,ఉప కులాలకు కొండత అండగా ఎమ్మార్పీఎస్ నిలుస్తుందని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూంగా ధర్మాసనం ఇచ్చిన తీర్పు అనంతరం తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య కమిషన్ తొందరగా ప్రభుత్వానికి నివేదికన అందజేసి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు.
అందులో జాప్యం జరగకుండా ముందుకు సాగాలని ఫిబ్రవరి 7న జరగనున్న లక్ష డప్పులు,వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వ్యాను ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



ఎండపల్లి, జనవరి 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం లోని పెగడపల్లి, గొల్లపల్లి, వెల్గటూర్, ఎండపల్లి 4 మండలాల వ్యాన్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక పెగడపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున జరిగింది అధ్యక్షులుగా అనుమండ్ల సతీష్ కుమార్ ఉపాధ్యక్షులుగా వెల్మ సత్యనారాయణ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బండారి రవీందర్ గౌరవ ఆధ్యక్షులుగా కొంగల రాజా నరేందర్ రెడ్డి గౌరవ సలహాదారుగా తోడేటి తిరుపతి కోశాధికారిగా ఎండి షరీఫ్ కార్యదర్శిగా పాకాల సుధాకర్ సంయుక్త కార్యదర్శిగా పోరండ్ల రాజేందర్ సలహాదారుగా కర్నాల కాశీరాం కార్యవర్గ సభ్యులుగా అనుమండ్ల సంతోష్ కుమార్ మేకల సంతోష్ కుమార్ జి తిరుపతి గుర్రాల రాజేశ్వర్ రెడ్డి కాసం వెంకటేష్ లు ఎన్నికైనట్లు అధ్యక్షులు అనుమండ్ల సతీష్ కుమార్ తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

**- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు**




గోదావరిఖని, జనవరి 08: (ప్రజా కలం ప్రతినిధి) పట్టణ ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాన్ని నడుపరాదని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. రాజేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, ఆటో డ్రైవర్లు కచ్చితంగా యూనిఫామ్ వేసుకోవాలని సూచించారు. వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గర పెట్టుకోవాలని, ఓవర్ లోడ్ ఉండరాదని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నామని మైనర్లకు వాహనం ఇవ్వరాదని తెలిపారు. పెట్రోల్ పోయించుకోవడానికి వస్తున్న వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని కోరారు. లేనియెడల పెట్రోల్ పోయారాదని పెట్రోల్ యజమానులకు తెలిపామని ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు తెలిపారు. సిగ్నల్ ను తప్పనిసరిగా పాటించాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్ చేయరాదని రాజేశ్వర్ రావు పేర్కొన్నారు.

# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

గురువారం, జనవరి 9, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి





## సైబర్ క్రైమ్ మరియు రోడు సేఫ్టీ పై అవగాహన సదస్సు



ఎండపల్లి ధర్మపురి జనవరి 08 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మపురి సీఐ ఏ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ధర్మపురి ఎస్సై పి ఉదయ్ కుమార్ మరియు ఆర్ ఎస్ ఐ జి దినేష్, రక్షక భటులు జి రాజేందర్ భీ నవీన్ కుమార్ జాతీయ రోడ్డు భద్రత నెల సందర్భంగా ధర్మపురి మండల కేంద్రంలో గల మగ్గిడి గురుకుల జూనియర్ కళాశాల నందు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ క్రైమ్, మైనర్ రైడింగ్ వల్ల జరుగు ప్రమాదాలను వివరించి తగు సూచనలు ఇవ్వడం జరిగినది. అంతేకాకుండా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ పట్ల అవగాహన కల్పించినారు ఇంటర్నెట్ వాడకం పెరుగుతున్న కొద్దీ, సైబర్ దాడులు, మోసాలు, డేటా లీకులు, మరియు హ్యాకింగ్ వంటి సమస్యలు పెరిగాయి. సైబర్ అవగాహన కార్యక్రమాలు ప్రజలకు ఈ రకమైన ముప్పుల నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన సూచనలు మరియు పరిష్కారాలు తెలిపినారు. ఇట్టి సదస్సులో మగ్గిడి గురుకుల జూనియర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నట్లు ధరంపురి ఎస్సై పి ఉదయ్ కుమార్ తెలిపారు.

### సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షుడు
## మల్లేష్ ను అభినందించిన ఎమ్మెల్యే..



గోదావరిఖని, జనవరి 08: (ప్రజా కలం ప్రతినిధి) రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో లక్ష్మమ్మకు నూతనంగా కట్టించిన ఇంటిని ప్రారంభించి, ఇంటి ఆవరణలో మొక్క నాటిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఇందిరమ్మకాలనీకి చెందిన లక్ష్మమ్మ నివాసం ప్రమాదవశాత్తు గత కొద్ది రోజుల క్రితం దగ్ధమైంది. స్పందించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మేడిపల్లి మల్లేష్ లక్ష్మమ్మకు 75 గజాలలో ఇంటిని నిర్మించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నిరంతరంగా సామాజిక సేవ చేస్తున్న సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ ను వారి బృందాన్ని అభినందించారు. ఇందిరమ్మ కాలనీలోని చెరువు ప్రమాదకంగా మారిందని, గతంలో ముగ్గురు చనిపోయారని గుర్తు చేశారు. కొంతమంది కబ్జాదారులు ఈ కాలనీ వాసులను ఆ కుంటలో ఇల్లు నిర్మించుకునేలా ప్రోత్సహించారని తెలిపారు. ఈ చెరువు కుంట ప్రాంతాన్ని బఫర్ జోన్ పరిధిలోకి తీసుకొస్తున్నామన్నారు. నిజమైన అర్హులకు పట్టాలు ఇప్పిస్తానని పేర్కొన్నారు. గత పాలకులు ఇందిరమ్మకాలనీ దోపిడీకి గురి చేశారని, పేదవాళ్ల జీవితాలతో ఆటలు ఆడారని పేర్కొన్నారు. కబ్జాలు చేస్తూ రియల్ ఎస్టేట్ చేసేవారిని గుర్తిస్తామన్నారు. అక్రమాలకు, కబ్జాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తానని దాంట్లో భాగస్వాములైన ఎమ్మార్వో, రెవిన్యూ అధికారులను ఎవరినైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం

### - సీఈఓ అలోక్ సింగ్ కు వినతీపత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, జనవరి : (ప్రజా కలం ప్రతినిధి)


ఆర్ ఎఫ్ సి ఎల్ ప్రభావిత గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీఈఓ అలోక్ సింగ్ ను కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ బుధవారం వినతీపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఉద్యోగాలు లేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. లారీ వాహనాలకు లోడింగ్ ఇవ్వాలని ఆర్ఎఫ్సీఎల్ సీఈఓ అలోక్ సింగ్ ను ఎమ్మెల్యే కోరారు. రామగుండం నియోజకవర్గ ఆర్ఎఫ్సీఎల్ వల్ల ప్రభావితమైన గ్రామాలు ఎల్కలపల్లి, లక్ష్మీపురం, వీర్లపల్లి తదితర



గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభావిత గ్రామాల కమ్యూనిటీలు, సంక్షేమానికి సహకరించడంలో ఆర్ఎఫ్సీఎల్ ఎల్లప్పుడూ ముందుడాలన్నారు. ప్లాంట్ పరిసర ప్రాంతాల్లోని అనేక గ్రామాలు ఎదుర్కొంటున్న సమస్యలు మా దృష్టికి వచ్చాయని, వీటిలో మౌలిక సదుపాయాలు, సరైన పారిశుధ్యం లేకపోవడం, తగినంత తాగునీటి సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి లేకపోవడం గమనార్హమని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎల్కలపల్లిలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం. లక్ష్మీపురంతోపాటు వీర్లపల్లి గ్రామాలకు మెరుగైన (పునరావాసం) ప్యాకేజీని అందించాలని కోరారు. స్థానిక ప్రజలకు 80శాతం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు స్కాలర్షిప్లను అందించాలని పాఠశాలలను అప్ గ్రేడ్ చేయాడంతో పాటు యువతకు వృత్తి శిక్షణను అందించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ఉచిత ప్లాంటేషన్, వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం చర్యలు చేపట్టాలని అభివృద్ధి ప్రాజెక్టుల కోసం సీఎస్ఆర్ నిధులను కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్సీఎల్ హెచ్ఆర్ సోమనాథ్, అధికారులు అజయ్, పోలీస్ అధికారులు ఏసీపీ మడత రమేష్, ఎస్ఐ ఉదయ్ కుమార్, మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## సింగరేణి క్యాలెండర్ ఆవిష్కరణ..

గోదావరిఖని, జనవరి 08: (ప్రజా కలం ప్రతినిధి) ఆర్జీ-1 జియం ఆఫీసు కార్యలయము నందు 2025 సింగరేణి నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఆర్జీ-1 జియం డి. లలిత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ ఈ క్యాలెండర్ లను రామగుండం ఏరియా-1 లోని అన్ని గనులు, జిడికే ఓసి -5, వివిధ డిపార్ట్ మెంట్స్ కార్యలయ ములలో పని



చేయు అధికారుల కు, ఉద్యోగులకు అందచేయుబడతాయని తెలిపారు. సింగరేణి సంస్థ సాదించిన అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పచ్చదనం, ఉద్యోగుల సంక్షేమం, సింగరేణిలో ఉన్నటువంటి అత్యాధునిక యంత్రాల ఫోటోలతో రూపొందించిన క్యాలెండర్ ద్వారా మన సంస్థ సాదిస్తున్న అభివృద్ధి ప్రతి ఒక్కరికి తెలిసేలా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్, ఎస్టేట్ డిజీ.ఎం కుమార స్వామీ, సివిల్ యస్.ఐ వరప్రసాద్, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, క్రాంతి కుమార్, ఎఐటియుసి ప్రతినిది రాజు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మంచి చదువు,
## మంచి భోజనం అందించాలి

### - పదో తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణులు అయ్యేలా తీర్చిదిద్దాలి
### - జిల్లా ప్రభుత్వ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ ఎంఇఓ లతో జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సమీక్ష

జగిత్యాల జనవరి 08 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ ల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయా మండల వారీగా విద్యార్థుల ఉత్తీర్ణత శాతం వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ జెడ్ పి హెచ్ హై స్కూల్ కేజీవీబీ కంప్లెక్ హై స్కూల్లో ఏ బి సి డి కేటగిరి వారిగా పిల్లలలో సి డి కేటగిరి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి రాయడం చదవడం రాని పిల్లలపై ప్రత్యేక తరగతులు తీసుకుంటూ. శ్రద్ధ వహించాలని తెలిపారు. అలాగే మిడ్ డే మీల్స్ పరంగా ఎంఈఓ లు ప్రధాన ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుతోపాటు ఫుడ్ పరంగా ఎప్పటికప్పుడు మీ స్కూల్స్ ను విజిట్ చేస్తూ భోజనాన్ని స్టోర్ రూమ్ గదిని తనిఖీ చేయాలని ఆదేశించారు. టీచర్స్ సిలబస్ చెప్పే విధానంపై ఎంఈఓ లు తరగతి గదులకు వెళ్లి స్వయంగా ఉపాధ్యాయులు చెప్పి విధానాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే జిల్లాలో ఫుడ్ పాయిజన్ వంటి ఘటనలు జరుగుకుండా పక్కాగా మిడ్ డే మిల్స్



మెనూని అమలు చేయాలని దేనికి పూర్తిస్థాయిలో ఎంఈఓ లు, ప్రధాన ఉపాధ్యాయులు, ఏప్పటికప్పుడు తనిఖీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సారి జిల్లాలో పదవ తరగతిలో అన్ని ప్రభుత్వ స్కూల్ రెసిడెన్షియల్ కేజీవీబీ హాస్టల్లో 100% ఉత్తీర్ణత శాతం సాధించాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విద్య అధికారి రాము, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు ఎవ్వరు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్న ప్రభుత్వ విప్




ఎండపల్లి, ధర్మపురి జనవరి 08 : ( ప్రజా కాలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం రైతులు ఎవ్వరూ అందోళన పడా ల్సిన అవసరం లేదు ఏ ఒక్క రైతు లకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటాం జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాల యంలో బుధవారం రోజున జిల్లా ఇరిగేషన్ అధికారులుతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ గారితో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రాజెక్టుల నుంచి సాగునీటి విడుదల నీటి నిల్వలు పంటకాల అవసరాలు తదితర అంశాలపై అధికారులను వివరా లు అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని రైతులు సాగు నీటి కొరత తో ఇబ్బంది పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లాలో ప్రతి రైతుకు సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందని ప్రాజెక్టుల నుంచి నీటి విడుదలను వేగవంతం చేసి రైతుల అవసరా లు తీర్చాలని అధికారులు నీటి వినియోగాన్ని సమర్థవంతంగా ప్లాన్ చేయాలని వారబంధి ద్వారా జొన్ 1 జోన్ 2 లకు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విడుదల చేయవలసిన నీటినీ విడుదల చేయాలని మన ప్రాంతం జోన్ 1 కిందకు రావడం జరుగుతుందని కొన్ని చోట్ల మోటార్లు పెట్టడం ఇతరత్రా కారణాలు వలన నీరు అందాల్సినంత వరకు అందడం లేదని వారబంధీ రోజులను కూడా పెంచాలని కూడా సూచించడం జరిగిందని జంగనాల ప్రాజెక్ట్ గురించి కూడా అధికారుల తో చర్చించడం జరిగిందని గత ప్రభుత్వ పాలకులు వెల్గటూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసి దికొండ వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేయడం జరిగిందని అదే రంగధామునీ పల్లె వద్ద రిజర్వాయర్ ఏర్పాటు చేసి ఉంటే రైతులకు మేలు జరిగేదని ధర్మపురి నియోజకవర్గం లో ఉన్న గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు రైతులకు ఎక్కడ నుండి నీరు అందించాలి ఎక్కడి నుండి అందిస్తే మేలు జరుగుతుందో అనే విషయాన్ని ఆలోచించలేదని ప్రస్తుతం రైతాంగానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండా జోన్ 2 ద్వారా నీటిని అందించే ప్రయత్నం చేయడం జరుగుతుందని గోదావరి నది లిఫ్టుల పై ఆధారపడి సాగు చేసుకునే రైతాంగాన్ని కూడా ఆదుకునే విధంగా గోదావరిలో ఒక టిఎంసి నీటినీ విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖ మంత్రి మరియు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని దాని పై వారు కూడా సానుకూలంగా స్పందించా రని ఇట్టి సమావేశంలో రైతులను కూడ పాల్గొని వారి సూచనలు కూడా ఇవ్వడం జరిగిందని గత ప్రభుత్వం లో రైతుల సూచనలు కనీసం పట్టించుకోలేదని కాని ప్రస్తుతం మన ప్రభుత్వం లో వారి సూచనలు కూడా పరిగణనలోకి తీసుకొని ముందుకు వెళ్తామని రైతులు ఎవ్వరూ అందోళన పడాల్సిన అవసరం లేదని ఏ ఒక్క రైతుకు నష్టం వాటిల్లకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణకుమార్ తెలిపారు.

## ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సుందరీకరణ..


### - ఎమ్మెల్యే మక్కా సింగ్ రాజ్ ఠాగూర్

గోదావరిఖని, జనవరి 08: (ప్రజా కలం ప్రతినిధి)

గోదావరిఖని 6వ. డివిజన్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సుందరీకరణ పనులను చేపట్టిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. గోదావరిఖని నగరంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం డిగ్రీ కళాశాలకు చెందిన ప్లే గ్రౌండ్ మొత్తం కేటాయించడం వలన కళాశాల విద్యార్థులకు ఆట స్థలం కొరత ఏర్పడినట్లు, ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కళాశాల ఆవరణం మధ్య నుండి ప్రవహిస్తున్న మురికి కాలువ డైవర్షన్ పనులు, విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా తోటి అధ్యాపక బృందంతో కలిసి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కు బుధవారం అందజేసారు.

కళాశాల ప్రిన్సిపాల్ అర్జీ పత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్వరమే స్పందించి సంబందిత మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో వెంటనే సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సుందరీకరణ పనులను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళీ స్వామి స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓఝా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



రాజ్ ఠాకూర్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు, కాంపెల్లి సతీస్, పాతిపెల్లి ఎల్లయ్య, గట్ల రమేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ. సాంబశివరావు, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సుబ్బారావు, సీనియర్ అధ్యాపకులు ఎన్. సి. సి. లెఫ్టినెంట్ బి. తిరుపతి, పి. సవిత, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా. నరేష్, డా. కిరణ్మయితో పాటు డా. శారద, డా. శంకరయ్య, పి. శ్రీదేవి, డా. సురేష్, వి. ఆంజనేయులు, డా. అజయ్ కుమార్, డా. రామకృష్ణ, డా. నరేష్, డా. స్రవంతి, కే. అరుణ, ఎస్. సారయ్య, ఇతర అధ్యాపకేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, ఎన్. సి. సి. కాడేట్స్ పాల్గొన్నారు.

## సీఎంపీఎఫ్ కో-ఆర్డినేషన్ కమిటి సమావేశం..




గోదావరిఖని, జనవరి 08 : (ప్రజా కలం ప్రతినిధి) సింగరేణి రామగుండం ఏరియా- 1 సమావేశ మందిరంలో సిఎంపిఎఫ్ కో-ఆర్డినేషన్ కమిటీ మీటింగ్, పీఎఫ్ అండ్ పెన్షన్ అదాలత్ కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. సమీక్ష సమావేశానికి అర్జీ-1 జిఎం లలిత్ కుమార్ అధ్యక్షత వహించారు. సమావేశంలో రీజినల్ కమిషనర్ సిఎంపిఎఫ్ హరి పచౌరి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎన్.సి.డబ్ల్యు. ఎ ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ సంబందిత సమస్యల పరిష్కార మార్గం. పెన్షన్ చెల్లింపు, పెన్షన్ సెటిల్మెంట్, పెన్షన్ల సవరణ, ఎన్.సి. డబ్ల్యు ఎ-11 రివైజ్డ్ పెన్షన్ క్లెయిమ్లు, ఎన్.సి.డబ్ల్యు. ఎ, ఉద్యోగులు అండ్ కాంట్రాక్ట్ వర్క్ మైన్ సి.ఎం. ఫై. ఎఫ్ ఆడిట్ షీట్, కాంట్రాక్ట్ డ్రైవర్లకు సిఎంపిఎఫ్ నంబర్లు జారి సమస్య, ఎగ్జిక్యూటివ్ పెన్షన్ బకాయిలు, కాంట్రాక్ట్ ఉద్యోగి మస్టర్ డేటా సి-కేర్స్ (సీ-కేర్స్) పోర్టల్లో అప్లోడ్ సంబందిత సమస్యల పరిష్కారం, కొత్తగా చేరిన ఉద్యోగులకు కొత్త సిఎంపిఎఫ్ కేటాయింపు, ప్రావిడెంట్ ఫండ్, ఉద్యోగుల పెన్షన్ తదితర విషయాల గురించి రీజినల్ కమిషనర్ సిఎంపిఎఫ్ వివరించారు. ఈ సందర్భంగా అర్జీ-1 జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సిఎంపిఎఫ్ నిధి అందటంలో ఆలస్యం కాకుండా చూడాలని, పదవీ విరమణ అయిన వెంటనే సిఎంపిఎఫ్ నిధి ఉద్యోగికి త్వరిత గతిన అందేలా చూడాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యోగికి సిఎంపిఎఫ్ జమ చిట్టీలను అందేలా చూడాలని అన్నారు. సిఎంపిఎఫ్ పెండింగ్ కేసులను త్వరిత గతిన పూర్తి చేయుటకు కృషి చేయాలని అన్నారు. సిఎంపిఎఫ్ నిధి అనేది ప్రతి ఉద్యోగికి అతి ముఖ్య మైనది అని రిటైర్ మెంట్ తర్వాత ఈ నిధి వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎంత గానో ఉపయెగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ ఎఐటియుస్ బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సిఎంఓఎఐ క్రాంతికుమార్, డిజియం (ఫైనాన్స్) ధనలక్ష్మిభాయి. సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంతరావు పాల్గొన్నారు.

## లఘుచిత్ర విజేతలను సన్మానించిన నియర్ అండ్ డియర్..

### - రామగుండం ఏరియా యూ ట్యూబర్స్ అసోసియేషన్



గోదావరిఖని, జనవరి 08: (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఇటీవల కరీంనగర్ ఫిలిం భవన్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి మానేటి లఘుచిత్ర పోటీలు-2024లో బహుమతులు అందుకున్న నగునూరి విజయ్ కుమార్, అశోక్ వేములను నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్, రామగుండం యుూట్యూబర్స్ అసోసియేషన్ ఆత్మీయంగా సత్కరించి అభినందించింది. స్థానిక మార్కండేయ కాలనీలోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో మంగళవారం రాత్రి జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ నగునూరి విజయ్ కుమార్ నిర్మించి, నటించిన 'అక్షర' రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి, రూ.20 వేల రూపాయల నగదు బహుమతిని అందుకోవడం, అశోక్ వేముల నిర్మించి నటించిన 'శ్రీకృష్ణ సత్య' ప్రోత్సాహక బహుమతిని అందుకోవడం అభినందనీయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోటీకి వచ్చిన 51 చిత్రాలలో మన ప్రాంత చిత్రాలు అత్యుత్తమంగా నిలిచి బహుమతులు అందుకోవడం ప్రశంసనీయమని కొనియాడారు. చక్కటి కథాంశాలతో నిర్మించిన ఈ చిత్రాలలో నటులందరూ పరిణతిని ప్రదర్శించారన్నారు. అనంతరం 'అక్షర' నటులు, నిర్మాత నగునూరి విజయ్ కుమార్, సాగ్నిక, 'శ్రీకృష్ణ సత్య' నటులు, నిర్మాత అశోక్ వేములను శాలువాలతో సన్మానించి, అభినందించారు. ఎన్టిపిసి కార్మిక నాయకులు సిహెచ్ ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియర్ అండ్ డియర్ ఫ్రెండ్లీ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి దామెర శంకర్, రామగుండం ఏరియా యూట్యూబర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మేజిక్ రాజా, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, ప్రముఖ కవి, స్నేహ సాహితి గ్రంథాలయం నిర్వాహకులు ఏలేశ్వరం వెంకటేష్, నటులు, పట్టణ ప్రముఖులు మల్లావఝుల విజయానంద్, చంద్రపాల్, మేజిక్ హరి, రాజేష్ శర్మ, తిరుపతి గౌడ్, కొల్లూరు ప్రసాద్, మేకల శ్రీకాంత్, శ్రీలత, డాక్టర్ శంకర్ లింగం, నాగభూషణం గౌడ్, దేవా, నజీర్, అబ్బోజు సాగర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే హైదరాబాద్ కు చెందిన బాబా అసోసియేట్స్ నుండి సీనియర్ దర్శకులుగా సత్కారాన్ని అందుకున్న దామెర శంకర్ ను అతిథులు శాలువాలతో ఆత్మీయంగా సత్కరించి, అభినందించారు.

## నూతన ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలసిన ఆటో జే ఏ సీ ప్రెసిడెంట్ మర్మం శంకర్



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక జనవరి 08: అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన జి. అప్పలరాజు ను మార్యాదపూర్వకంగా కలసిన ఆటో జే ఏ సీ ప్రెసిడెంట్....మర్మం శంకర్ బుధవారం నాడు కలవడం జరిగింది..ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు నెలకొనేందుకు మా వంతు సహకారం అందిస్తామని,ఆటో డ్రైవర్లు కు మద్యానికి బానిసలు కాకుండా, ఆటో ప్రమాదాలు గురించి అవగాహనా సదస్సులు నిర్వహించాలని కోరారు.

## నిర్లక్ష్యంతోనే గురుకులాల్లో

# ఫుడ్ పాయిజన్ సంఘటనలు

- ముఖ్యమంత్రి ఆదేశించిన పూర్తి స్థాయిలో గురుకులాలను సందర్శించని అధికారులు
- కరీంనగర్ నడిబొడ్డున ఎంజెపిలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్
- ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగానే ఘటనలు - ఘటనకు కారకులైన వారిని సస్పెండ్ చేయాలి
- మళ్లీ పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి
- ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్

గోదావరిఖని, జనవరి 08: (ప్రజాకలం ప్రతినిధి) రాష్ట్రంలోని గురుకులాల్లో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ ఆరోపించారు. గురుకులాల్లో కొంత కాలంగా ఫుడ్ పాయిజన్ ఘటనలు రాష్ట్రంలో అనేకం జరిగిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆదేశాలు జారీ చేసినప్పటికీ అధికారులు, ప్రధానోపాధ్యాయులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఇలాంటి ఘటనలు ఆగడం లేదని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ నడిబొడ్డున గల శర్మానగర్‌లో గల మహాత్మ జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయి 23 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఘటన చాలా బాధాకరమని అన్నారు. సోమవారం సాయంత్రం తిన్న ఆహారంతో రాత్రి 12గంటలకు ఒకరి తర్వాత ఒకరు వాంతులు



చేసుకున్నారని, దీంతో పాఠశాల సిబ్బంది రాత్రి 19 మందిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, ఉదయం మరో నలుగురిని ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లోపం ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వెరసి ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. కరీంనగర్‌లో జరిగిన ఈ ఘటనకు ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని, ఈ ఘటనకు కారణమైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. నిత్యం ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. గురుకులాల్లో ఎంతో మంది పేద విద్యార్థులు చదువుకుంటున్న నేపథ్యంలో వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని అన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా నిత్యం గురుకులాలను సందర్శించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొని అధికారులకు విన్నవించాలని అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి కావాల్సిన తాగునీటి సదుపాయాలు, నాణ్యమైన భోజనం, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో పూర్తి స్థాయిలో ఫ్యాన్లు, లైట్లు అన్ని సౌకర్యాలను కల్పించేలా అధికారులకు విజ్ఞప్తి చేస్తూ మెరుగైన విద్య అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వహించకుండా అధికారులు రాష్ట్రంలోని గురుకులాల్లో మరెక్కడా కూడా మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్ డిమాండ్ చేశారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ

## అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత

### ఉనికి కోసం బీఆర్ఎస్ లీడర్ల డ్రామాలు - ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్టు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. జూలపల్లి మండలం కాచాపూర్ నుండి వడ్కాపూర్, జూలపల్లి వరకు రూ.19.80 కోట్లతో నిర్మాణం తలపెట్టిన రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాపన, భూమి పూజ చేశారు.అనంతరం జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో రూ.20 లక్షల రూపాయలతో నూతన ఆరోగ్య కేంద్రానికి అలాగే వడ్కాపూర్ గ్రామంలో పద్మశాలి భవనానికి రూ.5 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ జూలపల్లి మండలంలో ఉన్న గ్రామీణ రోడ్లకు పెద్ద ఎత్తున నిధులను సమకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఇప్పటికే రూ.12 కోట్లతో కాచాపూర్,నిట్టూరు రోడ్డు పనులు చేపట్టినట్టు తెలిపారు.జూలపల్లి వద్ద గల వాగు పై నూతన వంతెనకు రూ.5 కోట్ల రూపాయల నిధులతో టెండర్ కు ఆహ్వానించడం జరిగిందని,రాబోయే సంవత్సర కాలంలో వివిధ రోడ్లను అభివృద్ధి చేస్తానన్నారు.అభివృద్ధి పనులతో పాటు రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు.గత పది సంవత్సరాల కాలంలో రైతులను, ప్రజలను మభ్యపెట్టి అధికారం వెలగబెట్టిన బీఆర్ఎస్ లీడర్లు ఇటీవల కాలంలో ఉనికి కోసం పడుతున్న పాట్లు చూస్తే జాలేస్తోందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి చాటుకోవడానికి రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేయడం,పొలాల్లో నాట్లు వేయడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్, కటింగులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసినందుకా,రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున చెల్లించనున్నందుకా బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తున్నారని ఎమ్మెల్యే ప్రశ్నించారు.ఏనాడు రైతుల సంక్షేమాన్ని పట్టించుకోని పాపాన పోలేదని బిఆర్ఎస్ లీడర్లపై ఎమ్మెల్యే విరుచుకుపడ్డారు.గత పాలకులు కేవలం తమ స్వప్రయోజనాల కోసమే అధికారాన్ని వాడుకున్నారని ధ్వజమెత్తారు.ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రభుత్వంపై ఎన్ని దుష్ప్రచారాలు చేసినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం వారి సంక్షేమం కోసం గ్రామాల అభివృద్ధి కోసం తాను,తమ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గండు సంజీవ్,సింగల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు,మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్,దారవెన నరసింగ్ యాదవ్,కొమ్ము పోచాలు,దుగ్యాల శ్యామ్ రావు,కందుకూరి అంజయ్య,బండి స్వామి, కోరుకంటి సంపత్,నర్సింగ్,దుగ్యాల శ్యామ్ ప్రసాద్ రావు,మహంకాళి అంజయ్య,మల్లెత్తుల కొమురయ్య,కల్లెపల్లి అంజి,లింగయ్య యాదవ్,కాంగ్రెస్, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఇసుకను అక్రమంగా తరలిస్తున్న లారీ పట్టివేత

### అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు - మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి

మెట్ పల్లి : ప్రతినిధి జనవరి 08(ప్రజా కలం) ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి అన్నారు. గత కొన్ని రోజుల నుండి మేడిపల్లి వైపు నుండి నిజామాబాద్ వైపు లారీలలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను రవాణా చేస్తున్నారని సమాచారంతో బుధవారం రోజు ఉదయం రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖ కలిసి మెట్పల్లి శివారులోని మారుతీ నగర్ వద్ద




వాహనములు తనిఖీ చేయుచుండగా కోరుట్ల వైపు నుండి ఒక లారీ రాగా అట్టి లారీని తనిఖీ చేయగా అందులో ఎలాంటి అనుమతి పత్రాలు లేని ఇసుక కలిగి ఉండగా అట్టి లారీ డ్రైవర్ను విచారించగా తన పేరు దిలీప్ అదిలాబాద్ జిల్లా అని తాను కొంతకాలంగా ఆర్మూర్ కు చెందిన పల్లెపు రాజన్న దగ్గర లారీ డ్రైవర్ గా పనిచేయుచున్నానని దానిలో భాగంగా బుధవారం రోజు ఉదయం మేడిపల్లి వైపు నుండి వస్తున్నా ఎలాంటి అనుమతి లేకుండా దొంగతనంగా ఇసుకను లారీలో నింపుకొని వచ్చుచుండగా పోలీసులు పట్టుకున్నారని తెలుపగా అట్టి లారీని ఇసుకతో యుక్తంగా పంచనామా రాసి రెవెన్యూ శాఖ వారు మెట్ పల్లి పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి ఫిర్యాదు చేయగా మెట్పల్లి ఎస్సై కిరణ్ కుమార్ అట్టి లారీ డ్రైవర్ పై మరియు లారీ యజమాని రాజన్న పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు ఇకనుండి ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను లారీలలో గాని ట్రాక్టర్లలో గాని నింపుగా వచ్చినచో వారిని పట్టుకొని కఠినంగా శిక్షిస్తామని సీఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించడం జరిగినది

## పి ఆర్ టి యు టి ఎస్ క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..

గోదావరిఖని, జనవరి 08: (ప్రజా కలం ప్రతినిధి) పి ఆర్ టి యు టి ఎస్ కాలమానిని రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆవిష్కరించారు. పి ఆర్ టి యు టి ఎస్ రామగుండం మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కాలమానిని ఆవిష్కరించి, ఉపాధ్యాయుల సంక్షేమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. స్థానికంగా ఉపాధ్యాయులకు గల సమస్యలన్నీ పరిష్కరించగా గత కొన్ని సంవత్సరాలుగా జరగని బదిలీలు, పదోన్నతులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేసిందన్నారు. అదే విధంగా 2024 డి ఎస్ సి ద్వారా నూతన ఉపాధ్యాయుల నియామకం చేసిందన్నారు. 317 జి ఓ పై కేబినెట్ సబ్ కమిటీ వేసి వెంటనే బాధితులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గండు కృష్ణ మూర్తి, రామగుండం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్




కుమార్, రఘుబాబు అంతర్గాం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కందుల సతీష్ కుమార్, జనార్దన్ రావు, రాష్ట్ర నాయకులు వెంకట లక్ష్మి,రామ లక్ష్మి, అంజన్ కుమార్, రామన్న, రఘు,శంకరయ్య, సూర్యనారాయణ, రమేష్,దీటి శ్రీనివాస్, రాచెర్ల శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, తిరుపతి, నాగరాజు, కిష్టయ్య సృజన తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### - నవాబుపేట్ ఎస్సై కే.అరుణ్ కుమార్




వికారాబాద్ జనవరి 08(ప్రజాకలం ప్రతినిధి ): సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కే. అరుణ్ కుమార్ అన్నారు.నవాబుపేట మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం ఎస్సై కే.అరుణ్ కుమార్ సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉంటూనే, డయల్-100పై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసుల సాయం పొందాల్సి వస్తే, వెంటనే డయల్-100కు కాల్ చేయాలని చెప్పారు. మండల కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు,సీసీ కెమెరాల ఉపయోగాలు,రైతు లు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళీధర్, పిఎస్ఐ శ్వేత, జమిందార్ నరసింహారెడ్డి, పోలీస్ సిబ్బంది, ఎంఈఓ అబ్దుల్ రహేమాన్, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాహన దారులకు హెల్మెట్ పై అవగాహన సదస్సు

### - అమ్మ జన్మనిస్తే -హెల్మెట్ పునర్జన్మనిస్తుంది - సంగం వెంకట పుల్లయ్య..మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్

భద్రాచలం జనవరి 08 :రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగం చేస్తే ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవడం సాధ్యమవుతుందని రవాణా శాఖ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య సూచించారు. ద్విచక్ర వాహనదారులలో హెల్మెట్ పై అవగాహన కల్పించేందుకు భద్రాచలం ఆర్ టి ఏ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆర్ టీ ఏ కార్యాలయం ముందు వాహనదారులను ఆపి హెల్మెట్ వినియోగం మరియు దాని ప్రాముఖ్యత గురించి వివరించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై అధ్యయనం చేస్తే, అన్ని వాహనాల్లో ప్రయాణించేవారిలో 35% మంది ద్విచక్ర వాహనదారులుగా ఉండడం గమనార్హం. ప్రమాద సమయంలో తలకు హెల్మెట్ ఉండటం వల్ల తలకు గాయాలు కాకుండా ప్రాణాలు కాపాడుకోవడం సాధ్యమవుతుందని వెంకట పుల్లయ్య వివరించారు.




హెల్మెట్ వినియోగానికి సంబంధించిన ముఖ్య సూచనలు:

1. క్వాలిటీ హెల్మెట్: నాణ్యమైన హెల్మెట్ ను ఉపయోగించాలి.
2. సురక్షిత బెల్ట్: మెడ వద్ద స్ట్రాప్ (బెల్ట్) గట్టిగా వేసుకోవాలి.
3. విఆర్ఎస్: ప్రయాణించే ప్రతిసారి హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలి.రహదారులపై ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించి, హెల్మెట్ ధరించడం ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు విశేషంగా పాల్గొని అవగాహన పెంచుకున్నారు.

# ఎస్ న్యూస్ సీఈఓ శ్రీనివాస్ కు అస్వస్థత

### - పరామర్శించిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



తల్లాడ జనవరి 8 (ప్రజా కలం న్యూస్.): ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో నిత్యం ప్రజా సమస్యలపై తన గళం విప్పి ప్రజల పక్షాన పోరాడే ఎస్ న్యూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఇస్నపల్లి శ్రీనివాసరావు మూడు రోజుల క్రితం హార్ట్ స్ట్రోక్ బారినపడి ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స తీసుకుంటూ ఉన్నారు.విషయం తెలుసుకున్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ఖమ్మం హాస్పటల్ కు ఆయన సహచరులతో వెళ్లి శ్రీనివాస్ ను పరామర్శించారు,దాదాపు రోజంతా ఆయన శ్రీనివాస్ తోనే ఉండి పరిచర్యలు చేశారు.అనారోగ్యం కలగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు అధైర్య పడవద్దని సమస్యలు రావడం సాధారణమే, అయినా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.శ్రీనివాస్ ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు త్వరగా కోలుకునేందుకు తగు వైద్య సహకారం అందించాలని వైద్యులను ఆయన కోరారు.ప్రజా సమస్యల తీర్చడమే కాదు,వ్యక్తిగత జాగ్రత్తలు కూడా అవసరమేనని ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ కు తెలియజేశారు. అంతేకాకుండా శీఘ్రమే కోలుకొని మళ్ళీ ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై మీ వాణీ వినిపించాలని అట్టి కృప దేవుడు మీకు సమృద్ధిగా అనుగ్రహించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు, అదేవిధంగా తల్లాడ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి దుగ్గి దేవర వెంకటలాల్ శ్రీనివాస్ ను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు..

# కాకతీయ మహిళ జూనియర్ కాలేజీలో షీ టిమ్ అవగాహన సదస్సు..

హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ కాకతీయ మహిళ జూనియర్ కాలేజీ విద్యార్థులకు నేరాలు,అఘాయిత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించి షీ టీమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుజాత..మాట్లాడుతూ నేరాలు,అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సీఐ కే సుజాత అన్నారు. కాకతీయ మహిళ జూనియర్ కాలేజీ లో దాదాపు 300 మంది విద్యార్థులకు సైబర్ నేరాలు,మహిళలపై అత్యాచారాలు,విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన విద్యార్థులు ఈవ్ టీజింగ్ మరియు %u% -సేఫ్ అప్ పై అవగాహన పెంచుకోవాలని అన్నారు.ముఖ్యంగా అమ్మాయిలు ఫేస్ బుక్,ఇన్ స్టా గ్రామ్,సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటోలు,వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని,సైబర్ నేరాలపై,%u% -సేఫ్ అప్ పై అవగాహన కలిగి ఉండాలని సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి పిర్యాదు చేయాలని అన్నోన్ నెంబర్స్ నుండి మహిళలకు ఎవరి నుండైన ఇబ్బందులుకు గురైనప్పుడు,ఎవరైనా మహిళలపై అనుచితంగా,అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ వారికి సమాచారం ఇవ్వాలని,మా



షీ టీమ్ మొబైల్ నంబర్స్ సి. పి. వాట్సాప్ నంబర్ 8712685257,సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142,ఎస్. ఐ. వాట్సాప్ నెంబర్ 8712685270 కి పిర్యాదు చేసిన వివరాలను గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్య తీసుకుంటామని అన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురైనప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పంచుకోవాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించవచ్చని సిఐ అన్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ మహిళా జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ బి సంజీవయ్య,అనూష,ప్రవళిక, జ్యోతి,సబితా,షీ టీమ్ ఎస్.ఐ.కంచి.విద్యాసాగర్,హెడ్ కానిస్టేబుల్ బి.సూర్యనారాయణ,ఉమెన్ కానిస్టేబుల్ సువార్త తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలి

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి గురుకులంలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.వరంగల్ అబ్బని కుంట యాకుబ్ పురలోనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ను బుధవారం తనిఖీ చేశారు.పాఠశాల గదులు,పరిసర ప్రాంతాలు,వంటగదులను,విరిగిన కిటికీలను పరిశీలించి అక్కడి అపరిశుభ్రమైన వాతావరణం చూసి అసహనం వ్యక్తం చేశారు.పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు రాంమోహన్ ను ఆదేశించారు.డైనింగ్ హాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి అను నిత్యం పర్యవేక్షించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పాఠశాల ఆవరణలో డ్రైనేజీ మరమ్మతులు,తాళం వేసి ఉన్న మరుగుదొడ్లను వినియోగంలోకి



తీసుకురావాలన్నారు. అనంతరం విద్యార్దులతో మాట్లాడి వారికి ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని మెనూ ప్రకారం అందుతుందా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.పదో తరగతి విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై స్ఫూర్తి పాఠాలు బోధించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా కిట్లతో పాటు డిక్షనరీస్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ పుష్పలత,ట్రైబల్ వెల్ఫేర్ డెవలప్మెంట్ అధికారి సౌజన్య, వైస్ ప్రిన్సిపాల్ మధు,తదితరులు స్కూల్ యాజమాన్యం ఉన్నారు.

భూ సేకరణ ఆర్ అండ్ ఆర్ ప్రక్రియను

# వేగవంతం చేయాలి


**- జెన్కో సిఎండి కి వినతిపత్రం అందజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



పెద్దపల్లి,జనవరి 08:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

హైదరాబాద్ లోని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో విద్యుత్ శాఖ ముఖ్య కార్యదర్శి, జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియాను బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనతరం ఆయన మాట్లాడుతూ టీజీ జెన్కో ద్వారా తాడిచెర్ల -1 కోల్ బ్లాక్ ఓపెన్ కాస్ట్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యలు తాడిచెర్ల డేంజర్ జోన్ భూ సేకరణ,ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సమస్యలను త్వరగా పరిష్కరించాలని జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా కు అందజేసిన వినతిపత్రంలో కోరినట్లు పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి వెంట మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్ రావు,మాజీ ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి,అర్ని సత్యనారాయణ,రామిడి గట్టయ్య,రాగం సతీష్ తదితరులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ



మధిర జనవరి 8 (ప్రజా కలం న్యూస్) మధిర మండలం దేశినేనిపాలెం గ్రామం లో రెండు లక్షల విలువ చేస్తే బిఆర్ఎస్ పార్టీ బీమా చెక్కును ప్రమాదం లో మరణించిన భూక్య దేశ నాయక్ భార్య నాగవేణి కి అందజేసిన మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు మండల టౌన్ పార్టీ సెక్రటరీలు బొగ్గుల భాస్కర్ రెడ్డి అరిగే శ్రీనివాసరావు మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు చావా వేణు బాబు గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ మందడపు మోహన్ రావు మాజీ ఎంపీటీసీ పరిటాల పూర్ణచంద్రరావు బొద్దుకోల్ల సురేష్ మందడపు తిరుపతిరావు నంద్రు తిమోతి ఉ మామహేశ్వర్ రెడ్డి కోటేశ్వరరావు ఆళ్ల నాగబాబు చిదిరాల రాంబాబు లంకెమల్ల నాగేశ్వరరావు బత్తుల శ్రీను అబ్దుల్ ఖురేషి దిల్ మొదలగు వారు పాల్గొన్నారు

## రూ.1.89 కోట్ల గంజాయి కాల్చివేత



మధిర జనవరి (ప్రజాకలం న్యూస్) ఖమ్మం జిల్లాలోని మూడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 71 కేసుల్లో పట్టుబ డిన 757 కేజీల గంజాయిని బుధవారం కాల్చివేశారు. కాల్చివేసిన గంజా యి విలువ రూ.1.89 కోట్లు ఉ ంటుందాని అంచనావేశారు. ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి అదేశాల మేరకు ఖమ్మం 2, వైరా, సింగరేణి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు నాగేందార్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డిలతోపాటు అసిస్టేంట్ కమిషనర్ జి . గణేష్‌లు ఈ కాల్చివేత కార్యక్రమంలో పాల్గోన్నారు.ఈ గంజాయిని ఖమ్మం జి ల్లా గోపాల్ పేట గ్రామం, తల్లాడ మండలంలోని ఉన్న ఏ డబ్ల్యు ఎం కన్సటింగ్ లిమిటేడ్‌లో కాల్చివేశారు.

## చింతనెక్కొండ హైస్కూల్ ను సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్

జనవరి 08, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి)

పర్వతగిరి మండలం చింత నెక్కొండ గ్రామంలోని హైస్కూల్ హెడ్మాస్టర్ తో కలిసి పరిశుద్ధ పనులు, పిల్లలకు తాగునీరు ప్రజా ప్రభుత్వ స్కూల్లో పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం లో పాఠశాలలో మెనూ లిస్ట ప్రకారం విద్యార్థులకు నాణ్యతమైన కూరగాయలతో కూడిన భోజనం అందించాలని శ్రీనివాస్ నాయక్ అన్నారు. శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు స్కూల్లో చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ వహించి విద్యార్థులకు నాణ్యతమైన విద్య, భోజన వసతి కల్పించే విధంగా పని చేస్తున్నారని, ప్రతి స్కూల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, అదనపు గదులు నిర్మించడం జరుగుతుందని గత ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో నాణ్యతమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, గత ప్రభుత్వంలో పేద విద్యార్థు లను పట్టించుకోలేదని ప్రజా ప్రభుత్వంలో విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, బుక్స్ గాని వారికి కావలిసిన అన్ని రకాల సౌకర్యాలు సమయానికి కల్పిస్తున్నామని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఓరిగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చెవులపల్లి చలపతిరావు, డైరెక్టర్ బిక్షపతి, వంగ సైదులు, గొర్ల మల్లయ్య, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి..

**- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**



హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి

ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.వార్షిక తనీఖీల్లో భాగంగా నర్సంపేట ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనీఖీ చేసారు. తనీఖీ భాగంగా ఏసిపి కార్యాలయంకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు.సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు,ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు.పాటు,గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు,దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎన్స్టీ,ఎస్సీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు.ఈ సందర్భంగా నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు,బ్యాంకులు,ఇతర ప్రధాన కూడళ్ళల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చోరవ చూపించాలని, నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే చర్యలకు పాల్పడే వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు,ముందస్తు సమాచార సేకరణ అవరమని,క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు.

ఈ తనీఖీలో ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్ ఈ.ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసిపి కిరణ్ కుమార్,నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి,నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి రమణ, చంద్రమోహన్,ఎన్.ఐ లు అరుణ్ కుమార్,రవి,మహేందర్,గోవర్ధన్, రాజేష్ రెడ్డి,రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**జనవరి 13 నుంచి జరిగే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు**

# సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం..



హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి

జనవరి 13 నుంచి జరిగే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, దేవాదాయశాఖ తరఫున ఆహ్వాన పత్రికను అందించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో,సిబ్బంది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి,శేష వస్త్రాలతో సత్కరించి, ఆలయ అర్చకులు సీఎం రేవంత్ రెడ్డి వేదాశీర్వచనం అందించారు. జానపదుల జాతరగా ఖ్యాతికెక్కిన ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాల వైభవాన్ని,దేవాలయ చారిత్రక నేపథ్యాన్ని,ఆలయ ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది,అర్చకులు సీఎం రేవంత్ రెడ్డి కి వివరించారు. ..అంతకుముందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు,అర్చకులు హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ లో మంత్రి కొండా సురేఖ నివాసంలో కలిసి మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.ఆలయ సిబ్బంది మంత్రి మల్లికార్జున స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి,శాలువాతో సత్కరించారు. అర్చకులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం జాతర ఏర్పాట్ల పై ఆలయ ఈవో మంత్రి సురేఖ వివరించి జనవరి 13 నుంచి ఉగాది పర్వదినం వరకు వైభవోపేతంగా నిర్వహించే మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ,పోలీస్, విద్యుత్,పంచాయతీ రాజ్,ఆర్ అండ్ బి,అగ్నిమాపక,ఆర్టీసి తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు.భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఈవోను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏఈవో కిరణ్ కుమార్, ప్రధానార్చకులు రవీందర్ శర్మ, అర్చకులు నరేష్ శర్మ, భాను ప్రసాద్, శ్రీనివాస్,కిసాన్ సెల్ అధ్యక్షులు పింగిలి వెంకట్రావు నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై అన్ని వర్గాల అసంతృప్తి..

**మాజీ చీఫ్ విప్,బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం సంకాంత్రి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో పతంగులు, బెలూన్లు ఎగరవేసి కార్యక్రమాలను నిర్వహించి గులాబీ శ్రేణుల్లో వినూత్న శైలిని కనబరిచారు.మహిళలు ముగ్గులు వేశారు.ముగ్గులతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలేవని,అమలు ఎప్పుడని ప్రశ్నించారు.తులం బంగారం, స్కూటీలు,2500 ఎప్పుడిస్తారని ముగ్గులు వేసి మరీ ప్రశ్నించారు. రైతుల రైతుబంధు, రుణమాఫీపై కాంగ్రెస్ దోకాను ఎండగట్టారనీ యువత మా ఉద్యోగాలేవని నిరసన తెలిపారు.అనంతరం ..విజేతలకు బహుమతుల ప్రదానం ముగ్గుల పోటీలో పాల్గొన్న అందరికీ మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. విజేతలకు అభినందనలు తెలిపారు.కాగా పోటీలో 4వ డివిజన్‌కి చెందిన ఎం కల్పన మొదటి బహుమతి గెలుచుకు న్నారు.రెండో,మూడో స్థానాల్లో 49వ డివిజన్‌కు చెందిన పర్ణిక,54వ డివిజన్‌కు చెందిన మానస నిలిచారు.కాగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్, కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,ముఖ్య నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## డిసిసిబి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి కొండ సురేఖ

హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి

హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ మంత్రి కొండా సురేఖ నివాసంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్),వరంగల్ డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు నూతన సంవత్సరం సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిసిసిబి,టెస్కాబ్ డైరీ, క్యాలెండర్ లను మంత్రి సురేఖ తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

టి ఎస్ ఆర్ టి సి బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో

## పాల్గొన్న మాటూరు ఉపాధ్యాయ బృందం




0మధిర జనవరి 8( ప్రజా కలం న్యూస్) మధిర డిపో మేనేజర్ డి శంకర్ రావు ఆధ్వర్యంలో మధిర డిపో నందు ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరంలో మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు సంక్రాంతి శ్రీనివాసరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, ఎం సత్య వర ప్రసాద్ పాల్గొని రక్తదానం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల సమయంలోనే కాక అదనపు సమయంలో కూడా చక్కని విద్యను అందిస్తూ సామాజిక సేవలో కూడా ముందుంటూ రక్తదానం చేసి, అవకాశమున్న సెలవును కూడా వినియోగించుకోకుండా పాఠశాల విధులకు హాజరై యువతకి ఆదర్శప్రాయంగా నిలిచిన మాటూరు ఉపాధ్యాయులను పలువురు పెద్దలు, గ్రామస్తులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

**సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు**

# అవగాహన కలిగి ఉండాలి..

**- సుబేదారి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి**



హనుమకొండ జనవరి 8 ప్రజా కలం ప్రతినిధి సైబర్ నేరాల పట్ల ప్రజలు,విద్యార్థులు యువత, పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సుబేదారి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం సుబేదారి పోలీస్ స్టేషన్ హంటర్ రోడ్ లోని %ు+ూౙ=ూ% జూనియర్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి గారు ...అవగాహన కల్పించారు,ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు... విద్యార్థినిలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదివి కన్న తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని సూచించారు... ఈ కార్యక్రమంలో %ు+ూౙ=ూ% జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్, పోలీస్ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఐ. ప్రకాష్



జనవరి 08, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) వరంగల్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఐ. ప్రకాష్. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పర్వతగిరి లో పర్యటించి పలు రికార్డ్స్, వ్యాక్సిన్ స్టోరేజ్ ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలును రోళ్లకల్, పర్వతగిరి సబ్ సెంటర్ లలో తనిఖీ చేసి పరిశీలించి తగు సూచనలు చేశారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయించాలని, అందువల్ల వారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాక్సిన్ మేనేజర్ రవీందర్, హెచ్ఈవో విద్యాసాగర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఉదయ్ రాజ్, డాక్టర్ మౌనిక, ఫార్మసిస్ట్ రాజేందర్, ఆరోగ్య పర్యవేక్షకురాలు వసంత, ఏఎన్ఎం, ఏఎస్హెచ్ఏ సిబ్బంది లు పాల్గొన్నారు.

## కళాశాలలు, పాఠశాలల లో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సులు నిర్వహించాలి

**- ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్**

పాలేరు జనవరి 08 (ప్రజా కలం న్యూస్) పాలేరు నియోజకవర్గం,ఖమ్మం రూరల్ మండల కేంద్రం లో కళాశాలలు మరియు పాఠశాలల లో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సులు నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరిన భూక్యా సురేష్ నాయక్.ట్రాఫిక్ నిబంధనలు మరియు నియమాలను విద్యార్థిని విద్యార్థులకు బోధించాలి అని కోరారు.భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ జీబ్రా క్రాసింగ్ వద్ద నే రోడ్డు దాటాలని,బస్సు ఆగినప్పుడు మాత్రమే ఎక్కడం దిగడం చేయాలని విద్యార్థులకు వివరించాలి అని ఉపాధ్యాయులను కోరుతున్నామని అన్నారు.తగిన వయస్సు లేకుండా,లైసెన్సు లేకుండా,చరవాని లో మాట్లాడుతూ,మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితే జీవితాలు కోల్పోవాల్సి వస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు బోధించాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.



# మొదలైన మోడీ గేమ్...



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ లో నరేంద్ర మోదీ గేమ్ మొదలయినట్లే కనిపిస్తుంది. నరేంద్ర మోదీని ఆషామాషీగా అనుకోవడానికి వీలులేదు. ఆయన దూర దృష్టితో ఆలోచించి ఏ రాజకీయ నిర్ణయమైనా ఉంటుంది. అంతే తప్ప తాత్కాలికంగా ఎటువంటి డెసిషన్లు ఉండవు. అదే సమయంలో మనతో మోదీ అనుకూలంగా ఉన్నారనుకోవడం కూడా అంతే తప్పు అవుతుంది. ఎందుకంటే తనకు ఇబ్బందిగా మారతారనుకున్న వారిని మోదీ కట్టడి చేయడానికే ఎక్కువ ప్రయత్నం చేస్తారన్నది దాదాపు దశాబ్దన్నర జాతీయ రాజకీయాలు చూసిన వారికి ఎవరికైనా ఇలాగే తెలుస్తుంది. మొన్న జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన స్థాయిలో సీట్లు రాలేదు. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఆధారపడాల్సి వచ్చింది. ఆయన పైకి ఇద్దరితో నవ్వుతూ కనిపించినప్పటికీ లోలోపల మాత్రం ఇద్దరినీ రాజకీయంగా కొంత అణిచివేసే ప్రయత్నం చేస్తారన్నది రాజకీయ వర్గాల్లో సాగుతున్న విశ్లే?షణలు బట్టి అర్థమవుతుంది. అందులోనూ చంద్రబాబు లాంటి సీనియర్ నేతను కంట్రోల్ చేయడం మోదీకి అవసరం అని మోదీ ఖచ్చితంగా భావిస్తారు. చంద్రబాబు నిజానికి మోదీ కంటే సీనియర్ నేత. రాజకీయాల్లో మోదీతో పా?టు ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. అయితే అనేకసార్లు బీజేపీతో పొత్తు పెట్టుకోవడం తెగదెంపులు చేసుకోవడం ఆయనకు అలవాటు. నితీష్ కుమార్ కూడా అంతే. అందుకే ఇద్దరు సీనియర్ నేతలను మోదీ నమ్మే అవకాశమే లేదు. అందుకే జమిలి ఎన్నికలకు వెళ్లినా వీరిద్దరి విషయంలో ఒకింత జాగ్రత్త పడతారంటున్నారు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లలో ఒకింత ఇద్దరు నేతల గ్రిప్ ను తగ్గించేందుకు మోదీ ప్రయత్నిస్తారన్నది తెలుగుదేశం పార్టీ నేతలు సయితం అనుమానిస్తున్నారు. తనను శాసించే పరిస్థితిని మోదీ తెచ్చుకోరు. తన చేయి పైన ఉండాలని, తనను ఒకరు యాచించాలి తప్ప డిమాండ్ చేయడం మాత్రం ఆయన సహించలేరన్నది మోదీ నైజం తెలిసిన వారు ఎవరైనా ఒప్పుకునే విషయం. అందుకే ఈ ఇద్దరు సీనియర్ నేతలైన నితీష్ కుమార్, చంద్రబాబుల విషయంలో మోదీ ఇప్పటికే స్కెచ్ వేసి ఉంటారన్నది భావిస్తున్నారు. వారిని రాజకీయంగా కొంత బలహీనం చేయగలిగితేనే పది కాలాల పాటు పాలన సాగించవచ్చున్న ఆలోచన సహజంగానే మోదీలో ఉంటుందని చెబుతున్నారు. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ఆంధ్రప్రదేశ్ లో హైలెట్ చేయాలని మోదీ భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ కొంతకాలం ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చిన వెంటనే కాకినాడ పోర్టు పైన పడటం కూడా ఒకింత ఢిల్లీ వ్యూహమేనన్న వారు కూడా లేకపోలేదు. అయితే అందులో నిజమెంత? అన్నది పక్కన పెడితే.. చంద్రబాబు గతంలో మాదిరిగా మోదీని డిమాండ్ చేయలేరు. ఎందుకంటే ఏపీలో పవన్ అవసరం చంద్రబాబుకు ఉంది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మరోసారి పవన్ తో కలసి ప్రయాణం చేస్తేనే అధికారం దక్కుతుంది. ఆ వీక్ నెస్ తోనే పవన్ ను మోదీ మంచి చేసుకుంటున్నారు. వీలయినప్పుడల్లా పవన్ ను పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. పవన్ కల్యాణ్ కు ఢిల్లీ స్థాయిలో ఒక రోడ్ మ్యాప్ ను కూడా రూపొందించే అవకాశాలున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి పవన్ కల్యాణ్ అత్యధిక స్థానాలను కోరే ఛాన్స్ తో పాటు సీఎం సీటు షేరింగ్ విషయంపై కూడా ఒప్పందం చేసుకోవాలన్న ప్రతిపాదన తీసుకు వచ్చినా ఆశ్చర్యం లేదన్నది రాజకీయవర్గాల అంచనాగా వినిపిస్తుంది. చంద్రబాబు రాజకీయ చాణక్యుడు అయితే.. మోదీ అంతకు మించి. చంద్రబాబు భయం కూడా అదే. మోదీని వదిలి పవన్ బయటకు రారు. అలా ఫిక్స్ చేయడంలో నరేంద్ర మోదీ ఇప్పటికే సక్సెస్ అయినట్లు ఏపీ రాజకీయాలు పరిశీలించిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది. మొత్తం మీద దక్షిణాదిలో పట్టు పెంచుకోవాలంటే ఏపీలో గ్రిప్ సంపాదించాలన్న మోదీ ఆలోచనతో పవన్ కు రానున్న కాలంలో మరింత ప్రయారిటీ ఇస్తారన్న అంచనాలు వినపడుతున్నాయి. రేపు ఎనిమిదోతేదీన విశాఖ పర్యటనలో కూడా మోదీ పవన్ కు ప్రాధాన్యత ఇచ్చే అవకాశాలున్నాయిఅందుకేచంద్రబాబు నాయుడు పెద్దగా రాష్ట్ర ప్రయోజనాల విషయంలో డిమాండ్ చేయలేని పరిస్థితి ఉంది. కూటమితోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో ఉన్న చంద్రబాబు ఈసారి మాత్రం పవన్, మోదీలను దూరం చేసుకునే ఆలోచన చేయరు. రాజధాని అమరావతి నిధుల విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు ఇవ్వలేదు. కేవలం ప్రపంచ బ్యాంకు రుణం ఇచ్చేందుకు మాత్రమే సహకారం అందించింది. అదే సమయంలో జగన్ విషయంలోనూ ఒకింత మోదీ సాఫ్ట్ కార్నర్ లో ఉన్నారని హస్తిన వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబును కొంత కట్టడి చేయాలంటే జగన్ ను ఇబ్బంది పెట్టకూడదన్న ఆలోచనలో ఢిల్లీ పెద్దలు ఉన్నట్లు జోరుగా ప్రచారం జరుగుతుంది. అదే జగన్ ధైర్యం అని కూడా అంటున్నారు. ఇటీవల అమిత్ షాతో విజయసాయిరెడ్డి సమావేశం కూడా అందులో భాగమేనంటున్నారు. అలాగే జగన్ కేసుల విషయంలో కూడా ఎటూ తేల్చుకుండా చూసి చంద్రబాబుకు చెక్ పెట్టడమే కమలం పెద్దల ఆలోచనగా ఉందన్న టాక్ కూడా బలంగా వినిపిస్తుంది. మొత్తం మీద కూటమి కలిసి ఉన్నప్పటికీ బలమైన నేతలను బలహీన పర్చే యత్నాలు మాత్రం ప్రారంభమయ్యాయనే అంటున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# విశాఖ రైల్వే జోన్.. ఒడిస్సా అభ్యంతరం

విశాఖపట్టణం : ఏపీలో కొత్తగా ఏర్పాటు కానున్న రైల్వే డివిజన్‌లో వాల్తేర్ డివిజన్ భాగం కానుంది. వాల్తేర్ రైల్వే డివిజన్‌ను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ నుంచి వేరు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం ఒడిశాపై తీవ్ర ఆర్థిక పరిణామాలకు దారి తీస్తుందని ఒడిశాలో ప్రధాన ప్రతిపక్షమైన బీజేడీ ఆందోళన వ్యక్తం చేసింది. వాల్తేర్ డివిజన్ విశాఖ కేంద్రంగా ఏర్పాటయ్యే జోన్‌లో కలిపే అంశంపై బీజేపీ ప్రభుత్వం మౌనం వహించడాన్ని ఆ పార్టీ ప్రశ్నించింది. రాయగడలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటును బీజేడీ స్వాగతించింది. రాయగడలో కొత్త రైల్వే డివిజన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం శంకుస్థాపన చేశారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే నుంచి ఆదాయాన్ని ఆర్జించే భాగమైన వాల్తేరు డివిజన్ ను విడ దీయడం కేవలం ఆంధ్రప్రదేశ్ ను ప్రసన్నం చేసుకోవడమే లక్ష్యమని బీజేడీ నేత భ్రుగు బక్షిపాత్ర ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఈసీవోఆర్ పరిధిలో అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే డివిజన్లలో వాల్తేరు రైల్వే డివిజన్ ఒకటని పేర్కొన్నారు. డివిజన్ ను విభజించి ఈసీఓఆర్ కు కీలకమైన ఆదాయాన్ని ఆర్జించే భాగాన్ని దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు బదలాయించాలన్న నిర్ణయం ఆంధ్రప్రదేశ్ ను, ముఖ్యంగా దాని రాజకీయ నాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునే ప్రయత్నం మాత్రమేనని బక్షిపాత్ర విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద సరుకు రవాణా ఆదాయం ఆర్జిస్తున్న కొత్తవలస–కిరండూల్ (కేకే) లైన్ సహా 1,052 కిలోమీటర్లకు పైగా రైలు మార్గాలను కవర్ చేసే వాల్తేరు డివిజన్ ఇకపై కొత్త జోన్‌లో భాగం కానుంది. వాల్తేరు డివిజన్‌లో 300 డీజిల్ లోకోమోటివ్‌లను ఉంచే సామర్థ్యంతో భారతీయ రైల్వేలో అతిపెద్ద డీజిల్ లోకో షెడ్ ఉందని, లోడింగ్ లో 75 మిలియన్ టన్నుల మార్కును దాటిన డివిజన్ గా, 2024 మార్చి 31 నాటికి రూ. 10,000 కోట్ల ఆదాయాన్ని దాటిన డివిజన్ గా గుర్తింపు ఉంది. వాల్తేరు జోన్ దేశంలోనే అత్యధిక ఆదాయాన్ని ఆర్జించే, సరుకు రవాణా విభాగాల్లో ఒకటిగా నిలిచిందని, రాష్ట్ర రైల్వే మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయడానికి ఒడిశా ప్రాంతాలైన జరికెలా, బండముండా, రూర్కెలా, ఝార్సుగుడా, బెల్పహాడ్, కియోంఝర్, మయూర్భంజ్, బాలాసోర్ జిల్లాలను ఈస్ట్ కోస్ట్ రైల్వేలకు బదిలీ చేయాలని బీజేడీ డిమాండ్ చేసింది. ఈ మార్పు ఒడిశా ప్రయోజనాలను కాపాడుతుందని, రాష్ట్ర ఆర్థిక అవకాశాలను మెరుగు పరుస్తుందని బీజేడీ భావిస్తోంది. రాష్ట్రంలో రైల్వే జోన్లను సమగ్రంగా సమీక్షించాలని డిమాండ్ చేస్తూ, ప్రస్తుతం ఆగ్నేయ రైల్వే పరిధిలో ఉన్న బాలాసోర్, మయూర్భంజ్ మరియు కియోంఝర్ వంటి జిల్లాలను కలిగి ఉన్న ఉత్తర ఒడిశాలో కొత్త డివిజన్ను సృష్టించాలని ఆ పార్టీ ప్రతిపాదించింది. ప్రస్తుతం చక్రధర్పూర్ డివిజన్లో భాగంగా ఉన్న ఝార్సుగూడ మరియు సుందర్గఢ్లను కలుపుతూ కొత్త రూర్కెలా డివిజన్ను ఏర్పాటు చేయాలని పార్టీ ప్రతిపాదించింది. ఈ చర్యలు ఒడిశాలో మెరుగైన పరిపాలనకు, మెరుగైన రైల్వే సేవలకు దోహదం చేస్తాయని బీజేడీ నేతలు తెలిపారు.

వాల్తేరు డివిజన్ ఈసీవోఆర్ నుంచి విడిపోయినప్పుడు బీజేపీ ఎంపీలు మౌనం వహించారని మాజీ ఎంపీ ప్రదీప్ మాఝీ విమర్శించారు. ఒడిశాను ప్రభావితం చేసే కీలక అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వహిస్తోందని ఆరోపించారు. ఒడిశాలోని మల్కన్ గిరి ప్రాంతంపై ప్రతికూల పరిణామాలు ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లోని వివాదాస్పద పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,000 కోట్లు కేటాయించాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, బీహార్ లలో రాజకీయ మిత్రపక్షాల ప్రయోజనాలకు బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న ధోరణిపై బిజెడి అభ్యంతరం చెబుతోంది. 20 మంది లోక్ సభ ఎంపిలతో బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి దోహదపడిన ఒడిశాను పక్కన పెట్టడాన్ని బీజేడీ నేతలు తప్పు పడుతున్నారు

# జెండా మోసేదెవరు..

ఒంగోలు : బాపట్ల జిల్లాలోని పర్చూరు నియోజకవర్గంలో వైసీపీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. మొన్నటి ఎన్నికల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన ఎన్ఆర్ఐ యడం బాలాజీ నియోజకవర్గంలో లేకుండా అడ్రస్ లేకుండా పొయ్యారు. ఎన్నకల ఫలితాలు వెలువడగానే ఫ్లైట్ ఎక్కేసిన ఆయన అమెరికాలో సొంత వ్యాపారాలు చూసుకుంటూ పార్టీ వ్యవహారాలను పట్టించుకోవడమే మానేశారంట. దాంతో పర్చూరు నియోజకవర్గంలో వైసిపి జెండా మోసే నాయకుడు కరువయ్యాడు. పర్చూరుకు కొత్త ఇన్జార్జిని నియమించాలనీ వైసిపి అధిష్టానం చూస్తుందట. ఇప్పటికే పార్టీ ఆవిర్భావం నుంచి నలుగురు ఇన్‌ఛార్జులను మార్చిన వైసీపీ ఈ సారి లోకల్ వ్యక్తులనే నియమించాలని చూస్తుందట. మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కుమారుడు గాదె మధుసూదన్ రెడ్డిని నియమించాలన్న ఆలోచనలో వైసీపీ అధ్యక్షుడు జగన్ ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇటీవల పులివెందులకు వచ్చిన జగన్ ప్రస్తుత ఇన్చార్చ్‌గా ఉన్న యడం బాలాజీకి కొత్త వారికి బాధ్యతలు అప్పగిస్తునట్లు సమాచారం ఇచ్చారట. గాదే మధుసూదన్ రెడ్డి సొంత ఊరు పర్చూరు నియోజకవర్గంలోని ఇంకొల్లు మండల పరిధిలోకి వస్తుంది .. ఇటు మాజి మంత్రి గాదే వెంకటరెడ్డి పలు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన అనుభవంతో పాటు ఆ కుటుంబానికి నియోజకవర్గంలో సొంత క్యాడర్ కూడా ఉంది.. దాంతో పర్చూరు వైసీపీ బాధ్యతలను గాదే కుటుంబానికి అప్పగించాలని జగన్ ఆలోచిస్తున్నారంట. వైసిపి పార్టీ ఏర్పడినప్పటి నుంచి ఇంతవరకు పర్చూరు నియోజకవర్గంలో బోణి కొట్టలేదు. వరుస ఓటములతో నియోజకవర్గంలో వైసీపీ బలహీనంగా మారిపోయింది. పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు జరిగిన ఎన్నికలో టీడీపీ ఏడు సార్లు విజయం సాధించగా కాంగ్రెస్ నాలుగు సార్లు విజయం సాధించింది. వైసీపీ ఆవిర్భావం తర్వాత ఇప్పటివరకు నియోజకవర్గంలో టీడీపీ జెండానే ఎగురుతుంది. ఎన్నికల సమయంలో నియోజకవర్గంలో విజయం సాధించేందుకు అభ్యర్థులను మార్చి మార్చి ప్రయోగించినా వైసీపీ విజయం సాధించలేకపోయింది. నియోజకవర్గంలో వరుసగా మూడుసార్లు పోటీ చేసిన వైసీపీ ప్రతిసారి ప్రయోగాలతో కొత్తవారిని బరిలోకి దింపినా విజయం సాధించలేకపోయింది. ఎన్నికల సమయంలో వచ్చిన కొత్త నేతను స్థానిక క్యాడర్ వ్యతిరేకించడంతో పాటు సదరు అభ్యర్థికి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను అవగాహన చేసుకునేందుకు సమయం సరిపోయేది. అందుకే నియోజకవర్గంలో ఒక్కసారి కూడా వైసీపీ విజయం సాధించలేకపోయిందన్న అభిప్రాయం ఉంది. ప్రధానంగా నియోజకవర్గంలో బలమైన నేతగా ముద్రపడ్డ టీడీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును వైసీపీ ఎదుర్కోలేకపోయింది. 2014 ఎన్నికల నుంచి మొన్నటి ఎన్నికల దాకా హ్యాట్రిక్ విజయాలతో పర్చూరులో తిరుగులేని నేతగా ఎదిగారు ఏలూరి సాంబశివరావు. 2014 ఎన్నికల్లో తొలిసారి విజయం సాధించిన ఏలూరి సాంబశివరావు ఆ తరువాత సొంత ఇమేజ్ ను పెంచుకుంటూ వచ్చారు. 2019 ఎన్నికల్లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రమంతా ఫ్యాన్ పార్టీ హవా నడిచిన నియోజకవర్గంలో ఏలూరు సాంబశివరావు గెలుపును అడ్డుకోలేకపోయింది. ఆ ఎన్నికల్లో నియోజకవర్గంలో సీనియర్ రాజకీయ నేత దగ్గుబాటి వెంకటేశ్వరరావు పై సాంబశివరావు గెలుపొందారు. 2024 ఎన్నికల్లో మూడోసారి కూటమి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన సాంబశివరావు వైసీపీ అభ్యర్థి ఎన్నారై యడం బాలాజీ పై 24 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. మెత్తానికి వైసిపి రా?ష్ట్రంలో భారి ఓటమి అనంతరం పార్టీకి రిపేర్లు చేసుకునే పనిలో పడింది. పర్చూరు బాధ్యతాలు గాదే మధుసూధన్‌రెడ్డికి పగ్గాలు అప్పగించాలని.. అప్పుడే పార్టీ కాస్త అయినా గాడిలో పడే అవకాశముందని నియోజకవర్గ వైసీపీ శ్రేణులు. ఎన్నికల ముందు ఎవరో ఒకరు రావడం.. ఓడిపోగానే కనపడకుండా పోతుండటంతో కార్యకర్తల్లో నైరాశ్యం నెలకొంటోంది. ఇప్పటికే పర్చూరు వైసిపి ఇన్చార్జులను నలుగురిని మార్చింది. ఇప్పుడు మళ్లీ మారిస్తే గాదే మధుసూదన్ రెడ్డి అయిదో కృష్ణుడవుతారు. మరి చూడాలి లోకల్ అయిన మధు సూదన్ పర్చూరు బాధ్యతలు చెపడితే నియోజకవర్గంలో ఏ మాత్రం ప్రభావం చూపిస్తారో.

# గోదావరి జిల్లాల్లో బరులు సిద్ధం

రాజమండ్రి : రాష్ట్రంలో సంక్రాంతి పండగ అంటే ఫస్ట్ గుర్తొచ్చేది కోడి పందేలు. గతంలో కొన్ని ప్రాంతాలకే పరిమితం అయిన ఈ పందేల కల్చర్.. ఇప్పుడు చాలా జిల్లాలకు పాకింది. ఒకప్పుడు సరదాగా సాగిన కోడి పందేలు.. ఇప్పుడు మంచి బిజినెస్ అయ్యిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అందుకే చాలామంది కోళ్లను పెంచడం, వాటిని విక్రయించడం, బరులు నిర్వహించడం ద్వారా కోట్లాది రూపాయలు కూడబెడుతున్నారనే అభిప్రాయాలు ఉన్నాయి. నిర్వాహకులు కోళ్ల పందెం కట్టినందుకు కొంత, గెలిచిన వారి నుంచి కొంత వాటా తీసుకుంటారు. అంతేకాకుండా బరుల వద్ద సైకిల్, టూవీలర్ పార్కింగ్ నుంచి మద్యం, ఇతర దుకాణదారుల వరకు పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేస్తారు. దీంతో పందేల పేరుతో సామాన్యుల జేబులు గుల్ల చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అతి తక్కువ రోజుల్లో కోట్లు రూపాయలు కూడబెట్టుకునే అవకాశం ఉండటంతో.. వివిధ జిల్లాల్లో ఈ సంస్కృతి పెరుగుతోంది. పండగ సంప్రదాయం పేరుతో పందేలు నిర్వహిస్తుండటంతో.. ఆపేవారు ఉండరని నిర్వాహకులు భావిస్తున్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో ఇప్పటి నుంచే బరుల ఏర్పాట్లు ప్రారంభించారు. మరోవైపు కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కోడి పందేలను చూడటానికి, పందేలు కాయడానికి ఏపీలోని ఇతర జిల్లాలతో పాటు.. హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నుంచి సినీ నటులు, బడా వ్యాపారులు వస్తారు. కేవలం పండగ రోజుల్లోనే కోట్ల రూపాయలు చేతులు మారనున్నాయనే టాక్ ఉంది. ఈ ఏడాది.. 12 నుంచి 15 వరకు నాలుగు రోజులు కోడి పందేల నిర్వహించడానికి ఏర్పాట్లు చకాచకా చేస్తున్నారు. పంట పొలాలను చదును చేసి.. చుట్టూ కంచె వేస్తున్నారు. అక్కడే టెంట్లు ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల కోసం మట్టి రోడ్లు వేస్తున్నారు. కోడి పందేలకు వచ్చే వారి కోసం ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారు. బిర్యానీ, భోజన హోటళ్లు, బెల్ట్ షాపులు ఉండేలా చూసుకుంటున్నారు. వీటిని ఏర్పాటు చేసుకోవాలనుకునే వారి నుంచి కూడా నిర్వాహకులు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. గతంలో ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మాత్రమే పందేలు ఉండేవి. ఇప్పుడు ఇతర జిల్లాల్లోనూ పందేల నిర్వహణకు బరులు సిద్ధం చేస్తున్నారు. దీంతో పందెం కోళ్లకు బాగా డిమాండ్ పెరిగింది. కేవలం సంక్రాంతి కోసమే ప్రత్యేకంగా కోడి పుంజులను పెంచేవారు పెరిగారు. ఒక్కో పుంజు ధర రూ. 25 వేల నుంచి రూ. 2 లక్షల వరకు ఉందని పెంపకందారులు చెబుతున్నారు. కోడి పందేలపై గతంలో పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకునేవారు. భోగి పండగకు ముందు వరకు కోడి పందేల నిర్వహణకు వీలు లేదని పోలీసులు స్పష్టం చేశారు. కోళ్లకు కత్తులు కట్టేవారిని బైండోవర్లు చేశారు. కానీ.. కొందరు నేతలు, పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో.. పోలీసులు సైలెంట్ అయ్యారనే ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ఈసారి ఏపీలో సంక్రాంతి వేరే లెవల్ ఉంటుందనే టాక్ నడుస్తోంది.

# అన్నదాత సుఖీభవ పంపిణీకి ఏర్పాట్లు

గుంటూరు : రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ఏపీ ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయనుంది. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకంతో కలిపి ఈ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ స్కీమ్ అమలుకు సర్కార్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఏపీలో కూటమి ప్రభుత్వం...ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటి అమలు చేసేందుకు ప్రయత్నిస్తుంది. తాజాగా అన్నదాత సుఖీభవ పథకంపై ప్రభుత్వం అప్డేట్ ఇచ్చింది. కొత్త సంవత్సరంలో రైతులకు శుభవార్త చెప్పింది. రైతుల సంక్షేమానికి సంబంధించిన అన్నదాత సుఖీభవ పథకం అమలుపై ఇటీవల కేబినెట్ లో చర్చించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి మూడు విడతల్లో రూ. 6 వేలు ఇస్తుంది. పీఎం కిసాన్ నిధులతో కలిపి రూ. 20 వేలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పీఎం కిసాన్ నిధులు తరహాలో మూడు విడతలుగా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయాలని భావిస్తుంది. ఈ మేరకు కేంద్రం ఒక్కో విడతలో ఎంత మొత్తం నిధులు విడుదల చేస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం ఎంత విడుదల చేయాలని విషయాలపై చర్చిస్తుంది. త్వరలోనే అన్నదాత సుఖీభవ విధి విధానాలను ఖరారు చేసి పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలోనే విడుదల చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అర్హత ఉన్న ప్రతిరైతుకు ఏడాదికి రూ. 20వేలు అందిస్తామని కూటమి నేతలు చెబుతున్నారు. ఈ మేరకు ఇటీవల బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ పథకానికి రూ. 4,500 కోట్లను కేటాయించారు. అన్నదాత సుఖీభవ నిధులను ఈ ఏడాది మే నెలలో విడుదల చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఇటీవల నరసాపురంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ పథకంపై కీలక వ్యాఖ్యలు చేశారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మత్స్యకారులకు మే నెలలోనే రూ. 20 వేలు అందిస్తుందన్నారు. వైసీపీ హయాంలో రైతుభరోసా పేరిట రైతులకు పెట్టుబడి సాయం అందించేవారు. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పేరిట కేంద్రం ఏటా అందించే రూ. 6 వేలకు మరో రూ. 7,500 కలిపి ఏటా రూ. 13,500 అందించేవారు. ఎన్నికల హామీల్లో ఈ మొత్తాన్ని రూ. 20 వేలకు పెంచుతామని కూటమి పార్టీలు ప్రకటించాయి. కూటమి ప్రభుత్వం ఈ హామీ అమలుపై దృష్టి సారించింది. మూడు విడతల్లో రూ. 20 వేలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పేరిట పోర్టల్ ప్రారంభించింది. అన్నదాత సుఖీభవ పథకం కింద పీఎం కిసాన్ నిధులు రూ. 6 వేలకు మరో 14 వేలు కలిపి రూ. 20 వేలు అందించనున్నారు

# గంజాయిపై ఉక్కుపాదం

విశాఖపట్టణం : ఏపీలో గంజాయిపై ఉక్కుపాదం మోపుతున్నారు. గంజాయి తోట కనిపిస్తే కొట్టేయండి లేదా కాల్చేయండి అని ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లాసాగు చేస్తున్న 8 ఎకరాల గంజాయి తోటల్ని అధికారులు ధ్వంసం చేశారు. అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చుతామని పోలీసులు చెబుతున్నారు. ఎక్కడైనా గంజాయి సాగు చేస్తున్నట్లు కనిపించినా, గంజాయి అక్రమ రవాణా గురించి తెలిసినా, డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించినా వెంటనే 1972 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. నేరాల నియంత్రణకు డ్రోన్లు, టెక్నాలజీ వినియోగించాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ క్రమంలో పెదబయలు మండలంలోని కంతుర్లకు చేరుకున్న అధికారులు డ్రోన్ల సాయంతో గంజాయి సాగు చేస్తున్నట్లు గుర్తించారు. గంజాయి సాగు నివారించేందుకు ఏర్పాటు చేసిన ఈగల్ ఐజీ రవికృష్ణ, ఎస్పీ అమిత్ బర్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, అటవీశాఖ అధికారులు పాతపాడు గ్రామంలో 8 ఎకరాల్లో సాగవుతున్న గంజాయి (కానబిస్) తోటను ధ్వంసం చేశారు. జిల్లాలో కొన్ని రోజుల కిందట సైతం డ్రోన్ల ద్వారా పలుచోట్ల గంజాయి సాగు గుర్తించిన అధికారులు తోటల్ని ధ్వంసం చేశారు. ఇది అక్రమ సాగు నియంత్రణ కోసం చేపట్టిన ఆపరేషన్. ఈ ఆపరేషన్లో డ్రోన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సేవలు, o1 టూల్స్ ను ఉపయోగించి ఈ గంజా సాగులను గుర్తించి, వాటిని నాశనం చేయడంలో సహకరించాయని రవికృష్ణ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకూ మొత్తం 2,000 ఎకరాలను డ్రోన్ సర్వే బృందం పర్యవేక్షించింది. డ్రోన్ల ద్వారా గంజాయి సాగును గుర్తించి, గంజాయి తోటల్ని నాశనం చేయడం తమ లక్ష్యమన్నారు. అనంతరం వ్యక్తిగతంగా పాతపాడు గ్రామ ప్రజలతో సమావేశమై గంజాయి సాగువల్ల కలిగే దుష్ప్రరిణామాలు వివరించారు. వీటి కేసులలో ఇరుక్కుని జైలుకు వెళితే జీవితం నాశనం అవుతుందని వారికి నష్టాలపై అవగాహన కల్పించారు. గిరిజనులు చేసే గంజా సాగు వల్ల గ్రామంతో పాటు సమాజం భవిష్యత్తుకు ఏర్పడే హానిని ప్రస్తావించారు. గిరిజనులు, గ్రామస్తులు ఇక నుంచి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా ప్రతిజ్ఞ చేయించారు. వారికి ప్రత్యామ్నాయ పంటలను అందించడానికి పోలీసులు, రెవెన్యూ, అటవీశాఖలు సాయం చేస్తాయని హామీ ఇచ్చారు. ఈ ఏడాది పాతపాడులో కింగ్ బీన్స్, రాజ్మా, మిల్లెట్ వంటి ప్రత్యామ్నాయ పంటలను అందజేసినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు పోలీస్ విభాగం, స్థానిక గ్రామాలతో కలిసి మరింత శాశ్వతమైన, చట్టబద్ధమైన వ్యవసాయ పద్ధతుల వైపు మారేందుకు సహాయం చేస్తామన్నారు. మెరుగైన భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలని వారికి సూచించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా ఈగల్ ఐజీ రవి కృష్ణ, ఈగల్ ఎస్పీ నాగేశ్ బాబు, జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్, డీఎస్పీ ప్రమోద్, డీఈవో బ్రహ్మాజీరావు, ఫారెస్ట్ అధికారులు, జల్లా పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

# పేదలందరికి ఇళ్లు పేరుతో మోసం.. 3.50 కోట్లు దోపిడీ

## భూ సమస్యలు, సాగునీటి సమస్యలపై పలువురు వినతి

### అర్జీలు స్వీకరించిన మంత్రి నిమ్మల రామానాయుడు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

తాడేపల్లి : గత వైసీపీ ప్రభుత్వంలో నవరత్నాలు పేదలందరికి ఇళ్లు పేరుతో తెనాలి మండలం సంగంజాగర్లమూడిలో దేవస్థానం భూములను నిబంధనలకు విరుద్ధంగా తీసుకొని దేవస్థానంకు చెందాల్సిన రూ. 3.50 కోట్లు కొట్టేశారని దీనివెనుక ఉన్న దోపిడీదారులు వారికి కొమ్ముకాస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని దేవాలయాల భూములను కాపాడాలని బీజేపీ నాయకుడు వై. కామేశ్వరరావు నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు. ? ప్రకాశం జిల్లా సీపీ పల్లె మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన వేమూరి సుబ్బారావు విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని చెరువు ఆనకట్ట, తూములు పూర్తిగా పాడైయ్యాయని అంతే కాకుండా ప్రధాన కాలువ పూడిపోవడంతో చెరువులోకి రావాల్సిన నీరు రావడంలేదని దయ చేసి ఇరిగేషన్ అధికారులు తమ చెరువుపై దృష్టి పెట్టి బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలానికి చెందిన డి. సూర్య ప్రకాశ్ విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమికి పట్టాధారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని దయ చేసి తన భూ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నాడు. తన తల్లికి 92 సంవత్సరాలని.. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్ ఎక్కువ వచ్చిందని పింఛన్ ను కట్ చేశారని.. దయ చేసి తన తల్లికి పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని విజయవా పాయకాపురానికి చెందిన ఎన్. సుబ్బలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో తాము అఒఖీఖలుగా పనిచేస్తూ.. తమ ఉద్యోగాలు రెన్యువల్ కోసం ఇటీవల టీడీపీ కేంద్ర కార్యాలయంలో అర్జీ పెట్టుకోగా తమ సమస్య పరిష్కరించడిందని.. పెట్టిన అర్జీకి స్పందించిన తమకు మేలు చేసిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామని అర్జీ దారు పద్మతో పాటు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వెంటనే స్పందించి తమ పనిని వేగంగా పూర్తి చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.



# చింతల్ డివిజన్ రోడ మేస్త్రి నగర్ లో పాదయాత్ర చేసిన రషీదా

ప్రజాకలం/ జగద్గిరిగుట్ట కుత్బుల్లాపూర్

నియోజక వర్గం పరిధిలోని 128 చింతల్ డివిజన్ రోడమేస్త్రీ నగర్–B లో పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఈపాదయాత్రలో GHMC అధికారులతో కలిసి కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ సమస్యలను పరిశీలించారు. ఈసందర్భంగా అమె మాట్లాడుతూ...ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. రోడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరిచే దిశగా తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో DE శిరీష, AE నాగరాజు, HMWS మేనేజర్ ఝాన్సీ, ఏంటమాలజీ AE అరుణ్ కుమార్, EFA అశోక్, సాయి, SFA గోపాల్, జీవన్, ఎలక్ట్రీషియన్ నరేష్, వాటర్ లైన్ మ్యాన్ గంగాధర్, BRS పార్టీ సభ్యులు, స్థానిక నాయకులు షఫీ భాయ్ , సర్వర్ భాయ్, యూసుఫ్ భాయ్, హనీజ్ భాయ్, వాహిద్ భాయ్, షబ్బీర్ భాయ్, నయీమ్ భాయ్, వాహబ్ భాయ్, సలీం భాయ్, సిద్ధిక్ భాయ్, ఏజాజ్ భాయ్, సాయి కిరణ్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు. పాదయాత్రలో పాల్గొన్న వారు తమ సమస్యలను పంచుకొని, వాటిని పరిష్కరించేందుకు రషీదా మహమ్మద్ రఫీ అధికారులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## రుణమాఫీని అమలు చేయడంలో

# రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### -సిపిఎం మండల కార్యదర్శి మంచాల మధు

భూదాన్ పోచంపల్లి: జనవరి 08,( ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. వారు గురువారం రోజున గుర్రం బావి సిపిఎం శాఖ సమావేశానికి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చి సంవత్సరం గడుస్తున్న హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎకరాకు 15000 ఇస్తామని ఆమె ఇచ్చి నేడు 12000 రూపాయలు ఇస్తామని నిర్ణయించడం అన్యాయమని అన్నారు. స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందు ఉంచిందన్నారు ప్రభుత్వం లో అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న వర్షాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు 7500 ఇవ్వకపోవడంతో రైతాంగంలో పలు అనుమానాలు సావిస్తుందని అన్నారు .వెంటనే రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేసి రైతు భరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయాలని వారు అన్నారు .ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామజంగారెడ్డి , సభ్యులు దయాకర్ రెడ్డి ,మల్లారెడ్డి, సత్తిరెడ్డి ,సుధాకర్ రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దెమర్రి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి ముస్తాబు


### -ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనం

శామీర్ పేట / జనవరి 08 ( ప్రజా కలం ప్రతినిధి ) :

అత్యంత ప్రాచీన పుణ్య క్షేత్రమైన అక్కన్న మాదన్నలు నిర్మించిన అతి పురాతనమైన, పవిత్రవాగు తీరాన ఉద్దెమర్రి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి ఉత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతాయి. మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి లో జనవరి 10న శుక్ర వారం రోజున సాంప్రదాయ వైదిక ఆగమ పద్ధతిలో నిర్వహించే ఈ ఉత్సవ వేడుకలకై, వైకుంఠ ద్వార దర్శనార్థం భక్తులు రానున్నందున దేవాలయంను, వైకుంఠ ద్వారా వేదికను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిమగ్నమైయారు. ముక్కోటి ఏకాదశికి ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించి వైకుంఠనాథుడి దర్శణానికి వైకుంఠ ద్వార దర్శణ మండపాలను సిద్ధం చేశారు. మండపాన్ని ప్రత్యేకంగా ఆలంకరించి సుందరంగా ముస్తాబు చేశారు. శ్రీ విష్ణు శివాలయంలో ఉన్న ఉత్తర ద్వారం నుంచే భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని శ్రీ విష్ణు శివాలయంకి భక్తులు శ్రీనివాసుడిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకోన్నట్లు కమిటీ తెలియజేశారు.

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనేందుకు ఏర్పాట్లు....

తెల్లవారుజామున ఐదు గంటలకు ఉత్తర ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి, భక్తుల ప్రవేశానికి అనుమతివ్వనున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా నిర్వహించిన పూజలకు భక్తులు అధికసంఖ్యలో హాజరయ్యేందుకు ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.





## శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

శామీర్ పేట / జనవరి 08 ( ప్రజా కలం ప్రతినిధి ) :

శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా అన్న దానం చేపట్టారు. బుధవారం శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ ఉప్పర్ పల్లి పరిధి శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శంషాబాద్ కు చెందిన మాదిరెడ్డి సుధా కర్ రెడ్డి– సుప్రియ దంపతులు, కుటుంబ సభ్యులు రిషిక రెడ్డి, రిత్విక్ రెడ్డి లు అన్నదానం చేపట్టారు. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండరు నోటీస్ నం. 01-DRM-W-HYB-25, తేది: 08.01.2025 PUB/0024

దిగువ తెలిపిన పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు 30.01.2025న 15.00 గం.వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం. 01-DRM-W-HYB-25, పని పేరు: 1) SSE/PW/WDR అధికార పరిధిలో సెస్ రిపేర్, 2) JKM-BDHN సెక్షన్: SSE/P.W/NZB అధికార పరిధిలో JKM-BDHN సెక్షన్ వద్ద సెస్ రిపేర్. సుమారు విలువ: రూ. 1,47,57,137, బయానా: రూ. 2,23,800

డివిజనల్ రైల్వే మేనేజర్, (పనులు), హైదరాబాద్

ఇ-టెండరు నోటీస్ నం. 03/Dy.CSTE/C-I/SC/2025, తేది: 08-01-2025 PUB/0027

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-1), దక్షిణ మధ్య రైల్వే, సికింద్రా బాద్ వారు సమర్థ ప్రాధికారి అనుమతితో 17-01-2025న 15.00 గం.వరకు ఇ-టెండరు (ఓపెన్) కోరుతున్నారు.

క్ర.సం.01, టెండరు నం: C-SG-C-36-5-219-2024-25, పని పేరు: i) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో ముద్కెడ్-మన్మాడ్ మెయిన్ లైన్ నుండి మన్మాడ్-దౌండ్ లైన్‌ను కనెక్ట్ చేసే ఆంకాయ్ వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. ii) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో ఖాండ్వ జంక్షన్-అకోల జంక్షన్ మధ్య కొత్త క్రాసింగ్ స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. iii) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో మనోహరాబాద్ -కొత్తపల్లి సెక్షన్ మధ్య కొత్త లైన్‌కు సంబంధించి సిరిసిల్లా-కొత్తపల్లి సెక్షన్ మధ్య HDPE డక్ట్ మరియు కేబుల్స్ ట్రెంచింగ్, వేయుట, బ్లోయింగ్, బ్యాక్ ఫిల్లింగ్, జాయింటింగ్ స్ప్లైసింగ్ మరియు 6 క్వాడ్ కేబుల్, OFC అండ్ ఇండోర్ టెలికాం ఎక్విప్‌మెంట్స్ ఇన్‌స్టాలేషన్ పనులు మరియు సిరిసిల్లా మరియు వేములవాడ స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. iv) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో పర్భాని జంక్షన్-పర్లి సెక్షన్ మధ్య డబ్లింగ్‌కు సంబంధించి పోఖర్ణి నరసింహ (PKNS) గంఘాకేడ్ (GNH) & గంఘాకేడ్ (GNH)- వడ్గావ్ నిలా (WDN) మధ్య IBS ఏర్పాటు మరియు గంగాకేడ్ స్టేషన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. v) దక్షిణ మధ్య రైల్వేలోని నాందెడ్ డివిజన్‌లో ముద్కేడ్-ఆదిలాబాద్ మెయిన్ లైన్ నుండి మన్మాడ్-సికింద్రాబాద్ లైన్‌ను కనెక్ట్ చేసే ముద్కేడ్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత బైపాస్ లైన్ వద్ద ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటుతో సహా MACLS ఇండోర్ మరియు అవుట్‌డోర్ పనులు. అంచనా విలువ: రూ. 382010016.36, బిడ్ సెక్యూరిటీ: రూ. 2060100/-, పూర్తిచేయు కాలం: 18 నెలలు.

1) బిడ్ డాక్యుమెంటు మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.inకు లాగిన్ కండి. 2) బిడ్ సెక్యూరిటీ యొక్క చెల్లింపు షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి బ్యాంక్ గ్యారంటీ బాండ్‌గా దాఖలు చేయవలెను లేదా ఇపేమెంట్ గేట్‌వే ద్వారా లేదా నగదు ద్వారా మాత్రమే జరుపవలెను. 3) టెండరు దాఖలు చేయు కాలవ్యవధిలో అనగా టెండరు ముగింపుకు ముందస్తుగా పదిహేను రోజుల్లోగా టెండరుదారులు తమ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చెయ్యాలి. 4) టెండరు దాఖలుచేయు కాలవ్యవధి యొక్క ప్రారంభ తేదీ వరకు టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌పై మాత్రమే జారీచెయ్యబడును) కొరకు గమనించగలరు.

A0033 డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్-I) సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.



దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

ఓపెన్ ఇ-టెండరు నం. N/E.29/TrD/Tender/20&21/2024-25 తేది: 03-01-2025 PUB/0021

దిగువ పనుల కొరకు క్రింది సంతకందారు సీల్డు టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 01 టెండరు నం.: N/E.29/TrD/Tender/20/2024-25 పని వివరణ : దినెగావ్: హ్యాండ్లింగ్ గూడ్స్ లోడింగ్/అన్‌లోడింగ్ సదుపాయాల కొరకు ప్రతిపాదిత గూడ్స్ లైన్స్ & ప్లాట్ ఫారం (ఫేజ్-1) OHE ఏర్పాట్లు. సుమారు విలువ : రూ. 7929008.49 పూర్తి చేయాల్సిన కాలం: 1 సంవత్సరం బిడ్ సెక్యూరిటీ: రూ. 158600

క్ర.సం. 02 టెండరు నం.: N/E.29/TrD/Tender/21/2024-25 పని వివరణ : లెవెల్ క్రాసింగ్ గేట్స్ 7, 53, 39, 83, 99, 77, 125, 129, 121, 163, 29 & 171. (గూమితో) 12 నం.ల వద్ద ఎలక్ట్రికల్‌గా నిర్వహించబడే లిఫ్టింగ్ బ్యారియర్ (EOLB) తో మెకానికల్‌గా నిర్వహించబడే లిఫ్టింగ్ బ్యారియర్ (MOLB) రీ-ప్లేస్‌మెంట్. సుమారు విలువ : రూ. 4140853.38 పూర్తి చేయాల్సిన కాలం: 6 నెలలు బిడ్ సెక్యూరిటీ: రూ. 82800

ముగింపు తేది: 31.01.2025న 15.00 గం.లకు

డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టీఆర్, నాందేడ్

ఓపెన్ ఇ-టెండరు నం. N/E.29/TrD/Tender/22&23/2024-25 తేది: 06-01-2025 PUB/0022

దిగువ పనుల కొరకు క్రింది సంతకందారు సీల్డు టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 01 టెండరు నం.: N/E.29/TrD/Tender/22/2024-25 పని వివరణ : ఒక సంవత్సర కాలానికి AK(మినహా)-PAU(మినహా) సెక్షన్లలో PMKT (మినహా)-MUE(మినహా). OHE (2 OHE డిపోలు) & PSI (17 SP/SSPs & 2TSS) అస్సెట్స్ యొక్క సెక్షన్స్‌లో OHE (2 OHE డిపోలు) & PSI (12 SP/SSPs & 2 TSS) అస్సెట్స్ యొక్క కాలానుగత నిర్వహణ మరియు బ్రేక్ డౌన్ అటెన్షన్ ఔట్‌సోర్సింగ్. సుమారు విలువ : రూ. 35267562 పూర్తి చేయాల్సిన కాలం: 1 సంవత్సరం బిడ్ సెక్యూరిటీ: రూ. 326300

క్ర.సం. 02 టెండరు నం.: N/E.29/TrD/Tender/23/2024-25 పని వివరణ : నాందేడ్ డివిజన్‌లోని పూర్ణా స్టేషన్ వద్ద జంక్షన్ ట్రైప్ ఏర్పాటు మరియు PAU-AK లైన్ ప్రతిపాదిత పేవరబుల్ క్రాస్ ఓవర్ కనెక్షన్‌కు సంబంధించి ప్రస్తుతమున్న OHE కి మార్పులు మరియు చేర్పులు చేయుట. సుమారు విలువ : రూ. 7734281.30 పూర్తి చేయాల్సిన కాలం: 1 సంవత్సరం బిడ్ సెక్యూరిటీ: రూ. 154700

ముగింపు తేది: 03.02.2025న 15.00 గం.లకు

A0029 డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, టీఆర్, నాందేడ్

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in దర్శించండి.


# సహకార సంఘం తో అందే లబ్ధిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి




శామీర్ పేట / జనవరి 08 ( ప్రజా కలం ప్రతినిధి )

మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలో సుమారు 94.25 లక్షలతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ దారుల సేవా సహకార సంఘం కార్యాలయాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని బుధవారం ప్రారంభిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహకార సంఘం నూతన భవనం నిర్మాణానికి కృషి చేసిన శామీర్ పేట సహకార సంఘం ఛైర్మన్ మధుకర్ రెడ్డితో పాటు పాలక వర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.........

రైతులకు సహకార సంఘం తో అందే లబ్ధిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఇళ్లు కట్టుకోవాలన్నా, భూములు కొనుకోవాలన్నా, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకోవాలన్నా సహకార సంఘం ఆధ్వర్యంలో సబ్సిడి కింద లోను ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ విషయం రైతులందరికి తెలిసేలా కరపత్రాలను ముద్రించి రైతులకు అందేలా ప్రచారం చేయాలన్నారు. మారుమూల గ్రామంగా ఉన్న మూడుచింతలపల్లి పరిసర గ్రామాలను గత ప్రభుత్వ హాయాంలో సిఎం కేసిఆర్ ప్రత్యేక మండలంగా మార్చి ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ప్రత్యేక మండలం కావడంతో మూడుచింతలపల్లి గ్రామాల్లోన్ని భూములకు రెక్కలు వచ్చాయని తెలిపారు. ఇక్కడ కొత్త వ్యవసాయదారుల సేవా సహకార సంఘం భవనం నిర్మించేందుకు మధుకర్ రెడ్డి చాలా శ్రమించారని, నేను మంత్రిగా ఉన్నప్పుడు ఈ భవనానికి నిధులు భారీగా మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. సంఘాన్ని అభివృద్ధి చేసి యువకుడి పనితనం అంటే ఎంటో మధుకర్ రెడ్డి చూపించారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, డిసిసిబి ఛైర్మన్ సత్తయ్య, శామీర్ పేట సొసైటీ ఛైర్మన్ మధుకర్ రెడ్డి, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, శామీర్ పేట్ సొసైటీ వైస్ ఛైర్మన్ ఐలయ్య యాదవ్, తహశీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపిటిసిలు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో హెచ్ఎంపీవీ వైరస్ కలకలం




న్యూఢిల్లీ : చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తోన్న తరుణంలో భారత్ లోనూ ఆ వైరస్ ను గుర్తించడం భయాంధోళనలను కలిగిస్తోంది. ఇప్పటికే కర్ణాటకలో రెండు కేసులు నమోదైనట్టు వెల్లడించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ -ఐఅఓఖీ.. ఇప్పుడు మరికొన్ని రాష్ట్రాల్లో పాజిటివ్ కేసులు నమోదైనట్టు తెలిపింది. ఇంతకుముందు బెంగళూరులో 3, 8 నెలల వయసున్న ఇద్దరు చిన్నారులకు వైరస్ సోకినట్టు కనుగొన్నారు. తాజాగా ఓ గుజరాత్ లోని అహ్మదాబాద్ కు చెందిన చిన్నారికి వ్యాపించినట్టు గుర్తించారు. కోల్‌కతాలో ఒకరికి పాజిటివ్ నిర్ధారణ అయినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ కీలక ప్రకటన చేసింది. దేశవ్యాప్తంగా శ్వాసకోస వ్యాధుల విషయంలో ఐసీఎంఆర్ సాధారణ పర్యవేక్షణలో భాగంగా రెండు కేసులు వెలుగు చూశాయని చెప్పింది. కర్ణాటకలో రెండు హెచ్ఎంపీవీ కేసులు నమోదైనట్టు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ ధృవీకరించిన గంటల వ్యవధిలోనే , గుజరాత్‌లో మరో కేసు నమోదైంది. ఇది గుజరాత్‌లో నమోదైన మొదటి హెచ్ఎంపీవీ కేసు. ఈ వైరస్ సుమారు 2 సంవత్సరాలున్న చిన్నారిలో కనుగొన్నారు. ప్రస్తుతం పేషెంట్ ను అహ్మదాబాద్‌లోని చంద్‌ఖేడా ప్రాంతంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. గతంలో కరోనా సమయంలో మొదట ఒకట్రెండు కేసులు నమోదు కాగా, తరువాత విపరీతంగా కేసులు పెరిగి లక్షల మంది చనిపోయారు. ఇక ఇంతకుముందు కర్ణాటకలో నమోదైన రెండు కేసులల్లో ఒకరు మూడేళ్ల బాలికగా.. మరొకరు 8నెలల బాలుడు ఉన్నారు. వీరిద్దరికీ బెంగళూరులోని బాప్టిస్ట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఇద్దరు చిన్నారులూ ఎలాంటి ఇంటర్నేషన్ ట్రిప్ చేయనప్పటికీ.. ఇద్దరికీ బ్రోంకోప్ న్యుమోనియా ఉన్నట్టు వైద్యులు గుర్తించారు. ఈ ఇద్దరిలో బాలిక ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు సమాచారం.

ఇక బాలుడు కోలుకుంటున్నాడని చెబుతున్నారు. కేసులు పెరుగుతున్నప్పటికీ దేశంలో కొత్త వైరస్ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయెల్ భరోసా ఇచ్చారు. భయపడాల్సి అవసరం లేదని చెప్పారు. దేశంలో శ్వాసకోస వ్యాధుల ఇన్ఫెక్షన్స్ కు సంబంధించిన కేసులను ఎదుర్కొనేం దుకు తాము సిద్ధంగా ఉన్నామని, అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఆస్పత్రు ల్లో అవసరానికి మించి సామాగ్రి, పడకలు, ఇతర మెడికల్ సౌకర్యాలు సమకూర్చమన్నారు. హెచ్ఎంపీవీ కూడా సాధారణ శ్వాసకోస వైరస్ ల మాదిరిదేనని చెప్పారు. శీతాకాలంలో సాధారణంగా తలెత్తే శ్వాసకోస లక్షణాలే హెచ్ఎంపీవీకి ఉంటాయని అతుల్ తెలిపారు.

దగ్గు, ముక్కు కారటం లేదా గాలి పీల్చుకోవడం కష్టంగా మారడం, గొంతు నొప్పి, జ్వరం వంటి లక్షణాలు ఉండొచ్చన్న ఆయన.. తీవ్రమైన సందర్భాల్లో, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు లేదా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఎక్కువ ఇబ్బంది పడతారని చెప్పారు. సాధారణ లక్షణాలే ఉన్నప్పటికీ తీవ్రంగా అనిపిస్తే వెంటనే సమీపంలోని ఆస్పత్రిని సందర్శించాలని సూచించారు.

**తీవ్రంగా ఉన్నది నిజమే..**

**కానీ భయపడాల్సిన అవసరం లేదు**

బీజింగ్ : కరోనా మిగిల్చిన విషాదం, నష్టాన్ని మర్చిపోకముందే.. చైనాలో మరో వైరస్ వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది, ఇతర దేశాలకూ ఈ వైరస్ వ్యాప్తికి సంబంధించిన నివేదికల మధ్య, చలికాలంలో సంభవించే శ్వాసకోశ వ్యాధుల కేసులు గతేడాది కంటే ఈ సంవత్సరం తక్కువగా ఉన్నాయని చైనా తెలిపింది. విదేశీయులు బీజింగ్‌కు వెళ్లొచ్చని, ఎలాంటి ప్రమాదమూ, రిస్క్ లేదని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. "ఉత్తరార్ధగోళంలో శీతాకాలంలో సాధారణంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు గరిష్ట స్థాయిలో ఉంటాయి. కానీ అంతకుముందు సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది చైనాలో ఇన్ఫ్లుఎంజా ం, ఇతర శ్వాసకోశ సంబంధిత వ్యాధులు తక్కువ స్థాయిలో వ్యాప్తి చెందాయి" అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ చెప్పారు. "చైనాలోని పౌరులు, విదేశీయుల ఆరోగ్యం గురించి చైనా ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందని నేను మీకు హామీ ఇస్తున్నాను.

చైనాలో ప్రయాణించడం సురక్షితమే" అని తెలిపారు. రీసెంట్ గా చైనాలో వెలుగులోకి వచ్చిన హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ అనే వైరస్.. ఇప్పుడు ఇతర దేశాలనూ వణికిస్తోంది. సోషల్ మీడియాలోనూ ఈ వైరస్ కు సంబంధించిన పోస్టులు, వైరల్ అయ్యాయి. అనేక వీడియోల్లో ఆస్పత్రులు పేషెంట్స్ తో కిక్కిరిసినట్టు కనిపించాయి. ముఖానికి మాస్క్ లతో జనాలు కుప్పలు కుప్పలుగా కనిపించాయి. ఇవి నెటిజన్లతో పాటు ఇతరులకూ భయాందోళనలకు గురిచేశాయి, ఆల్రెడీ కొవిడ్ తో నానా అవస్థలు పడిన జనం... మళ్లీ ఆ రోజులు వస్తాయా అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనాతో కోల్పోయిన తమ బంధువులు, స్నేహితులను తలచుకుని.. లాక్ డౌన్ వంటి పరిస్థితుల్ని తలచుకుని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక శీతాకాలంలో శ్వాసకోశ వ్యాధుల నివారణ, నియంత్రణకు సంబంధించి నేషనల్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ చైనా జారీ చేసిన మార్గదర్శకాలను కూడా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రస్తావించింది. చైనాలో మెటాప్న్యూమోవైరస్ వ్యాప్తి గురించి ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ సమాచారాన్ని అందించారు.

ఇది తీవ్రంగా ఉన్నప్పటికీ, భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. "ఇది పెద్ద ఆందోళనకు కారణమని మేం నమ్మం. ఎందుకంటే ఇది జలుబు వంటి లక్షణాలను కలిగించే సాధారణ శ్వాసకోశ వైరస్. కొన్ని సందర్భాల్లో, ఫ్లూ లాంటి లక్షణాలను కలిగిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు, ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో ఈ లక్షణాలు కనిపించవచ్చు" అని డాక్టర్ గోయల్ వివరించారు. "కానీ అందరూ అనుకుంటున్నట్టు ఇది అంత అత్యంత తీవ్రమైన వ్యాధి, అనారోగ్యం కాదు. ఎవరూ దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. చలికాలంలో సాధారణంగానే శ్వాసకోశ వైరస్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. ఆస్పత్రుల్లో ఇప్పటికే ఇందుకు కావల్సిన పడకలు, సౌకర్యాలు చేశాం. దీనికి నిర్దిష్ట యాంటీవైరల్ మందులు అవసరం లేదు. ఈ వైరస్‌కు నిర్దిష్ట మందులు కూడా లేవు" అని అతుల్ చెప్పారు.



## గజ్వేల్ లో ఘనంగా మైనంపల్లి హన్మంతరావు

# జన్మదిన వేడుకలు

గజ్వేల్:08 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పుట్టినరోజు వేడుకలు గజ్వేల్ పట్టణంలో గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు పట్టణంలోని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి తన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. వేద పండితులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావును ఆశీర్వదించడం జరిగింది. అనంతరం కేక్ కటింగ్ కట్ చేసి గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులకు సన్మానాలు నిర్వహించి అనంతరం వారికి దుస్తులు పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, గజ్వేల్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దౌల్తాబాద్ నూతన మండల కమిటీ



టీఎస్ యుటిఎఫ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు
**ఎం.రవీందర్,**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్ పూర్



టీఎస్ యుటిఎఫ్ దౌల్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి :
**బి.మహేశ్వరి,**
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దౌల్తాబాద్

**సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 08.**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దౌల్తాబాద్ మండల కార్యవర్గ సమావేశం బుధవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి టి.యాదగిరి హాజరై దౌల్తాబాద్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని తెలియచేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు ఎం.రవీందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్ పూర్, ఉపాధ్యక్షులు ఎం. కుమార స్వామి ప్రాథమిక పాఠశాల లింగాయపల్లి, సిహెచ్. మహేశ్వరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల దౌల్తాబాద్, ప్రధాన కార్యదర్శి బి.మహేశ్వరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దౌల్తాబాద్, కోశాధికారి జి.చందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముబారస్ పూర్, మండల కార్యదర్శులు ఎం.రాజశేఖర్, ఏ.పరశురాములు, జి.భానుచంద్రారెడ్డి, ఎం.నవీన్ కుమార్, ఎం.మహారాజ్, జె.విజేత. జిల్లా కమిటీ సభ్యులు ఐ.లక్ష్మి, బి.స్వప్న వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ

గజ్వేల్:08 జనవరి 2025 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం బుధవారం 192వ రోజుకు చేరుకుంది.

ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ రిజియర్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ ఎన్ సీ సంతోష్, లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రభుత్వ దవాఖాన వద్ద ప్రతిరోజు ఉదయం అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా లయన్ నేతి శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటిపండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన..




నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 08:

నేటి సమాజంలో సైబర్ నేరాల వల్ల అమాయక ప్రజలు మోసపోతున్నారని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మోర్తాడ్ ఎస్సై బి. విక్రమ్ తెలిపారు. బుధవారం మండలంలోని మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఇటీవల ఆన్లైన్ మోసాలతో ప్రజలు నష్టపోతున్నారని, బ్యాంకు అధికారుల అంటూ, తమ ఓటీపీ నెంబర్ తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అటువంటి వారిని ఓటిపి చెప్పకూడదని ఆయన పేర్కొన్నారు. ఓటిపి చెప్పిన మరుక్షణమే తమ బ్యాంకు ఖాతాలోని డబ్బులు మాయమవుతాయని, ఆన్లైన్ మోసా పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకొని కష్టపడి చదువుకోవాలని, ఇటీవల ప్రభుత్వం ఇంటర్నల్ మార్క్స్ ను తొలగించడం జరిగిందని, విద్యా బోధనపై ప్రత్యేక శ్రద తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం పరిశీలన



నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి)జనవరి 08:

మండలంలోని ఉప్లూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యత కూడిన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. మధ్యాహ్న భోజనం కోసం అందించే సరుకుల్లో నాణ్యత లోపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురా వాలన్నారు. అనంతరం ఆయన పాఠశాల రికార్డులను పరిశీలించా రు. తరగతి గదులను సందర్శించిన ఎంపీడీవో శ్రీనివాస్ విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు గిరిధర్, ఉపాధ్యాయులు మాసం శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




# యాదగిరిగుట్ట ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ సస్పెన్షన్

యాదగిరిగుట్ట,జనవరి 09
( ప్రజా కలం ప్రతినిధి)

యాదగిరిగుట్ట ఇన్చార్జి రిజిస్టర్ గోపిని సస్పెండ్ చేస్తున్నట్లు డీఆర్ రవి వెల్లడించారు. బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలేరు మండలం కొలనుపాక లో నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేశారని సంబంధిత శాఖ కమిషనర్ కు వంటల జంగయ్య,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నలు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆయన చేసిన డాక్యుమెంట్లపై విచారణ చేశారు. ఆలేరు మండలం కొలనుపాక రెవెన్యూ పరిధిలోని 473/E3, 472E3/1/2 సర్వే నంబర్లలోని అనాధికార వెంచర్లో నిబంధనలకు విరుద్ధంగా 154 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసినట్లు రుజువైంది. ఈ విచారణలో గోపి నాయక్ చేసిన డాక్యుమెంట్లు నిబంధనలకు విరుద్ధమని నిర్ధారణ తెలడంతో సస్పెండ్ చేశామని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ రవి వెల్లడించారు.



## డిజిటల్ అరెస్టు మోసాల గురించి

# విద్యార్థులకు అవగాహన

## రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 08.

“సైబర్ జాగృక్త దివస్” లో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపోల్ విద్యార్థినీ విద్యార్థులకు రాయపోల్ ఎస్ఐ రఘుపతి, సిబ్బంది కలసి ప్రత్యేకంగా డిజిటల్ అరెస్టు మోసాల గురించి ఇందులో వివరించడం జరిగినది. సైబర్ నెరగాళ్ళు గుర్తుతెలియని కాల్స్ చేసి మీ ఆధార్ కార్డ్ లేదా మీ ఫోన్ నెంబర్ లేదా మీ బ్యాంక్ అకౌంటు నెంబర్, మనీ లాండరింగ్ లేదా డ్రగ్ ట్రాఫికింగ్ లేదా సైబర్ నేరాలలో ఉపయోగించబడినది అని బెదిరించి వాట్సప్ కానీ స్కైప్ ద్వారా గాని వీడియో కాల్స్ ఛేసి ప్రభుత్వ అధికారుల యూనీఫార్మ్ లు ధరించి నకిలీ ఎఫ్ఐఆర్ నెంబర్ లు, నకిలీ అరెస్ట్ వారెంట్ లు మరియు నకిలీ కోర్టు ఆర్డర్ లు చూపించి “డిజిటల్ అరెస్ట్” అని బయపెట్టి అమాయకుల యొక్క బ్యాంక్ అకౌంటులలో నుండి వారి అకౌంటులలోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకుంటారు. అసలు డిజిటల్ అరెస్ట్ అనేది ఉండనే ఉండదు అని వారికి చెప్పడం జరిగినది, వాటికి సంబందించిన విషయాల పై వారికి ఉన్న సందేహాల పై నివృత్తిని కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ నాగరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## సమావేశమైన ఎల్లారెడ్డి సొసైటీ పాలకవర్గం

ఎల్లారెడ్డి జనవరి 08 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సమావేశం చైర్మన్ ఏగుల నర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. బుధవారం పట్టణంలోని సొసైటీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్యదర్శి విశ్వనాథం గత మూడు నెలల ఆదాయ జమ, ఖర్చుల వివరాలను పాలకవర్గ సభ్యులకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్, డైరెక్టర్లు సూర్య ప్రకాష్, మాదిగి పొలయ్య, వెంగళ బాలరాజ్, లంబాడీ లక్ష్మణ్, చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, మాచబోయిన సత్యవ్వ, పార్ది నారాయణ, నల్ల నర్సింలు, సిబ్బంది సత్యనారాయణ, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




## అక్కంపల్లి పంచాయతి కార్యదర్శిగా కిష్టయ్య

నాగిరెడ్డిపేట్ జనవరి 8 ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలం అక్కం పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగ టి, కిష్టయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన గోపాల్ పెట్ గ్రామపంచాయతీ నుండి బదిలీ పై ఇక్కడికి వచ్చారు.ఇప్పటి వరకు ఇంచార్జి కార్యదర్శిగా విధులు నిర్వహించిన బాలరాజు నుండి పూర్తి చార్జీ తీసుకున్నారు.

## పీఏసీసీఎస్ మాలుతుమ్మెద అటెండర్ ఫిట్స్ తో మృతి

నాగిరెడ్డిపేట్ జనవరి 8 ప్రజాకలం



నాగిరెడ్డిపేట్ మండలం మాలుతుమ్మెద (గోపాల్ పెట్) పీఏసీసీఎస్ లో అటెండర్ గ విధులు నిర్వహిస్తున్న బండెల్లి బుధవారం ఫిట్స్ వ్యాధితో మృతి చెందినట్టు సీ ఈ వో సందీప్ తెలిపారు. ఉదయం ఇంటి వద్ద ఫిట్స్ వచ్చి పడిపోవడంతో చికిత్స నిమిత్తం కామారెడ్డి లోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడని తెలిపారు. మృతుని కుటుంబాన్ని సొసైటీ కార్యవర్గం తో పాటు చైర్మన్ నర్సింహులు, వైస్ చైర్మన్ కృష్ణవేణి రాజిరెడ్డి, సీఈవో సందీప్ , సిబ్బంది పరామర్శించారు.అతని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో మృతుని అంత్యక్రియలు నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు.

## "చైత్యభూమి సందర్శించి నా జీవితం ధన్యమైంది"

### - ఆలేరు ఎంఎల్ఏ ఎల్లయ్య

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 08:

భారత దేశ భాగ్యవిధాత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సమాధిఐన చైత్యభూమిని సందర్శించి తన జీవితం ధన్యమైందని ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఎల్లయ్య పేర్కొన్నారు.మంగళవారం ముంబై దాదర్లో గల ఐతిహాసిక చైత్యభూమిని ప్రత్యేకంగా ఎం.ఎల్.ఏ మరియు ఆయన బృందం సందర్శించారు. సమాధిపై ఎల్లయ్య పూలమా లలు వేసి, చేతులు జోడించి మనసార నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయడానికి చాలా కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో తాను నడుస్తానని, వారి ఆశయ సాధనతో దేశ ప్రతిష్టను మరింత పెంచే కృషిలో తనుంటానని "చైత్యభూమి సాక్షి" గా వెల్లడించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ గారికి తెలంగాణ సీనియర్ జర్నలిస్టులైన గొరిగే రమేష్, రాసురి నాగేష్ లకు బహుజన మేధావి మూలనివాసి మాలజీ, కార్మిక నేత చౌవల్ రమేష్ లు నీలి కండువా కప్పి చైత్యభూమికి స్వాగతం పలికారు. ఐతే ఈ మేరకు కురుమ సంఘం ముంబై అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య మాట్లాడుతూ మొన్న తమ జాతి సమ్మేళనం విజయవంతం చేసి, గత 2రోజుల నుంచి శాసనసభ్యులు ఎల్లయ్య తమ గొల్ల యాదవ కురుమ జాతి ప్రజల స్థితిగతుల అధ్యయన కోసం నగరంలోని అనేక బస్తీలను, అడ్డా (నాకాలను), వాడలను దర్శించారని పత్రిక ప్రతినిధులకు వారు తెలియజేశారు. ఇందులో సంఘం పదాదికారులైన జెట్ట కృష్ణ, కుందే చంద్రయ్య, జూకంటి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.





## కే పి హెచ్ బి కల్చరల్ వెల్ఫేర్ మరియు స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



కూకట్ పల్లి, జనవరి 08, ప్రజా కలం ప్రతినిధి:

సంక్రాంతి సంబరాల్లో భాగంగా బుధవారం కే పీ హెచ్ బి కల్చరల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శేరి సతీష్ రెడ్డి మరియు రాజేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఫోర్త్ ఫేస్ షటిల్ కోర్టు గ్రౌండ్ లో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనడానికి 120 మంది పేరు నమోదు చేసుకొని ముగ్గులు వేయడం జరిగింది. పోటిల్లో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి గా 5000 రూపాయలు, రెండవ బహుమతి గా 4000 రూపాయలు, మూడో బహుమతి 3000 రూపాయలు, నాలుగో బహుమతి 2000 రూపాయలు, ఐదవ బహుమతి 1000 రూపాయలు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ బాక్స్ లో ఇవ్వడం జరిగింది. సతీష్ రెడ్డి ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బి సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సంధ్య, రేష్మ, మాకదూమ్ బాయ్, నజీర్ బాయ్, దేవ సహాయం రవి, బిజెపి లక్ష్మి, బాబురావు, శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, అసోసియేషన్ సభ్యులు సుబ్బు, మనీ, ఆర్కే చౌదరి, కళ్యాణ్, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడి హేయమైన చర్య..

### -కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి

గజ్వేల్ నియోజకవర్గం: 08 జనవరి
( ప్రజా కలం ప్రతినిధి )



బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని బీజేపీ కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి మండి పడ్డారు. గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరు పల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రోజు రోజుకు కాంగ్రెస్ నాయకుల ఆగడాలు మితి మీరిపోతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ పార్టీ ప్రధాన కార్యాలయంపై దాడి చేయడానికి సాహసం చేశారంటే కాంగ్రెస్ ఎంతకు బరి తెగించిందో అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక రోజుకో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి సర్కార్ ను బీజేపీ నిలదీస్తుంటే వారికి మింగుడు పడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, పరిపాలన చేత గాక అల్లర్లు సృష్టించాలని కాంగ్రెస్ ఉద్దేశ్యమా అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను ఏం చెయ్యాలని అనుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. హైదారాబాద్ లో శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే అశాంతి చెలరేగేలా దాడులు సంస్కృతికి తెర లేపిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కవ్వింపు చర్యలు వెంటనే మానుకోవాలని, బీజేపీ తలచుకుంటే కాంగ్రెస్ పార్టీ కనుమరుగు అవుతుందని హెచ్చరించారు. పార్టీ కార్యాలయంపై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతె బీజేపీ శ్రేణులు చూస్తూ ఊర్కోరనే విషయం సిఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు గ్రహించి మసలుకోవాలని సూచించారు.

## కమ్మర్ పల్లి మండల న్యూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

కమ్మర్ పల్లి,( ప్రజా కలం ప్రతినిధి) జనవరి 08:

నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లి మండల న్యూ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక గుండ్లకుంట్ల భక్తాంజనేయ దేవాలయం ఆవరణలో నిర్వహించిన ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.మండల న్యూ ప్రెస్



క్లబ్ నూతన అధ్యక్షులుగా సిరిమల్లె గంగాధర్( వార్త లోకం), ఉపాధ్యక్షులుగా కొలిప్యాక బొరయ్య( క్యూ9టివి), ప్రధాన కార్యదర్శిగా పెరంబుదూరి నరేంద్ర స్వామి ( తెలంగాణ కేసరి), కోశాధికారిగా సిలువేరి వేణుగోపాల్ ( అక్షర నిధి), ప్రచార కార్యదర్శిగా గుర్రం నరేష్ ( ఎస్ ఎస్ డి న్యూస్ ఛానల్ ) సలహాదారులుగా సుంకెట రమేష్ ( మెట్రో దినపత్రిక), షేక్ అజ్జు ( భారతి టీవీ డిజిటల్), గణపురం నాగరాజు( బతుకమ్మ), లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల న్యూ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులను తోటి మిత్రులు శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా మండల న్యూ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన సిరిమల్లె గంగాధర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన సహచర మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. సమస్యల పరిష్కారంలో తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రజల సౌకర్యార్థం క్యూఆర్ కోడ్.

### కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణ.

### ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి

నిజామాబాద్, (ప్రజా కలం ప్రతినిధి) జనవరి 08:

నిజామాబాద్ పోలీస్ కమీషరేటు పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల యందు ఫిర్యాదు దారులకు సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత




పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలనుకుంటున్నరో అందుకోసం ఏర్పాటు చేయడం జరిగిందే ఈ క్యూఆర్ కోడ్ అని ఇంచార్జి పోలీస్ కమిషనర్ సింధు శర్మ వెల్లడించారు.ఈ క్యూఆర్ కోడ్ పద్ధతిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జనవరి 9 న రాష్ట్ర డి.జి.పి కార్యాలయం నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈ క్యూఆర్ కోడ్ వలన పోలీసుల గురించి ప్రజల నుండి వారి అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్యూఆర్ కోడ్ పోస్టర్లు జనరద్దీ గల ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.కావున పౌరులు ఈ క్యూఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నిజామాబాద్,
(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 08:

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సైబర్ విభాగం ఏసిపి వెంకటేశ్వర్ రావు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులకు, ఉద్యోగులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవలి కాలంలో చోటుచేసుకుంటున్న సైబర్ మోసాల గురించి ఏ సీ వెంకటేశ్వరరావు వివరించారు.వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ప్రజల అమాయ కత్వం, అజాగ్రత్తను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ఆర్థిక పరమైన మోసాలకు పాల్పడుతుంటారని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికి కూడా ఓటిపి నెంబర్ వెల్లడించకూడదని సూచించారు. బ్యాంకులు ఫోన్ ద్వారా ఓటిపి అడగవని అన్నారు. పోలీసుల పేరిట, కస్టమ్ అధికారుల పేరుతో కూడా ఇటీవలి కాలంలో ఫోన్ కాల్స్ చేస్తూ, కేసుల పేరిట భయభ్రాంతులకు గురి చేస్తూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా సైట్ల ద్వారా కొందరు యువతులు పరిచయం అయ్యి మాయ మాటలతో మభ్యపెట్టి మోసాలకు గురి చేస్తుంటారని అన్నారు. ఎలాంటి అనుమానం వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అందుబాటులోకి వచ్చిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్ల ఆచూకీ తెలుసుకొని వారిని కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ సైబర్ విభాగం ద్వారా కృషి చేస్తోందని అన్నారు. సైబర్ మోసాలకు గురైన వారు ఏమాత్రం సంకోచించకుండా వెంటనే సైబర్ విభాగంను సంప్రదిస్తే మోసగాళ్లను గుర్తించేందకు ఎక్కువ అవకాశం ఉంటుందన్నారు.

అయితే సైబర్ నేరాల పట్ల కనీస అవగాహన ఏర్పరచుకుని అప్రమత్తంగా ఉంటే మోసాలకు ఆస్కారం ఉండదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ సాయాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆజాద్ డిఫెన్స్ అకాడమీ నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన రాయపోల్ ఎస్ఐ రఘుపతి

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి జనవరి 08.రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి చేతుల మీదగా ఆజాద్ డిఫెన్స్ అకాడమీ 2025 నూతన క్యాలెండర్ బుధవారం రాయపోల్ పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రఘుపతి మాట్లాడుతూ యువత మద్యం, డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు బానిసై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. దేశ సేవకు యువత నడుంబించాలని పోలీస్, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, డిఫెన్స్ వంటి రంగాలలో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వాటిలో ఉద్యోగం సాధించి దేశానికి సేవ చేయాలని సూచించారు. డిఫెన్స్, ఆర్మీ రంగాలలో ఈ ప్రాంతం నుంచి ఎక్కువ మంది జాయిన్ అయ్యేటట్లు కృషి చేసి సంస్థను ఉన్నంత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ నీల చంద్రం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి షాపు ముందు చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలి

**- డిప్యూటీ కమిషనర్ రాజు**

మల్కాజిగిరి,జనవరి08, (ప్రజా కలం ప్రతినిధి)

స్వచ్ఛభారత్ లో భాగంగా ప్రతి షాప్ (వాణిజ్య సముదాయం)ముందు ప్రజలకు ఉపయోగపడేలా చెత్త డబ్బాలను ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి రాజు సూచించారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని షాపు దగ్గర సహాయక వైద్య అధికారి డాక్టర్ మంజుల తో కలిసి చేత డబ్బాను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చెత్త డబ్బా కనీసం 30 లీటర్ల సామర్థ్యం కలిగి ఉండాలని అసలు లేకపోవడం కానీ చిన్న డబ్బా,పాత బకెట్లు,పెయింట్ డబ్బాలు,థర్మకోల్ డబ్బాలు, తట్టలు లాంటివి అనుమతించమని చెప్పారు. డబ్బాలను వెంటనే ఏర్పాటు చేయకపోతే సదర్ షాపుకు కనీసం రూపాయలు 5వేలు జరిమానా లేదా షాపు యొక్క లైసెన్స్ రద్దు చేసి షాపును మూసి వేయడం జరుగుతుందని హెచ్చరించారు.చెత్త డబ్బా అని ఏర్పాటు చేసుకోవడంతో పాటు తప్పకుండా బాధ్యతగా దానిని స్వచ్ఛ ఆటోలకు మాత్రమే ఇవ్వాలని సూచించారు.సర్కిల్ పరిధిలో ఉన్న అందరు వ్యాపారులు సహకరించాలని చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం పర్యావరణాన్ని కాపాడదామని ఉప కమిషనర్ రాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ట్రస్మా రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**-బడ్జెట్ స్కూల్స్ కి బరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల -ట్రస్మా కు అండగా ఉండటం నా బాధ్యత**

**-ట్రస్మా రాష్ట్ర కమిటీ కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**







**ప్రజాకలం/ కుత్బుల్లాపూర్**

తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రాస్మా ) రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి, పెద్దపల్లి వికలాంగుల కో ఆపరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, కేజీ టు పీజీ కన్వీనర్ మువ్వ శ్రీనివాస్, టిపిజేఏం ఏ.వీరారెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, కూకట్ పల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో ట్రస్మా ముఖ్య సలహాదారుడిగా యాదగిరి శేఖర్ రావు, రాష్ట్ర అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఐ వి. రమణారావు, కోశాధికారిగా ఎస్.జయసింహా గౌడ్ లు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బడ్జెట్ ప్రైవేటు పాఠశాలల సంఘం ఇంత బలంగా ఉన్నదంటేనే తమకు సమస్యలు ఉన్నట్లు అర్థం అవుతుందని, మీ బడ్జెట్ స్కూల్స్ సమస్యల పరిష్కారానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని బడ్జెట్ స్కూల్స్ కి బరోసానిచ్చారు. ట్రస్మా పుట్టింది ఖమ్మంలో అని గర్వంగా చెప్పుకుంటున్నానని, అందుకోసం ట్రస్మాకు వెన్ను దన్నుగా ఉండటం నా భాద్యత అని అన్నారు. ఈసందర్భంగా ఖమ్మం కు చెందిన దివంగత ట్రస్మా రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషుకుమార్ ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుర్తు చేసుకున్నారు. తదనంతరం కొలను హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ...ప్రయివేటు పాఠశాల సమస్యలు తనకు తెలుసునని తాను ఎల్లప్పుడూ ప్రయివేటు పాఠశాల యాజమాన్యలకు అండగా ఉంటానన్నారు. పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ట్రాస్మా రాష్ట్ర కమిటీతో త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో రాపోలు విష్ణువర్ధన్ రావు వర్కింగ్ ప్రెసిడెంట్ టి. వెంకటయ్య రాష్ట్ర సలహాదారులు, అల్లాజి సుధీర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి రమణ రావు రాష్ట్ర సలహాదారులు, రాజేందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సురభి రవీందర్, రాష్ట్ర సలహాదారులు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వనజ అశోక్, రాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోసాని బాలరాజు, పి కిషన్ రావు స్టేట్ అసోసియేషన్ సలహాదారులు, కమతం ప్రకాష్ బాబు. రాష్ట్ర సలహాదారు, అజయ్ రాష్ట్ర సలహాదారులు, మోహన్ రాష్ట్ర సలహాదారులు, ఆదిలాబాద్ జిల్లా పవన్, బద్దం పురుషోత్తం రెడ్డి రాష్ట్ర సలహాదారులు నల్ల భాస్కర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారులు, ఖమ్మం ట్రస్మ అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జే.నాగరాజు, నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, నిర్మల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరస్వామి , రాష్ట్ర సలహాదారులు లింగగౌడ్, సంగారెడ్డి అధ్యక్షులు వెంకటేష్, హైదరాబాద్ అధ్యక్షులు వీరేంద్రబాబు, మహబూబ్నగర్ జనరల్ సెక్రెటరీ ఆయుబ్, జనగాం జాన్ బన్నీ, రాష్ట్ర సలహాదారులు బీచుపల్లి, షాద్నగర్ జోసెఫ్, నాగర్ కర్నూల్ సీఎం రెడ్డి అచ్చంపేట మహేష్, కె. శ్రీనివాసచారి, కుత్బుల్లాపూర్ అధ్యక్షులు, జి తిరుపతిరెడ్డి ప్రధాన కార్యదర్శి కే.నర్సిరెడ్డి ప్రధాన కార్యదర్శి, కోశాధికారి కే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. సుమారుగా 2500 మంది రాష్ట్రవ్యాప్తంగా కరస్పాండెంట్ సభ్యులు పాల్గొన్నారు.

## రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో....

# హస్తానికి ఎదురీత తప్పదా ?

- రైతుబంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగకపోవడమే కారణం...
- క్షేత్రస్థాయిలో ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత తమకు కలిసొస్తుందని కారు పార్టీ ధీమా!
- తాము సైతం పుంజుకుంటామంటున్న కమలనాథులు
- ఇప్పటి నుండే స్థానికానికి సన్నద్ధమవుతున్న ఆయా పార్టీల కేడర్

ప్రజా కలం ప్రత్యేకం..

**ఎల్లారెడ్డి జనవరి 08 ప్రజా కలం ప్రతినిధి :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఎదురీత తప్పదేమోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకపోవడమే ఇందుకు కారణంగా వారు భావిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలోని రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఎందుకంటే 2 లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో కాకపోవడం ఒక కారణం కాగా, రైతుబంధు గత రెండు సీజన్లుగా పంపిణీ చేయకపోవడం మరో కారణంగా భావిస్తున్నారు. అంతేగాక కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం పంపిణీ చేయకపోవడం కూడా ప్రజల, రైతుల ఆగ్రహానికి కారణం అవుతుంది. ఇలాంటి తరుణంలో స్థానిక ఎన్నికలను ఎదుర్కోవడం అధికార కాంగ్రెస్కు అంతా సులభం కాదని స్వయంగా ఆ పార్టీ నాయకులే చెప్పడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా రైతు భరోసాను ఈ నెలాఖరులోపు పంపిణీ చేస్తారని వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసాను రైతులకు వేస్తారు అనేది స్పష్టం చేయలేదు. ఈ తరుణంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేకత తమకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వస్తుందని తాము అత్యధిక స్థానాలు గెలుచుకుంటామని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో అధికార కాంగ్రెస్ పై ప్రజలలో ఉన్న ఆగ్రహం, అసహనం, అసంతృప్తి లను తమకు అనుకూలంగా మలుచుకుని లబ్ధి పొందుతామని వారు పేర్కొంటున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కారు పార్టీ హవా కొనసాగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో ఇప్పటినుండే తాము ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఇదిలా ఉండగా మరోవైపు ప్రతిపక్ష బిజెపి కూడా రాష్ట్రంలోని అధికార కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ లపై ఉన్న అసంతృప్తి తమకు కలిసి వస్తుందని భావిస్తున్నారు. అంతేగాక ప్రధాని మోడీ ఇమేజ్ తమకు మరింతగా కలిసి వచ్చే అంశం కానిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొందడం ఖాయంగా చెబుతున్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి (ఎన్డీఏ కూటమి)ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాల పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నారని వారు అంటున్నారు. అలాగే యువత కు బిజెపిపై ఉన్న సానుభూతి తమకు మరింతగా కలిసి వచ్చే అంశంగా వారు భావిస్తున్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆయా పార్టీల నేతలు ఇప్పటినుండి గ్రామాల్లో పర్యటిస్తూ తమకు మద్దతు కూడా కట్టుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్లు కలిసి వస్తే తాము ఎన్నికల్లో నిలబడతామని చెప్తూ ప్రజలను ఆకర్షించే యత్నం చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రజల్లో మమేకం అయ్యేందుకు శుభ అశుభ కార్యాల్లో పాల్గొంటూ ఆశావాహులు దూసుకెళ్తున్నారు. తమ తమ పార్టీలు తమకు టికెట్ ఇవ్వని పక్షంలో ఇండిపెండెంట్గా కూడా బరిలో ఉంటామని ప్రజలకు సంకేతాలు ఇస్తూ ముందు కెళ్తున్నారు. ఏదేమైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఎవరికి పట్టం కడతారు అనేది వేచి చూడాలి.




# స్టార్ అసుపత్రిలో సమగ్ర స్ట్రోక్ సెంటర్

## తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా వైద్య సేవలు

**హైదరాబాద్, జనవరి 08 ప్రజాకలం ప్రతినిది**

మారుతున్న జీవన విధానంతో వ్యాధులు పెరుగుతున్నాయి. గుండె,మెదడు సమస్యలు సైతం ఎప్పుడు ఎలా వస్తాయో అంచనా వేయలేము. ఆహారపు అలవాట్లు మారడం, వ్యాయామం లేకపోవడం, పోషకాలు లేని ఆహారం ఇలా అనేక కారణాలు అనారోగ్యానికి దారితీస్తున్నాయి. ఇది ఇలా ఉంటే అనారోగ్య సమస్యలను నివారణ చేయడానికి కనీస అవగాహన అవసరం అని వైద్యులు తెలిపారు. ప్రత్యేకంగా గుండె, బ్రేయిన్ స్ట్రోక్ వస్తే ఎలా వ్యవహరించాలో చాలా మందికి అవగాన లేదని స్పష్టం చేశారు. నిద్రలో, రాత్రుల్లో ఇటువంటి సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని స్టార్ ఆసుపత్రి వైద్యులు సూచించారు. ముఖ్యంగా బ్రేయిన్ స్ట్రోక్ సమస్య తలెత్తిన వెంటనే వైద్య సేవలు అందించేందుకు సమగ్ర స్ట్రోక్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకువచ్చారు.స్ట్రోక్ వచ్చిన తొలి నాలుగు గంటల్లో రోగికి వైద్య సేవలు అందిస్తే తిరిగి ప్రాణాలు పోసినవారవుతామని స్పష్టం చేశారు. అందులో భాగంగా ప్రత్యేక విభాగంను తొలిసారిగా అందుబాటులోకి వచ్చిందన్నారు.

న్యూరాలజిస్ట్,న్యూరో సర్జన్, ఎంఆర్ఐ స్కాన్, ల్యాబ్ టెక్నీషన్స్ ఇలా అందరి సహకారంతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. అందులో భాగంగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 70 రోగికి సరియైన సమయంలో వైద్యం అందించి ప్రాణాలు పోసినట్లు వెల్లడించారు.స్ట్రోక్ వచ్చిన నాలుగు గంటల్లోపే ఆసుపత్రికి చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. 24 గంటల్లో పూర్తి స్థాయిలో వైద్యం అందిస్తే వారికి మరో జన్మ అందించినవారవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రి సీఈఓ భాస్కర్ రెడ్డి, డాక్టర్.హరిరెడ్డి,డాక్టర్ నిహారిక, డాక్టర్.విశ్వక్ సేన్ తదితరులు పాల్గొన్నారు..

# కన్నుల పండుగగా పుష్ప యాగం

**మల్కాజిగిరి,జనవరి 8(ప్రజా కలం ప్రతినిధి)**

ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం వేంకటేశ్వర స్వామి వారికి మహాలక్ష్మి గోదాదేవి అమ్మవార్లకు పుష్ప యాగం ఘనంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.తెల్లవారుజామునే ప్రాతఃకాల ఆరాధన తిరుప్పావై సేవాకాలం అనంతరం పుష్ప యాగంను ఆలయ అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు, తులసి వెంకట రమణా చార్యులు వేద మంత్రోచ్చారణ లతో ఘనంగా నిర్వహించారు.పుష్ప యాగం లో జాజి,సంపెంగ,మల్లె మరువం,కనకబరం,చామంతి,ముద్ద గులాబి,టైగర్ గులాబి,సెంట్ గులాబి,చిట్టి చామంతి,కలువ పువ్వులు, తామర పువ్వులు పలు రకాల పుష్పాలతో భక్తుల ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరిగింది.పుష్ప యాగం లో 2000వేల కేజీల పువ్వులను స్వామి వారికి సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్ ఆలయ మాజీ ధర్మకర్తలు సానాధి శంకర్ గణేష్,ఆలాపన భక్తులు జోగేశ్ కుమార్ సంజయ్ గుప్తా ముఖేష్ రామకృష్ణ సుధాకర్ శ్రీధర్ ఆచార్యులు, కామేష్ శేఖర్ దేవి సునీత రాజేశ్వరి రత్న మాల రత్న మాణిక్యం జయశ్రీ సుధారాణి లలిత జయంతి రాధ తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com